బాలరంజని
తప్పక చదవండి.

ANDHRA PATRIKA
Regd. H/A) NO. 46
ఉచితం
+ + +

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ మంగళవారం 29-9-87 సంపుటం : 74 సంచిక : 179 పుట : 8 వెల : 90 పైసలు

నవీకరణ
అమృతాంజన్
స్ట్రాంగ్ పెయిన్ బామ్
మీలాంటి నొప్పులకు మీకు చాలా హాయిని, శక్తివంతమైన అమృతాంజన్ స్ట్రాంగ్ పెయిన్ బామ్ కావాలి.
కీళ్ళరాల నొప్పులకు కొండనూనె మర్దనకు మరియు తల నొప్పులకు.
కాళ్ళ నొప్పులకు శీఘ్రంగా ఉపశమనాన్నిస్తుంది.
అమృతాంజన్ స్ట్రాంగ్ పెయిన్ బామ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచండి.

324939

కేరళ గ్రామంలో మొసళ్ల సమస్య

నెయ్యార్ (కేరళ) సెప్టెంబరు 28: గంగానదిలో కాలుష్య నివారణకు మొసళ్ళను వదలాలని తలపెట్టినట్లుగానే, నెయ్యార్ డామ్ వద్ద కూడా మొసళ్లను వదిలే ప్రయోగంతో గ్రామస్థుల్లో కంగారు మొదలైంది.

మొసలిదాడివల్ల గ్రామంలోని ఒక మహిళ చెయ్యి పోయింది. ఇంతవరకు మరి 20 దాళ్ళయినా జరిగినట్లు నమోదయింది. గ్రామస్థులు ఆ జలాశయంలో నీరు తెచ్చుకోవడానికి హడలిపోతున్నారు.

ఇదంతా నాలుగేళ్ళ క్రితం ఈ కేంద్రంలో మొసలి పిల్లల పెంపకం ఆరంభించడంతో మొదలయింది. ఇప్పుడు ఆ కేంద్రంలో 140 మొసళ్ళు ఉన్నాయి. అందులో 70 ఈ ఏప్రిల్‌లోపుట్టాయి. దీనితో కొన్ని మొసళ్ళను నెయ్యార్ డామ్‌లోకి తరలించాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఆ ఉత్సవానికి ఒక మంత్రి కూడా హాజరయినారు.

అయితే ఈ పథకంతో గండ్ర గోళం చెలరేగింది. జలాశయం వద్ద నివసించే ప్రజలు దీనికి అత్యంతరం చెప్పారు. పర్యవసానంగా కొన్ని మొసళ్ళను నెయ్యార్ డామ్‌లోకి తరలించాలన్న నిర్ణయాన్ని వెనక్కు తెప్పించబడ్డాయి. కాని తప్పించుకున్న మొసళ్ళు అక్కడ సంతానాభివృద్ధి పొందడం మొదలెట్టాయి. ఇప్పుడు రిజర్వాయర్లో 500 మొసళ్ళున్నాయని అంచనా.

ఇక మొసళ్ళు జనంమీద దాడి కూడా మొదలయింది. 5నెలల కిందట 42 ఏళ్ళ క్రిష్ణమ్మ మంచి నీటికి రిజర్వాయరుకు వెళ్ళగా మొసలి పట్టుకుని నీళ్లలోకి లాగింది. ఆ మెనుగులాటలో ఆమె ప్రాణాలకు ప్రమాదం గానీ ఎదేమ చెయ్యని కోల్పోయింది. పారిపోయే వారొకడు ఆమెను కాపాడి ఆస్పత్రిలో చేర్పించాడు.

తీరత్టుకోసేరానికి కూడా నేను నా ఇద్దరు కుమార్ల మీద ఆధారపడి బ్రతుకుతున్నానని ఆమె వాపోయింది. తర్వాత ఆమెకు ఆటవీ కార్యాలయంలో పారిశుద్ధ్యపు ఉద్యోగం కన్పించింది.

మరొకరోజున ఒక కార్మికుడు అక్కడికి స్నానానికి వెళ్తే మొసలి మోకాలును కొరికింది.

మొసలి దుష్టనాడాలు కొందరు అత్యధిక పరిహారంకోసం గోరంతలు కొండంతలు చేస్తున్నారని. వన్యజీవుల అసిస్టెంట్‌వార్డెన్ పాట్రిక్ సోమేజ్ అంటున్నాడు.

ఆ ప్రాంతంలో డామ్ నిర్మాణంలో తరలివెళ్ళినవారు కూడా, ఇప్పుడు 1000 కుటుంబాలు నివసిస్తున్నాయి. అని ఆయన చెప్పాడు.

రిజర్వాయరునుండి మొసళ్ళను తరలించడంగాని, ఆపటి ప్రజలను తరలించడంగాని సాధ్యంగాక అధికార్లు గిజగిజలాడుతున్నారు.

అదలా ఉండగా జూలైలో వచ్చిన ఒక వార్త ప్రకారం కాలుష్య నివారణకు గంగానదిలోకి మొసళ్లను వదలాలని సంకల్పించబడింది.

స్త్రీలది ఇంకా రెండవస్థాయి బ్రతుకే

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 : మహిళా విముక్తిని గురించి ఎంత ఘనంగా మాట్లాడుతున్నప్పటికీ భారత సమాజంలో మహిళలు రెండవ స్థాయిలోనే ఉన్నారని హిందీ రచయిత్రి మృణాల్‌పాండే ఇటీవలవిడుదలయిన తమ పుస్తకం ఒకదానిలో వ్రాశారు.

భారత సమాజంలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థను గురించి ఆమె విశ్లేషణచేస్తూ ఎక్కువ నుండి మహిళలు ఉద్యోగాల్లో చేరి, ఆర్థిక స్వాతంత్ర్యం పొందుతున్నప్పటికీ, ఆదర్శభారతీయ మహిళ పేరుతో ఇంటి పట్టున సడి ఉంచే స్థితి సవరించబడ కావడానికి ఎన్నోసేళ్లు పడుతుందని ఆమె అన్నారు.

మహిళలు తమస్థానాన్ని సాధించే కృషికి అడ్డురగిలే శక్తులను ఆమె దుయ్యబట్టింది. కాల్పం మారినా సమాజంలో మహిళను గురించిన భావం మారలేదు అని ఆమె అన్నారు.

కట్నం చావులకు బాధ్యత ఆడపిల్ల తల్లిదండ్రులమీద కూడా ఉందని ఆమె వ్రాసింది. పిల్ల ఇంటికి వస్తే తిరిగి అత్తింటికి పంపడం వల్ల ఆమె అసహనంతో బలిఅయి పోతున్నదని ఆమె అన్నారు.

అన్ని వర్గాలకు చెందిన మహిళలు ధోపిడీకి గురిఅవుతున్నారని, ఆఫీసర్లు కార్మికులు, నాట్యకత్తెలు, గాయకులు రాంధ్రు, పటిమలులు, గృహిణులు అందరూ పురుషాధిక్య సమాజపు కోరలమధ్య నలిగిపోతున్నారని ఆమె వ్రాసింది.

పంపన్ని గృహాల్లో మహిళలు బానిసలుగా ఉంటున్నారనేది పత్రికలు ప్రచారం చేస్తున్న బూటకపని, పరిస్థితులు అనుకూలించగా అనుకూలించక పోయినా సమాన స్థాయికై మహిళలు పోరాట పైబడి అవలం.

పంటభూములకుసక్రమంగానీరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు28: పదిరకాల నీటిపారుదల ప్రాజెక్టుల క్రింద గల పంటభూములకు నీటిని క్రమబద్ధంగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు అధ్యక్షతన సోమవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుండి నీరు విడుదలను క్రమబద్ధం చేయడంద్వారా నాగార్జునసాగర్ కృష్ణాడెల్టాకింద చేసిన పంటలను కాపాడ వలసిందని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించాడు.

వర్షాలు లేమివల్ల వివిధ జలాశయాలలోను నీటిమట్టం తగ్గిపోవడంవల్ల నీరు, విద్యుత్ ఉత్పాదనను గూర్చి సమీక్ష సమావేశంలో సమీక్షించారు.

రాష్ట్రంలో నీరు విద్యుత్ ఉత్పాదన పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ముగ్గురు మంత్రులతో ఒక మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు అయింది.

ఈ సంఘంలో వ్యవసాయశాఖ మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఎన్.రాజారెడ్డి ఉన్నారు.

ముఖ్యమంత్రితో పదుసరి ఉన్నత స్థాయి సమావేశం తిరిగి అక్టోబరు 1వ తేదీన జరుగుతుంది. ఈ రోజు జరిగిన సమావేశంలో మంత్రులు వసంత నాగేశ్వరరావు, కె. ఇ. కృష్ణమూర్తి, కె. రాజారెడ్డితో పాటు చిన్న తరహా నీటిపారుదల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, పురపాలకశాఖ మంత్రి శ్రీ వి. వి. మోహనరెడ్డి, రాష్ట్ర అభివృద్ధి బోర్డు ఉపాధ్యక్షులు ఎ. బుచ్చయ్య చౌదరి, తదితరు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

శ్రీశైలం, నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ మొదలయిన జలాశయాల లోని నీటి పరిస్థితిని ఈ సమావేశంలో సమీక్షించినఅనంతరం పైనిర్ణయాలు తైకొనడం జరిగింది.

ఎల్.టి.టి.ఇ. ఉద్యమం విరమణ

కొంబో, సెప్టెంబరు 28 : 15 రోజులుగా తమిళ ఈలం విమోచన పులులు (ఎల్.టి.టి.ఇ.) జరుపుతున్న ఉద్యమాన్ని సోమవారంనాడు విరమించారు.

భారత హైకమీషనర్ శ్రీ జె. యన్. దీక్షిత్, ఎల్.టి.టి.ఇ. నాయకుడు శ్రీవి. ప్రభాకరన్ మధ్య సంధానాలు జరిగిన అనంతరం ఈ ఉద్యమాన్ని ఎల్.టి.టి.ఇ. విరమించినట్లు ఉప్పూ నుంచి సమాచారం అందింది.

ఈ వివాదం పరిష్కారానికి జోక్యం చేసుకోనందున 10 మంది పోలీసులను సస్పెండు చేసినట్లు ఆ సమాచారం వివరించింది.

సుగుణ రేంజి కమీషనర్, డెప్యూటీ స్టోరీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆ గ్రామానికి హుటాహుటిన వెళ్ళి అక్కడ సమకాలేశారు.

గత మంగళవారం ఈ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్లో ఒక సి. ఆర్. పి. జవాను సహా ఏడుగురు మృతిచెందారు.

ఇక్కడి భూమి అభివృద్ధి బ్యాంకు ప్రతినిధులను ఎన్నుకునేందుకు జరిగిన ఎన్నికల ఫలితాలను ప్రకటించిన అనంతరం ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నట్టిది.



మునిసిపాలిటీలపై ఎ.సి.బి. కన్ను

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 28 : రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలపై, మండల కార్యాలయాలపై త్వరలోనే అవినీతి నిరోధకశాఖ అధికారులు విస్తృతంగా దాడులు జరిపేందుకు నిర్ణయించుకొన్నట్లు తెలుస్తోంది.

బహుశా ఈ దాడులు అక్టోబరులోనే వారంలో గాని ఎప్పుడు జరుగనున్నట్లు సమాచారం అందుతోంది.

కొన్ని మున్సిపాలిటీలలో అవినీతి విస్తృతంగా వుందని ఆరోపణలు కోర్కొల్లలుగా అందడంమూలాన కొందరు అధికారులు, సిబ్బంది విచ్చలవిడిగా లంచాలు పుచ్చుకొని ప్రజలను వేధిస్తున్నారని ఫిర్యాదులు అందడం మూలాన ఈ దాడులు జరుపనున్నట్లు తెలుస్తోంది.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు అవినీతి నిరోధకశాఖ డైరెక్టరు జనరల్ శ్రీ సుశీల్‌కుమార్‌ను కూడా ఆదేశించినట్లు తెలియవచ్చింది.

ఈ మేరకే గత శుక్రవారం నగర పాలక సంస్థ అన్ని కార్యాలయాల మీద ఎ.సి.బి. దాడులు జరిపి, సోదాలు కూడా నిర్వహించింది.

ఈ దాడులు సోమవారంకూడా కొనసాగుతూనే వున్నాయి.

ఇది ఇలా వుండగా కర్నూలు, గద్వాల, నంద్యాల, నల్గొండ, కరీంనగర్, శ్రీకాకుళం, నిజామాబాద్, గుంటూరు మునిసిపాలిటీలమీద అనేక ఫిర్యాదులు వచ్చినట్లు తెలియవచ్చింది.

విద్యుద్దీపాలకు కుంభకోణంగురించి ఒక లక్ష రూపాయల స్కాం చేసిన కుంభకోణం కర్నూలు మునిసిపల్ కార్యాలయంలో జరిగినట్లు తెలుస్తోంది.

ఈ విషయంలో ఏ. సి. బి. అధికార్లకు అనేక అవకతవకలు దృష్టిలోకి వచ్చాయి.

ఇదే విధంగా విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయంపై కూడా ఏ. సి. బి. అధికారులు దృష్టిని సారించినట్లు కూడా తెలుస్తోంది.

ఎన్టీఆర్ కోరితే కేసు వాదిస్తాను : జెఠ్మలానీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 28 : ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు వ్యతిరేకంగా హైకోర్టులో దాఖలైన కేసులో శ్రీ రామారావు తరపున వాదించాలని తమను కోరితే అందుకు తమకు సమయం లభ్యం అయితే అంగీకరిస్తామని ప్రముఖ న్యాయవాది శ్రీ రాంజెఠ్మలాని సోమవారం ఇక్కడ పేర్కొన్నారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ తమ సేవలు అందరికీ అందడంలో వుంటాయని ఆయన పేర్కొన్నాడు.

రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టులసంఘం హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన మీట్ ది ప్రెస్ ఇక్కడి ప్రెస్‌క్లబ్‌లో సమావేశం ఏర్పాటుచేశారు. ఈసమావేశంలో శ్రీ రాంజెఠ్మలాని ప్రసంగించారు.

ముఖ్యమంత్రిపై ఆరోపణలో పిటిషన్ దాఖలుచేస్తానే ప్రచారాన్నిగూర్చి ప్రస్తావించగా, కనుక అయితే ప్రభుత్వాన్ని డిస్మిస్ చేయాలనే అంశంలో రాజ్యాంగ పరమైన సమస్యలు ఇమిడి వున్నాయని వాటిపై వాదించ వచ్చునని ఆయన అన్నాడు.

ఆరుగురు హరిజనుల కాల్చివేత

పాట్నా, సెప్టెంబరు 28 : అడుగుడు హరిజన కార్మికులు కాల్చి చంపబడిన ఉదంతం ఒకటి జెహనాబాద్ జిల్లాలో జరిగింది.

శనివారం రాత్రి జెహనాబాద్ జిల్లా కిరిపత్ గ్రామంలో ఇరవు మహిళలు సహా అడుగుడు వ్యక్తులు కాల్చివేయబడినట్లు సోమవారం నాడిక్కడకు అలస్యంగా అందిన సమాచారం తెలియజేసింది.

యాదవులకు, వారి వద్ద పని చేసే హరిజన కార్మికులకు మధ్య భూమి విషయంలో వచ్చిన వివాదమే ఈ హత్యాకాండకు కారణంగా పేర్కొనబడుతున్నట్లు ఆ సమాచారం వివరించింది.

మృతి చెందిన వారందరూ కార్మికులేనని ఆ సమాచారం పేర్కొన్నది.

ఈ మృతి చెందిన వక్కురందరూ ముజ్జార్ కిసాన్ సంగ్రామసమితికి చెందిన వారుగా ఆ సమాచారం పేర్కొన్నది.

వేతనం నిర్ణయంపై భూస్వాములకు ప్రత్యేకించి భూమిహక్కులకు యాదవులకు మధ్య వివాదం రాజుకుంటున్నదని తెలుస్తున్నది.

శనివారంరాత్రి కొంతమంది సాయుధులు గ్రామంలోకి ప్రవేశించి కొన్ని ఇండ్లను చుట్టుముట్టి విచక్షణా రహితంగా కాల్పులు జరిపారని పాట్నాకు అందిన సమాచారం వెల్లడించింది.

ఇది యిలావుండగా మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియాను బిహార్ ముఖ్యమంత్రి శ్రీ బిందేశ్వరి దుబే ప్రకటించాడు. అంతేకాకుండా నిత్యావసర సరుకులు కూడా సరఫరా చేస్తారని ఆయన అన్నాడు.

ఈ సంఘటనను పురస్కరించుకొని యింతవరకు ఎవరిని అరెస్టు చేయలేదని, ఈ విషయం వెల్లడించాడు.

భారత్ ఎవరిభూభాగాన్ని ఆక్రమించలేదు

రోమ్ (ఎపి), సెప్టెంబరు 28 : భారతదేశం మరొకరిభూభాగంలో ఒక్క అంగుళం కూడా ఆక్రమించలేదని, అందరికీ ప్రత్యేకించి పొరుగు దేశాలలో కాంతిలో పుండాలని రోమ్‌లో పర్యటిస్తున్నట్లు రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ అన్నాడు.

సోమవారం ఉదయం ఇక్కడకు వచ్చిన వెంటనే ఆయన సైనిక దళం ఆయన వివరించాడు.

ప్రాంతీయ లేదా ప్రపంచ వాయుకలాన్ని కూడా భారతదేశం కోరుకోవటం లేదని ఆయన పేర్కొన్నాడు. పొరుగు దేశాలలో వున్న సమస్యలన్నిటిని వైజ్ఞానికంగాను, శాంతియుతచర్చలద్వారాను పరిష్కరించుకోవాలని భారత రుతుపవనపరుచున్నదని రాష్ట్రపతి వివరించాడు.

మరదేశభద్రతను ఎవరైనా కూలు చేసినట్లయితే రక్షణదళాలు గట్టి ఎదురుదెబ్బను ఇవ్వటం జరుగుతుందని శ్రీ వెంకట్రామన్ స్పష్టీకరించాడు.

సైనికదళాల బలమేమ్యాన్ని కొనియాడుతూ, జాతీయసమగ్రతకు రక్షణదళాలు ఒక గొప్ప ఉదాహరణ అని రాష్ట్రపతి పేర్కొన్నాడు.

వివిధ ప్రాంతాలకుచెంది, వివిధభాషలు మాట్లాడేవారైనప్పటికీ స్వాంతంత్ర్యపున్నారని, కాని ఈ భేదాలన్నింటిని మరచి రక్షణదళాలు ఒక్కటిగానిలిచి దేశాన్ని రక్షించేందుకు సిద్ధంగా వున్నాయని రాష్ట్రపతి అన్నాడు.

భారతదేశ ప్రజలలో విశేష మత విశ్వాసాలున్నప్పటికీ అందరికీసేసంకోసం ఐక్యతను సాధించడంలో యివి అడ్డు కావని ఆయన పేర్కొన్నాడు.

ఒకరోజు పర్యటన నిమిత్తం ఇక్కడకువచ్చిన రాష్ట్రపతికి ఘనస్వాగతం లభించింది.

లేరో విమానాశ్రయంలో లడఖ్ జాతి వాడ పాటలోను, నృత్యాలలోను శ్రీ వెంకట్రామన్‌కు స్వాగతం పలికారు.

విమానాశ్రయంనుంచి ఈ పట్టణానికి వస్తున్న రాష్ట్రపతికి రోడ్డుకి ఇరువైపులా మహిళలు, పురుషులు నిలుబడి రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

ఆయన రెండు లడఖ్ జిల్లాలమధ్య జరిగే పోలో ఆటను తిలకిస్తారు.

బెంగుళూరులో బందిపోట్ల బెడద

బెంగుళూరు, సెప్టెంబరు28:12మంది సభ్యులుగల బందిపోటు దొంగలముఠాను పట్టుకోవడానికి 400 మంది పోలీసులు నిన్న మరు కొండల్లో దాడులుజరిపారు. ఈనెల 26వ తేదీన బందిపోటుముఠా ఒక ఇంటిపై దాడిచేసి వస్తువులు దోపిడీ చేసింది.

ఆ ఇంటి వాచ్‌మన్‌ను ఈ ముఠా హత్య చేసింది.

భార్య హంతకునికి 15 ఏళ్ళ శిక్ష

వాషింగ్టన్, సెప్టెంబరు28: భార్యను హత్య చేశాడన్న ఆరోపణపై మేరీలాండ్‌లోని ఎలికాట్ నగరంలో ఒక భారతీయునికి 15 సంవత్సరాల శిక్ష విధించారు.

బల్టిమోర్ అస్పత్రిలోని ఒక వైద్య శాస్త్రవేత్త వైల్‌మిట్టల్, అయన వదిన ఆశా గుప్తాలు కలసి గత సంవత్సరం జులై 31న అమెరికా మిట్టల్‌ను దిండులో ఊపిరాడకుండాచేసి చంపివేసినట్లు ప్రాసిక్యూషన్ కథనం.

వదిన సూచనలో తన భార్యను చంపాలన్న విషయాన్ని వైల్ మిట్టల్ ఒప్పుకున్నాడు. అయినప్పటికీ కుమారి గుప్తాను విచారిస్తున్నారు.

తన అక్కచేత భర్తకు అక్రమసంబంధం వుందని శ్రీమతి ఆశాగుప్తా మిట్టల్ అనుమానించటంతో, వైల్‌మిట్టల్, ఆశా గుప్తాలు శ్రీమతి మిట్టల్‌ను చంపాలని నిర్ణయించారని వర్యాప్తి అధికారులు తెలియజేశారు.

బస్సులో ప్రేలుడు : 41మంది మృతి

జకర్తా, సెప్టెంబరు 28 : తూర్పు జావా రాజధాని అయిన సురబాయాలో ఒకబస్సులో ప్రేలుడు సంభవించి 41 మంది మరణించారని ఇండోనేసియా అధికార వార్తాసంస్థ "అంటారా" నేడుతెలియచేసింది.

కొండచరియ కూలి 100 మంది దుర్మరణం

బొగోటా, సెప్టెంబరు 28 : కొలంబియాలోని మెడెలిన్ నగర శివార్ల ప్రాంతంలో నిన్న కొండచరియకూలిన సంఘటనలో వందమంది మరణించారు.

శిథిలాలనుంచి 64 మృతదేహాలను వెలికి తీశారు. సహాయక బృందాలు గాయపడిన 65మందిని ఆసుపత్రికి తరలించాయి.

కొండచరియ కూలిన సంఘటనలో అనేక ఇళ్లుమాయమయాయి. భారీవర్షాలు చలికంగా ఈ దుర్ఘటన సంభవించింది. మరణించిన వారిలో ఎక్కువ మంది పిల్లలు వున్నారు. మృతులసంఖ్య 150 మరుకు పుండవచ్చునని అధికారులు అంటున్నారు.

మెడెలిన్ నగర శివారు ప్రాంతం కార్మికుల పేటలో నిండిపున్నది. మరోసారి కొండచరియ కూలే ప్రమాదం వున్నదని భావిస్తున్నందున ఆ పేటలోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

రాళ్లు, బురద కప్పబడిన ప్రదేశం నుంచి కాపాడబడిన మరో పసిబాలుడిని అత్యవసర చికిత్సకు తీసుకుపోయేందుకు హెలికాప్టర్‌లోనే మరణించాడు.

సమాచారం, సెప్టెంబరు 28: ఇక్కడి అన్నాసలాయిలోగల రాష్ట్రప్రభుత్వ పారిశ్రామిక పరిశ్రమల ఎంపోరియంలో నేడు అగ్నిప్రమాదం సంభవించి 250 వేల రూపాయల విలువగల వస్త్రాలు, ఇతర సామగ్రి బూడిదపాలయ్యాయి.

ఫిజి రాజ్యాంగం రద్దు

సువా, సెప్టెంబరు 28: ఫిజి గవర్నర్ జనరల్‌ను బర్త్‌రఫ్ చేసి పరిపాలనకు గాను సైనిక మండలిని ఏర్పాటు చేయగలనని సైనిక లీడరుసాలు నాయకుడు కర్నల్ సితివేణిరబుకా నేడిక్కడ చెప్పాడు.

సైనికమండలి బహుశా రేపు ఏర్పాటు కావచ్చునన్నాడు.

పార్లమెంటరీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి వీలుగా ఫిజి రాజ్యాంగాన్ని రద్దు చేశానని ఆయన ప్రకటించాడు. వివిధ దేశాల దౌత్య కార్యాలయాల ప్రతినిధులు హోనైనసమావేశంలో ఆయన పైవిధంగా చెప్పాడు. సీనియర్ దౌత్యాధికారులు ఈ సమావేశానికి హాజరు కాలేదు. భారత హైకమిషనర్ శ్రీ టి.పి. శ్రీనివాసన్ కూడా హాజరు కాలేదు.

పాకిస్తాన్ సమర్థన

ఫిజిలో రక్తపాతం నివారించేందుకు, గత శుక్రవారంనాడు జరిగిన సైనిక తిరుగుబాటు అత్యవసరమైనదేనని పాకిస్తాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఫిజికి కొత్త రాజ్యాంగాన్ని రెండు రోజులలో ఒక తీర్పుద్వారా ప్రకటించగలనని కర్నల్ రబుకా చెప్పాడు. కొత్త రాజ్యాంగంవివరాలను ఆయన వెల్లడించలేదు. కొత్త రిపబ్లిక్ పాలనలో భారతీయులకు ప్రాతినిధ్యం వుండకపోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

రాజ్యాంగాన్ని రద్దుచేయడమేగాక, దానిప్రకారం నియమితులయిన అధికారులందరినీకూడా బర్త్‌రఫ్ చేశామని రబుకా తెలిపాడు.

కొత్తగా సంహామండలిని ఏర్పాటు చేస్తామని, దానిలో పీ రాజకీయపార్టీకి ప్రాతినిధ్యం వుండదని ఆయన స్పష్టం చేశాడు.

సంహామండలి సభ్యులుంపేర్లను ఆయన వెల్లడించలేదు.

రబుకా నేటి ఉదయం గవర్నర్ జనరల్ గనింపును కలుసుకుని భవిష్యత్ పాలనా వ్యవస్థ విషయమై సంభాషణలు జరిపాడు.

1970లో ఫిజికి స్వాతంత్ర్యం లభించినతర్వాత రూపొందించిన రాజ్యాంగం ప్రకారం బ్రిటిషరాణి ప్రతినిధి అయినగవర్నర్‌జనరల్ రాజ్యాంగాధినేత అయ్యాడు.

ఫిజిలో ప్రతినిధులసభ, సెనెట్‌తో కూడిన పార్లమెంటు ఏర్పాటైంది.

బ్రిటన్ హెచ్చరిక

లండన్ సెప్టెంబరు 28 : ఫిజిని రిపబ్లిక్‌గా ప్రకటించి, ఎలిజబెత్‌రాణి అధిపత్యాన్ని త్రోసి పుచ్చినట్లయితే, కామన్వెల్త్ ఆర్థిక సహాయాన్ని ఫిజి కోల్పోగలదని బ్రిటిష్ ప్రభుత్వం, ఫిజి సైనికప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించింది.

2 ఆర్టీసీ బస్సులు దగ్ధం

హైదరాబాద్, సెప్టెంబరు 28 : అదిలాబాద్ జిల్లాలో చెలరేగిన ఆర్.టి.సి. బస్సుల సర్వైవ్‌ట్లు ధ్వంసంచేసిన ఉదంతం ఒకటి తెలియవచ్చింది.

అదివారంనాడు అదిలాబాద్ జిల్లాలోని నిర్‌పూర్ కాగజ్‌నగర్ సమీపంలో సాయుధ సర్వైవ్‌ట్లు కొందరు రెండు రోడ్డుదవాలా సంస్థ బస్సులను ధ్వంసం చేసినట్లు పోలీసులు తెలుపుతోంది.

అటువద్ద ఆదివారం రాత్రి ఆదిలాబాద్ నుంచి అసిఫాబాద్ వెళ్తున్న మరో బస్సును తుపాకులుచూపి ఆపారని బలవంతంగా ప్రయాణీకులను, బస్సు నిల్చుండిని బస్సునుంచి దించిన అనంతరం టాంకులలోని డీజిల్‌ని లీసి బస్సులపై పోసి, నిప్పంటించారని, రెండు బస్సులు పూర్తిగా భస్మమయ్యాయని పోలీసులు వివరించారు.

పోలీసులు ఇటీవల తమ వాయుదూపై జరుపుతున్న దాడులకు బదులుగా నిరసనగా దీనికి పాల్పడినట్లు ఆ సర్వైవ్‌ట్లు నినాదాలు చేసారని కూడా పోలీసులు పేర్కొన్నారు.

మరో బస్సును తగలబెట్టి ఆదివారం రాత్రి 8 గంటలకు ఆదిలాబాద్ నుంచి అసిఫాబాద్ వెళ్తున్న మరో బస్సు ఆదివారం రాత్రి 8 గంటలకు ఆదిలాబాద్ నుంచి అసిఫాబాద్ వెళ్తున్న మరో బస్సు ఆదివారం రాత్రి 8 గంటలకు ఆదిలాబాద్ నుంచి అసిఫాబాద్ వెళ్తున్న మరో బస్సు

సహగమనం దెప్పిళ్లో ఫలితమా ?

దేవరాలా, సెప్టెంబరు 28 : ఇటీవల రాజస్థాన్ గ్రామంలో రూప్ కన్వర్ జరిపిన సతీ సహగమనం స్వయంగా కావాలని చేసిందేనా అనే విషయంలో వివాదం చెలరేగింది. సంఘటనం క్రమాన్ని గురించి పోలీసులుగాని, ప్రభుత్వంగాని స్పష్టంగా చెప్పలేకపోతున్నది.

పోలీసులు, అధికార్లు సంఘటనం క్రమాన్ని ఒకదాన్ని చెప్తున్నారుగాని, అది పూర్తిగా నిజం కాకపోవచ్చునని అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నారు.

చితిమండుతుండగా చూచినవారెవ్వరూ సాక్ష్యమివ్వడానికి ముందుకురాకపోవడం పెద్దబ్బంది అయిందని అధికారులంటున్నారు.

ఈ సహగమనాన్ని మనంగాచిత్రిస్తూ స్థానికులు చెప్పే వివరాలు సత్యాన్ని గుర్తించడానికి పెద్ద ఇరకాటమయిందని కూడా అధికారులంటున్నారు.

రూప్ కన్వర్ భర్త మాన్‌సింగ్ కుటుంబానికి చెందిన 6గురు అరెస్టు చేయబడినట్లు, గ్రామస్థులంతా ఒకపైపాడు నేరం చేయలేదుఅనే అభిప్రాయం కలిగే విధంగా సంఘటనం క్రమం చెప్పడంలో ఏకగ్రీవంగా కనిపిస్తున్నారు.

ఇదంతా ఎలా వున్నా అధికార్లు, స్థానికులు ఏకగ్రీవంగా రూప్ కన్వర్ తనకు కాబోయే భర్తతోపాటు చితికి అంటకాగుతూ కలిసి చితికి అంటకాగుతూ కలిసి చితికి అంటకాగుతూ కలిసి

2 సం.లోగా చిన్ననీటి ప్రాజెక్టుల పూర్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 28 వచ్చే రెండు సంవత్సరాలలో అన్ని జిల్లాలలో చిన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు తెలిపారు.

అదిలాబాద్, కరీంనగర్‌జిల్లాలో పర్యటన అనంతరం ఆదివారం పాయంత్రం సికాలానికి తిరిగి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సదస్సులలో ప్రజలనుంచి వచ్చిన దరఖాస్తులు పీర్యాదులను కంప్యూటర్ల సహాయంతో విశ్లేషించి 30రోజులలో వాటికి సమాధానాలు పంపి సత్వరమే పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

కరీంనగర్ జిల్లాలో ప్రజాసదస్సులలో ప్రజలనుంచి అందేవి దరఖాస్తులు. అదిలాబాద్ జిల్లాలో 12వేల దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు.

అదిలాబాద్‌జిల్లాకు సంబంధించి కొన్ని విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకోవటం జరిగిందని, వెయి మంది గిరిజనులను ఉపాధ్యాయులుగా నియమిస్తూ నియామకపు ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. 10 వేల మంది గిరిజనులకు ఇండ్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ జిల్లాలో చెక్ డాం నిర్మాణం కొరకు 16 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఉన్న నీటివనరులను అభివృద్ధి పథకం ద్వారా అందించడానికి ఈ మొత్తం ఖర్చు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ జిల్లాలో సామూహిక వ్యవసాయ కూలీలు 5 వేల మంజూరు చేశామని దీనిలో 3వేల షెడ్యూల్ కులాల వారికి, ఒక వెయ్యి షెడ్యూల్ తెగలవారికి మిగిలిన వేయి బీదా పులు వెనుకబడిన తరగతులవారికి కేటాయించినట్లు ఆయన తెలిపారు.

కోయిలాతులవాడు నివసిస్తున్న 294 గ్రామాలలో విద్యుద్దీకరణ 1988జూన్ 30వ తేదీనాటికి పూర్తిచేయటం జరుగుతుందని తెలుగు గ్రామీణపథకం క్రింద లిఫ్ట్‌ఇరిగేషన్ పథకాలకు రు. 50లక్షలు ప్రభుత్వం ఇస్తుందని మరో రు. 50 లక్షలు స్థానికంగా సహకారం పొందేవారు సమకూరుస్తారని ఆయన అన్నారు.

1980వ సంవత్సరానికి ముందు ఈ జిల్లాలో వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు భూమి పట్టాలను వెంటనే ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ, ఉట్నూరులో సరస్వతీ శిక్షణా పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

1998 లోపు గిరిజనుల గృహాలని నిర్మాణం చేస్తామని ఆయన తెలిపారు.

కరీంనగర్ జిల్లాలో పని లేని కార్మికులకు ఉపాధి కల్పించడానికి కాలవ్యవధి కార్యక్రమం క్రింద చిన్ననీటి వనరుల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

తెలుగు గ్రామీణ క్రాంతిపథకం క్రింద 13వందల బావులకు 50శాతం నిధులను ప్రభుత్వం ఇస్తుందని 50 శాతం నిధులు ప్రయోజనంపొందేవారు భరించవలసి ఉంటుందని ఆయన తెలిపారు.

వెనుకబడిన తరగతులవారికి 35 లక్షల రూపాయల సబ్సిడీ మనీ ఉందని మరో 10 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు.

సిరిసిళ్ళకు మున్సిపాలిటీ స్థాయి

సిరిసిళ్ళ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీ స్థాయికి పెంచినట్లు ఆయన తెలిపారు.

రైలుబండ్ల ద్వారా కలప అక్రమ రవాణా

గిద్దలూరు, సెప్టెంబరు 28: గిద్దలూరు ప్రాంతపు అడవుల నుంచి సెప్టెంబర్‌లో కలపను కొండదు రైలు స్టేషన్ మాస్టర్లు రైళ్లమీద గుంటూరు, గుంతకల్లు వైపులకు అటవీశాఖవారి అనుమతి లేకుండానే రవాణా చేస్తున్నట్లు తెలుస్తున్నది.

అడవులలో అక్రమంగా కలప నరికి దానిని స్లైజులుగా కోయించి గోనె సంచులలో కట్టి రవాణాకు అనుమతిస్తున్నాడు. యీ అక్రమానికి కొండడి అటవీశాఖ నిబ్బంది కూడ సహకరించుతున్నట్లు తెలుస్తోంది. స్లైజులు కోసిన కలప ప్యాసింజరు పెట్టెలో పార్సిల్ పెట్టెలలో సాగరంపటం జరుగుతోంది.

దొంగ కలప రవాణా దాన్ని చెల్లించి బిల్ చేసిన సమయాల్లో అటవీశాఖ అధికారులు దాడులు జరిపి వాటిని స్వాధీనపరుచుకున్న సంఘటనలు చాలవున్నాయి. వాటిపై రైల్వే ఉన్నతాధికారులకు వ్రాసి రైల్లో కలప రవాణా చేయరాదని అధికారులు ఆదేశాలు జారీచేసిన గిద్దలూరు క్షేత్రంలోపల్లె, సోమందేవిపల్లె, దిగువ మెట్టలనుండి యీదాలిరిగా దొంగ కలప పంపుటకు రైల్వేస్టేషన్ మాస్టర్లు పూనుకున్నట్లు మాత్ర గిద్దలూరు రేంజ్ అధికారి శ్రీ సి. పద్మనాభం చెప్పారు. యీ అక్రమ కలప రవాణాను రైళ్లలో పంపుట గురించి తగిన ఆదేశాలు మరోసారి జారీచేయాలని వారు రైల్వే అధికారులను కోరారు. (వి)

కమ్యూనిస్టుల వైఖరి : జర్తలానీ విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 28 : రష్యా-అమెరికా దేశాలు రెండు తమ స్వప్రయోజనాల కోసం రాజీవ్‌గాంధీ ప్రభుత్వాన్ని ప్రస్తుతం బలపడుతున్నాయని ప్రముఖ న్యాయవాది శ్రీరామజెఠ్మలాని నేడు యిక్కడ విమర్శించారు.

రాజీవ్‌గాంధిని గద్దె దించడానికి ఏమైనా చేస్తే అయన మరింత గట్టిగా రష్యా మద్దతు కోరవచ్చునని భయంతో అమెరికా కూడా అయన ప్రభుత్వాన్ని బలపరుస్తుందని రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం సమావేశంలో అయన అన్నారు.

రాజీవ్‌గాంధిని గద్దె దించడానికి తలపెట్టిన కార్యక్రమం పట్ల ఉభయ కమ్యూనిస్టు పార్టీలు అమలపరిస్తున్న వైఖరివల్ల శ్రీ రాంజెఠ్ మలానీ దుమ్మెత్తారు.

సోవియట్ ప్రయోజనాలను కాపాడడమే మనదేశంలోని కమ్యూనిస్టు పార్టీల లక్ష్యమని రాజీవ్‌గాంధిని గద్దె దించాలన్న ఆసక్తి వారికి లేదన్నారు.

అంతర్జాతీయ అవసరాల మేరకు, ఒక వైఖరి తీసుకుంటున్న రెండు కమ్యూనిస్టుపార్టీలను కాంగ్రెస్‌పార్టీ ఒక భాగంగానే భావిస్తున్నదన్నారు.

ఈడి ఎదమ పార్టీలనేవాదం అసంగతమని కమ్యూనిస్టుపార్టీలు వామపక్ష వాదానికి ప్రాతినిధ్యం వహించడం లేదన్నారు.

శ్రీ రాజీవ్‌గాంధిని బోఫోర్స్ బ్లాక్ మెయిల్ చేసిందని ఒప్పందం రద్దుకావాలని అయన ప్రకటించిన తదుపరనే కంపెనీ అధికారులు దేశానికి వచ్చారన్నారు.

బోఫోర్స్ అధికారులు వచ్చి పార్లమెంటు సంఘంముందు సాక్ష్యం యిచ్చి తరంగం జరిపిన తమ పార్లమెంటరీవ్యవస్థను, సభ్యులను అవమానించిన విధంగా చెప్పారు.

ఇటాలియన్ దావమరిది ప్రమేయం వున్న కారణంగానే శ్రీ రాజీవ్‌గాంధి వెస్ట్‌లాండ్ హెలికాప్టర్లను కొనుగోలు చేయించారని ఆ యన ఆరోపించారు. అంతకుముందు ప్రధాని పార్లమెంటులో మాట్లాడుతూ ఆ హెలికాప్టర్లు పనికిరావని వూరికే ఇచ్చిన తీసుకోరోమని అయన గుర్తుచేశారు.

గరజాన్‌లో తాను ప్రధానికి ప్రశ్నలు వేసిన సందర్భంలో ఈ ప్రశ్నలు ప్రస్తావించగా వెస్ట్‌లాండ్ కంపెనీ నిరాకరించిందనీ తమ కుటుంబ సభ్యులు ఏరకంగా ఏ కుంభకోణంలో లేరని ప్రధాని పార్లమెంట్‌లో రప్పించుకొనే సమాధానం ఇచ్చారని చెప్పారు.

దావమరిదికి సంబంధం లేదనుకొంటే ప్రధాని ఇప్పటికైనా తన ఆరోపణను తిరస్కరించాలని సవాల్ చేశారు.

రాజీవ్‌గాంధి అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు అన్ని ప్రతిపక్ష పార్టీలు ఒక పత్యాపద పార్టీగా ఉమ్మడి వేదికపైకి రావాలని అయన కోరారు.

చిన్నచిన్న రాజకీయ దుళాణాలు నడుపుతున్న రాజకీయవాదులుకూడా తమ దుకాణాలు మూసివేసి అంగీకార యోగ్యమైన విధానాలపై ఒకేవేదికపైకి రావాలని చిన్నపార్టీలు దేశానికి ఉపయోగపడవని అయన చెప్పారు.

ప్రతిపక్షాలు తిరిగి ఒకసారి అధికారంలోకి వస్తే జనతాప్రయోగం పునరావృతంకాదా అంటే అవిధంగా కానియకుండా ప్రజలు వారిపై వత్తిడితెస్తారని అయన అన్నారు.

జనతాప్రభుత్వం అవినీతి కారణంగా పడిపోలేదని, అయితే శ్రీమతి ఇందిరాగాంధీ, చరణ్‌సింగ్, రాజనారాయణ, బహుగుణ, వంటి వారిని అవినీతికి బలిదేట్లు చేసిందని చెప్పారు. ఆమె హయాంలో కూడా అవినీతిపుందని అది కుమారుని విషయంలో కూడా వాస్తవంగా వచ్చిందని మరో ప్రశ్నకు బదులుగా చెప్పారు.

కాంగ్రెస్(ఐ)కి ప్రత్యామ్నాయంలో పార్టీ ఏర్పాటుచేయడానికి కృషిచేస్తున్నామని తెలిపారు.

బి.జె.పి. మతతత్వ పార్టీ కాదని, కాంగ్రెస్ (ఐ) కన్నా కూడా ఆ పార్టీ సెక్యూలర్ పార్టీ అని అన్నారు.

శ్రీరామజెఠ్మలానీ కాడను దొంగ రవాణా చేశారని వున్న ఆరోపణను గురించి ప్రస్తావించగా దానిని అయన తిరస్కరించారు.

చెక్‌డేమ్‌లు కట్టించాలి

కొత్తూరు, సెప్టెంబరు 28 సీతంపేట మండలం పూడికవలస పంచాయితీ. మామిడివలసగెడ్డ. కొత్తగూడవద్ద, బేడరాయిగెడ్డ పూడకవంప దిగువ, బేడరాయిగెడ్డ ఇసుకపొలంవద్ద. కొత్తపొలంవద్ద పూడికవలస, ఎగువ అనకట్టునిర్మించిన రెండువందల ఎకరములు మెట్టపల్లం చేయవచ్చు. వందఎకరములు పల్లం గిరిజనులు సాగుబడి చేయవచ్చును. చెక్ డేములు నిర్మించమని గిరిజనులు కోరుతున్నారు.

సీతంపేట మండలంలో కొత్తూరు సమితిలో ఎనిమిది పంచాయతీలుచేరాయి. మండలానికి రావటానికి యిబ్బందులు పడుతున్నారు.

సీతంపేట కొత్తూరుమీదుగా మరిపాడు వరకు ఆర్. టి. సి. బస్సు చేయమని సీతంపేట మండల అధ్యక్షులు శ్రీ తురంగి వాసునారాయ కోరారు. పాలకొండ దోనుభాయి సాయంత్రం అరువ్వర గంటలకు వెళ్లవలసినబస్సు దినం రావటంలేదు. ఈ బస్సులనమ్మికొండల పైనున్న గిరిజనులు పాలకొండ సీతంపేట వస్తున్నారు. బస్సు రానందువలన వస్తులతో సీతంపేట రోడ్లపై పడివుంటున్నారు. దయతలంచిప్రతిదినము అయన్నర గంటలకు బస్సుసర్వీసురద్దుచేయకబస్సును వేయమని మండల అధ్యక్షులు కోరుతున్నారు.

కేంద్రంతో తగాదాపడడమే పనా ?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 28 : కడప్పనుపయోగ కార్యక్రమాలకు నిధులను సరిగా విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అడిపోసుకుంటున్నదనీ, కేంద్రంతో తగాదా పడడమే రాష్ట్రప్రభుత్వానికి పనయినట్లు తోస్తున్నదని ధారణీయ జనరాపార్టీ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ విమర్శించారు.

శుక్రవారం జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ దత్తాత్రేయ పైవిధంగా వ్యాఖ్యానించారు. రు. 11 వందల కోట్ల వార్షిక ప్రణాళిక బడ్జెట్ వుండగా ఇంతవరకు కేవలం రెండు వందల కోట్లు మాత్రమే ఖర్చుచేయటం జరిగిందనీ, సూరత అర్థికవిధానం అరంభమై అన్నెళ్లు గడిచిన వార్షికబడ్జెట్‌లోని మిగతా 80 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం విడుదల చేయలేదని అయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో కరువు సహాయానికి కేంద్రం 23 కోట్లు విడుదల చేసిందనీ, అయితే అనేక రాష్ట్రాల్లో కరువు కోసం 25 కోట్లు రిజర్వ్ నిధి కింద పెట్టడం జరిగిందనీ, కాగా రాష్ట్రంలోమాత్రం రిజర్వ్‌నిధిని పెట్టలేదని అయనపేర్కొంటూ కేంద్రంతో తగాదా పడటంతోనే రాష్ట్రానికి సరిపోయిందని వ్యాఖ్యానించారు.

ఇది ఇలా వుండగా కేంద్రమిచ్చిన ఫ్లాన్ అడ్వాన్స్‌ను ఎలా ఖర్చుపెట్టిందో వివరిస్తూ శ్వేత పత్రాన్ని ప్రకటించాలని అయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కేంద్ర పథకాల అమలుకు సంబంధించిన సరయిన వివరాలు లెక్కలు రాష్ట్రం వద్ద లేవని అయన ఆరోపించారు.

కేంద్రం నుంచి నిధులు రాబటానికి రాష్ట్రంలో దీర్ఘకాలిక ప్రణాళికలు అమలుచేసేందుకు ప్రాధాన్యతనివ్వాలని శ్రీ దత్తాత్రేయ ఈ సందర్భంగా సూచించారు.

రెవెన్యూమంత్రి శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసులురెడ్డి వివిధ జిల్లాల్లో పర్యటిస్తూ స్థానిక సంస్థ వద్ద ఇంకా రు. 5 కోట్లు మిగిలాయని చెబుతున్నారని అయన పేర్కొంటూ ఈనిధులు ఖర్చు కాకుండా ఎలా మిగిలిందని ప్రశ్నించారు. మరో వైపున ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు తమజిల్లా పర్యటనల్లో అక్కడికక్కడే ఆర్థిక సహాయాలను ప్రకటిస్తున్నారనీ, వీటికి అమలు చేసేందుకు నిధులెక్కడివనీ దీన్ని ఎక్కడ్నుంచి తెస్తారని అయన అడిగారు. గ్రామ పంచాయితీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే శ్రీ ఎన్టీఆర్ ప్రజా సదస్సులను నిర్వహిస్తున్నారని అయన విమర్శించారు.

ఇదిలావుండగా తెలంగాణా, రాయలసీమలోని 18 కరువు జిల్లాలలో తాను పర్యటించానని, పరిస్థితి అందోళన కరంగా వున్నదని అయన పేర్కొంటూ అనంతపురంలోని 4వార లక్షం ఎకరాలలో వేసిన వేరుశెనగ సంట సత్ఫలమయ్యేటట్లుగా వుందని తెలిపారు.

నిడుదు 88.5 లక్షల టన్నుల ఆహారధాన్యాలు సేకరించాలనేది లక్ష్యమైతే కేవలం 59.9 లక్షల టన్నులను మాత్రమే ప్రభుత్వం సేకరించ గలిగిందనీ, తాపారి సేకరణ మరింతగా తగ్గిపోయేలాగా కనబడ్తోందని అయన తెలిపారు. ఇదే రకంగా 14.7 లక్షల టన్నుల నూనెగింజలు సేకరించాలనేది లక్ష్యమైతే 9. 5 లక్షల టన్నులు మాత్రమే సేకరించటం జరిగిందని అయన చెప్పారు.

రానున్న నవంబరు-డిసెంబర్ నెలల్లో మంచినీటికి, ఆహారధాన్యాలకు తీవ్రమైన కొరత ఏర్పడే ప్రమాదముందనీ, ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అయన కోరారు.

కడప జిల్లాకు అదనపు నీటిపారుదల సౌకర్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 28 : 1993నాటికి కడప జిల్లాలో అదనంగా 3 లక్షల 61 వేల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించబడుతున్నట్లు భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి తెలిపారు.

కడప జిల్లాలో కె.సి. కాలువ, మైలవరం డామ్, ఎగువ, దిగువ పగిలేరుల ద్వారా 1 లక్ష 55 వేల ఎకరాలు ప్రస్తుతం సాగులో ఉన్నట్లు శ్రీ కృష్ణమూర్తి శుక్రవారం సచివాలయంలో పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ శైలం కుడి గ్రాంచి కాలువ విస్తరణవల్ల 75 వేల ఎకరాలు, తెలుగుగంగ వల్ల 1 లక్ష 67 వేల ఎకరాలతో పాటు మధ్య తరహా నీటిపారుదల పథకాలైన పెరిగల్లు, చెయ్యేరు, పులిచెందుల గ్రాంచి కాలువ, బుగ్గవంకలద్వారా మొత్తం 3 లక్షల 61 వేల ఎకరాలు. 1993 నాటికి సాగులోకి వస్తాయని మంత్రి వివరించాడు.

శ్రీ కృష్ణమూర్తి ఈ సమావేశంలో కడపజిల్లాలో కొత్తగా ప్రారంభించదలచిన, నిర్మాణంలో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టుల పని తీరును వివరించారు.

శ్రీశైలం కుడి గ్రాంచి కాలువకు విస్తరణగా గోరికల్లు రిజర్వాయర్ నుండి మైలవరం డామ్ వరకు 139 కి. మీటర్ల పొడవున సమాంతర కాలువను త్రవ్వాలని ప్రతిపాదించినట్లు చెప్పారు.

దీనికి సంబంధించి ప్రాథమిక దర్యాప్తు పూర్తి అయిందనీ, సాధ్యాసాధ్య నివేదిక వారం రోజుల్లో ప్రభుత్వానికి అందుతుందని చెప్పారు. ఈ కాలువ వల్ల ఆ జిల్లాలో 75 వేల ఎకరాలు సాగులోకి వస్తాయి.

ఈ పథకంలో భాగంగా మైలవరం డామ్ నుండి పాపాగ్ని నది వరకు ఎగువ కాలువకు సమాంతర కాలువ గూడా త్రవ్వబడుతుంది, దీని పొడవు 83 కిలో మీటర్లు.

ఈ పథకానికి రు. 232 కోట్లు వ్యయం కాగలదని అంచనావేయబడింది. మిగులు పనులన్నీ సహా దీనిని 8 వే త్రణాళికాంతానికి పూర్తి చేస్తామని అయన చెప్పారు.

ఇది ఇలా ఉండగా శ్రీశైలం కుడి గ్రాంచి కాలువ, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు ఇవ్వనున్న రు. 353 కోట్ల అర్థిక సహాయంపై వారం రోజుల్లో యిది ఆమోదం లభించ గలదని భావిస్తున్నట్లు పంత్రి తెలిపారు.

తెలుగుగంగ ద్వారా కడపజిల్లాలో 1 లక్ష 67 వేల ఎకరాలు. గార్వేలు తాలూకాలో 1 లక్ష 20 వేలు, సిద్దవటం తాలూకాలో 30 వేలు, ప్రొద్దుటూరు తాలూకాలో 17 వేల ఎకరాలు సాగులోకి వస్తాయని అయన చెప్పారు.

ఈ జిల్లాలో 339 చిన్ననీటిపారుదల పథకాలను 1987 మార్చి నాటికి పూర్తిచేయడం ద్వారా 1 లక్ష 6 వేల ఎకరాలు సాగులోకి తెచ్చినట్లు మంత్రి చెప్పారు.

ఈ జిల్లాలో గాలివీడు మండలంలోని తిరిగల్లు గ్రామంవద్ద పాపాగ్ని నదిపై నిర్మించదలచిన వెంగళ్లు రిజర్వాయర్ పథకం దర్యాప్తు 1988 సెప్టెంబరుకు పూర్తి అవుతుందనీ, దీనివల్ల 24 వేల ఎకరాలు సాగులోకి వస్తాయని చెప్పారు.

చెయ్యేరు ప్రాజెక్టు ప్రధాన పనులు 1990కి పూర్తి అవుతాయనీ, దీనివల్ల 22,500 ఎకరాలు, బుగ్గవంక ప్రాజెక్టు కూడా 1990కి పూర్తిఅవుతుందనీ, దీని వల్ల 12,850 ఎకరాలు సాగులోకి వస్తాయని అయన చెప్పారు.

పులివెందుల బ్రాంచి కాలువవల్ల ఇప్పటివరకు 30 వేల ఎకరాలు అభివృద్ధిచెందాయనీ, వచ్చే ఏడాది 8 వేల ఎకరాలకు నీరు ఇస్తాయని అయన చెప్పారు. ఈ పథకంవల్ల మొత్తం 60 వేల ఎకరాలు సాగవుతాయనీ, ఇదిగూడా 1990 కి పూర్తి చేస్తామని శ్రీ కృష్ణమూర్తి వివరించారు.

గిద్దలూరు ప్రాంత రోడ్ల దుస్థితి

గిద్దలూరు, సెప్టెంబరు 28 : గిద్దలూరు నుండి హైదరాబాదు వగైరా ఆర్.టి.సి. ఎక్స్‌ప్రెస్ బస్సులను రమడిపో స్వాధీనపరచుకున్నట్లు తదుపరి ప్రయాణీకుల సౌకర్యార్థం రిజర్వేషన్ పద్ధతి మొదలుపెట్టినట్లు, వారంరోజుల ముందుగా రిజర్వేషన్లు చేయించుకొనే అవకాశం కల్పించినట్లు, గిద్దలూరు ఆర్.టి.సి.డిపో మేనేజరు శ్రీ డి. వెంకటేశ్వర్లు చెప్పారు. రమ ప్రాంతంలోని మూడు మండలాలు కలుపుకు గిద్దలూరు, కొమరోలు, కంగరివర్లమీదుగానే స్వర్వారపుపేట నుండి ఒంగోలుకు ఒక సర్వీసును ప్రారంభించినట్లు, త్వరలో కంభం-కర్నూలు, కంభం- తిరుపతి గిద్దలూరు మీదుగా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

రమ డిపో ప్రాంతాలు అయిన అకివీడు, అరవీటికోట, గిద్దలూరు, పాలకవీడు, కోమరోలు, రెడ్డిపర్ల, ఉయ్యాలవాడ, ఉయ్యాలపాడు, పల్లెం పర్వీను, సిట్టకాయగుళ్ళ, జాజిపురంరోడ్లు అధ్వాన్నంగా వున్నాయని. ఆ పర్వీసులు తిప్పటం వలన నష్టం అయట్లు దెబ్బ తింటున్నాయని ఆయన చెప్పారు. (వి)

తిరుమల బ్రహ్మోత్సవంలో క్రిక్కిరిసిన భక్తులు

తిరుమల, సెప్టెంబరు 28 : తొమ్మిది రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవంలో మూడవ రోజైన అదివారంనాడు వేలాది మంది భక్తులు తిరుమల గిరిపైకల శ్రీ వెంకటేశ్వరుని దర్శించారు.

ఉదయంనుంచీ కూడ క్యూకాంప్లెక్స్ భక్తులతో కిటకిటలాడుతూ ఉన్నాయి. స్వామి వారి ఉచిత కళ్యాణ కట్టవద్ద ఆదివారం మధ్యాహ్నం రెండు కిలో మీటర్ల క్యూ ఉంది. ఈ క్యూలో మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులు కూడ శ్రీ స్వామికి తలనీలాలు అర్పించి దర్శనంకై వేచి వున్నారు.

గత 36 గంటల్లోను లక్షమందికి పైగా భక్తులు శ్రీ వెంకటేశ్వరునికి తలనీలాలు సమర్పించినట్లు దేవస్థాన అధికారులు చెప్పారు.

ముఖ్యమంత్రుల కమిటీ బి. జె. పి. కి చెంపపెట్టు

నూర్నిర్లి, సెప్టెంబరు 28 : దేవీలాల్ ఏర్పాటు అయ్యిందనుకుని నూరడ్ మండల్ ప్రతిపక్ష సమావేశంలో కామూపాల్గొనగలిగినందుకు బి. జె. పి. [illegible] ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రులతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీని ఈ నల ఏర్పాటు చేయడం బి. జె.పి.కి పరాజయంగా భావిస్తున్నాడు. వామపక్షాలతో ఎటువంటి సంప్రదింపులూ అవకాశం లేకుండా బి.జె.పి. యుక్తిగా వ్యూహం పన్నవచ్చేమో. కన్న కలయంతో ఈ పార్టీ వ్యతిరేకంయిన కొందరు ముందే జాగ్రత్త పడ్డట్లు అవుతుంది. అందుకే ఐక్యతా యత్నాలు సాగించే ప్రతిపక్ష నేతల కమిటీలో ముఖ్యమంత్రులు తప్ప ఇతర నాయకులకు స్థానం లేకుండా చేయడంలో ఈవర్గం బలంగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.

శ్రీ దేవీలాల్, శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ శిబిరం అయిదుగురు సభ్యుల కమిటీని వెయ్యాలనీ, అందులో శ్రీ వి.పి. సింగ్ శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయిలకు స్థానం కల్పించాలనీ మొదట్లో ప్రతిపాదించినట్లు తెలిసింది. కాని బి.జె.పి.కి ఏ విధమైన ప్రాతినిధ్యం లేకుండా చెయ్యాలని ప్రత్యర్థి వర్గం చేసిన ప్రయత్నం కలిసివచ్చింది. తాను ఏ రాజకీయ పార్టీకి చెందిన వాడినికాదు గనుక ప్రతిపక్ష ఐక్యతకు కృషిచేసే కమిటీలో తాను సభ్యుడిగా ఉండవలసిన అవసరంలేదని చెప్పి శ్రీ వి. పి. సింగ్ యుక్తిగా తప్పించుకున్నట్లు తెలిసింది. మతతత్వ శక్తులతో తమకు ఎలాంటి ప్రమేయం లేదని అతర్వాత శ్రీ సింగ్ సన్నిహిత వర్గాల ద్వారా కూడా తెలియజేశారు. వామపక్ష మిత్రవాద వివాదంలోకి వెళ్లకుండ తమకు ఇష్టం లేదనీ, త్వరలోనే తాము ఏర్పాటుచేయనున్న పోరం ద్వారాఉద్యమనిర్వహణకు కృషి చేస్తామని శ్రీ సింగ్ వర్గంవారు తెలియజేశారు.

అయితే జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్‌మాత్రం వామ పక్షాల తరపున వకాల్తా పుచ్చుకుని బి.జె.పి. దాడిని గీరిపోయేలా చేసినట్లు తెలిసింది. రాజీవ్‌గాంధి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేపాల్లో ఉద్యమంలో వామపక్షాలు, లేకపోతే అది చిలియదంతంకాదని అయన అభిప్రాయపడ్డాడు. ఇక్కడ గమనించదగ్గ మరో విషయంకూడా ఉంది. ప్రతిపక్షం నిన్న వ్యవహారాలు ప్రతిదించించే విధంగా, పని ఆమోదానికి శ్రీ కర్పూరీ ఠాకుర్ తయారుచేసిన ముసాయిదా తీర్మానానికి, తీరా పని ఆమోదించిన రాజకీయ తీర్మానానికి పొంతనలేని విధంగా తీర్మానంలో పాలా మార్పులు చోటు చేసుకోవడం గురించి కొందరు ప్రస్తావిస్తున్నారు. ముసాయిదా తీర్మానం వామపక్ష వ్యతిరేక ప్రవాదానికి గొడుగుపట్టగాపనిచేయడానికి నోచుకున్న తీర్మానం శ్రీ వి. పి. సింగ్ శ్రీ బహుగుణ, శ్రీ చంద్రశేఖర్ అభిప్రాయాలను ప్రతిబింబించినట్లు దాదాపుగా తీర్మానం ఖరారు అయిపోయింది. ఇప్పుడు ఇదే తీర్మానం పరిపక్వతగలిగిన ప్రజాస్వామ్యవాదులు ఆమోదించినట్లు అయితే ఇదే తీర్మానం

రు. 3 లక్షల ఆస్తి లూటీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 28 ఇక్కడ ఏలూరురోడ్డులో ఒక సైకిళ్ల షాపులో రు. 3 లక్షలు విలువైన సామగ్రి, సైకిళ్లు లూటీ చేయబడ్డాయి.

ఆ షాపు యజమాని ఇటీవల పని పోగా ఆస్తి సంబంధమైన తగాయిదాలు పరిష్కారాయని దేవినేని మురళి ఒకవర్గానికి వత్తాసుపలుకుతూ ఈ లూటీచేయించాడని పోలీసులకు ఫిర్యాదు చేయబడింది. ఆ షాపు పూర్వపు యజమాని బాలూకు బంధువు ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వరంగల్ ఎ. పి. స్పెషల్ పోలీసులో గరంలో కానిస్టేబుల్‌గా పని చేసిన ఒక వ్యక్తిని ఇక్కడ మూడవటౌన్ పోలీసులు అరెస్టుచేసి విలువైన వస్తువులు, రికార్డులు స్వాధీనం చేసుకున్నారు.

కొన్ని లావాదేవీలపై ఆ వ్యక్తి సస్పెండు అయి ఉన్నట్లు తెలియవచ్చింది.

ఇది ఇలా ఉండగా విజయవాడ పోలీసు యంత్రాంగంలో కొంత అస్తవ్యస్త స్థితి కనిపిస్తోంది.

ఎస్. పి. డాక్టర్ నాజర్ బదిలీ అయినట్లు లోగడే వార్తలు వచ్చాయి. ఆయన ఈనెలాఖరులో ఇక్కడి విధుల నుండి విముక్తి పొందాల్సి ఉంది. ఆయన సి.బి.సి.ఐ.డి. హైదరాబాద్‌కు బదిలీ అయినట్లు హోం మంత్రి దాట్ల సత్యప్రసాదరావు గతంలో తెలియచేసి వుండగా ఇప్పుడు దాట్ల నాయక్ తూర్పు గోదావరిజిల్లా ఎస్. పి. గా బదిలీ అయినట్లు తెలియవస్తోంది.

విజయవాడ ఎస్. పి. గా నియమింపబడిన శ్రీమతి అరుణా బహుగుణ ఎప్పుడు విధులలో ప్రవేశించేది ఇంకా తెలియరాలేదు.

మొత్తంమీద అర్బన్ పోలీసు విభాగంలో కొంత అనిశ్చితస్థానం వస్తోంది.

తప్పుద్రోవ పట్టించకండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 28 కార్పొరేషన్‌లో ప్రతిపక్ష నాయకులు శ్రీ కె. సుబ్బరాజు కాంగ్రెసు పార్టీపై బురద చల్లడం మాని, ప్రజలను తప్పుద్రోవ పట్టించకుండా, దాద్యతతో నగర సమగ్ర అభివృద్ధికి సహకరించడం మంచిదని స్థాయీసంఘ అధ్యక్షులు శ్రీ వి. గుడునారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అది మాస్టర్ నగరపాలక సంస్థ పాలక పక్షమైన కాంగ్రెసు ఏమీ చేయలేదంటూ శ్రీ సుబ్బరాజు చేసిన ప్రకటనపై మేయరు ఉత్సాహ లేనందున తాను సమాధానమిస్తున్నానని శ్రీ గుడునారం పేర్కొన్నారు.

శ్రీ సుబ్బరాజు దినిజన్‌తో సహా నగరంలో 77 పంపులు వేయించామని, గతంలో నిర్లక్ష్యం చేయబడిన క్రీస్తురాజపురం ప్రాంతంలో కొత్తగా వేసిన 17 పంపులు కూడా అందులో ఉన్నాయని 630 ట్యూబ్ లైట్లు, 65 మెర్క్యురీ లైట్లకు ప్రతిపాదన ఉన్నా విద్యుత్ సంస్థ మంజూరు చేయలేదని, పలుగా విద్యుత్ సంస్థ 5 సంవత్సరాల మొత్తం బాకీ సొమ్ము తిరిగిచెల్లించనిపద్ధతిలో చెల్లించాలనిమరుతువిధించిందని, రోడ్లకు 16లక్షలు ఖర్చు పెట్టబడగా, మరొక కోటి రూపాయల మేరకు పనులు నిధ్రంగా ఉన్నాయని, పారిశుద్ధ్య కార్మికులు నిబంధనల మేరకు పనిచేస్తున్నారని 32మంది వర్క్‌చార్జిడ్ ఎస్ ఎం.ఆర్.లు చాలా సంవత్సరాలుగా రక్షణ లేకుండా ఉన్నవారిని పర్మనెంటు చేస్తామని ఆయన ఆ ప్రకటనలో వివరించాడు.

పన్నుల పెంపుఅనేదిరాజకీయం జరగలేదని ఆయన స్పష్టంచేశాడు.

మంచినీటి సరఫరా పడిపోయిందనడం వాస్తవం కాదని 5 నేల పాయి భాగాలను మంజూరు చేసి వెయ్యి బోర్లు లను కట్టించి ఇచ్చామని నగర అభివృద్ధి కోసం బ్రిటిష్ సహాయం కు. 18కోట్లు వచ్చేందుకు ప్రయత్నాలు జరుగుచున్నాయని ఆయనపేర్కొన్నారు.

కొత్తగిరిపురం ప్రాంతంలో వాటర్ మెయిన్, డ్రైనేజి, రైట్లు అభివృద్ధి మొత్తంలో మంజూరు చేసామని, గుంటూరు మోహిద్దిన్ నగరవాసులు నీటికోసం బూస్టర్ ఏర్పాటుచేశామని, పని ప్రారంభం అయిందని, మొగల్రాజపురం రావి చెట్టుబావి నుంచి బూస్టరు పంపు ద్వారా నీటిసరఫరాకు ఆర్డర్ ఇచ్చామని, పటమట, గుణదల ప్రాంతాలలో కూడా మాస్టర్‌లు ఏర్పాటు కానున్నాయని శ్రీ గుడునారం వివరించాడు,

ఆరోగ్యశిబిరం

విజయవాడ, సెప్టెంబరు 28 : భారత కళాశాల జాతీయసేవాపథకం విద్యార్థుల రామనగరం ముక్కిపాడులో ఆరోగ్య పరిశీలన కేంద్రాన్ని నిర్వహించాడు. డా. పి. దుర్గాప్రసాద్ (మంగళగిరి) ఈ శిబిరనిర్వహణకు తోడ్పడ్డాడు. ప్రిన్సిపాల్ శ్రీ వై. పూర్ణచంద్రరావు ప్రారంభ సభకు అధ్యక్షత వహించాడు. ప్రోగ్రాం అధికారి కుమారి సి, కమల సాంకేతిక సహకారం అందించారు.

గిరిజనప్రాంత అధికారులకు శిక్షణ

రంపచోడవరం, సెప్టెంబరు 28 : తూర్పుగోదావరి జిల్లాలో పనిచేస్తున్న జిల్లా అధికారులకు, గిరిజనప్రాంతాలలో పనిచేస్తున్న అధికారులకు ఒకరోజుపాటు జరగనున్నదని హైదరాబాద్‌లోని గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణాలయం డైరక్టర్ శ్రీ కె. మోహనరావు ప్రారంభోత్సవంచేస్తూ యాత్రవిజ్ఞానాన్ని గిరిజనులకు చేరవేరే శిక్షణకాని చెడితేరవ్వ జాతీయజీవనస్రవంతిలో వారు కలవడం కష్టమని అన్నాడు.

రంపచోడవరం ఐ. టి. డి. ఏ ప్రాజెక్టు అధికారి శ్రీ కె. మోహనరావు మాట్లాడుతూ అన్నిశాఖల సమీకృత కృషి జరిపినరోజున ప్రయోజనం కలుగుతుందని అన్నాడు.

గిరిజనులను విజ్ఞానవంతులను చేయకపోతే పథకాలు విజయవంతం కావని అన్నాడు శ్రీ టి. విజయకుమార్.

గిరిజన సంక్షేమశాఖ డిప్యూటి డైరక్టర్ శ్రీ డి. ఆర్. రాజు, గిరిజనులకు రక్షణకల్పించే చట్టాలను గురించి డిప్యూటిడైరక్టర్ శ్రీ హెచ్.పి. గిరిజనం ఉపజీవనాళక గురించి మాట్లాడారు.

ఆలమూరులో బస్ కాంప్లెక్స్ నిర్మించాలి

మండపేట, సెప్టెంబరు 28: మండల కేంద్రమైన ఆలమూరులో మండలకార్యాలయము, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, పోలీసుస్టేషన్ కోర్టు, పాలసొసైటీ, మార్కెట్ యార్డు తదితర కార్యాలయాలు ఉండుటవలన మండల కార్యాలయం వద్ద ఉన్న ప్రాంతంలో బస్సు కాంప్లెక్స్ నిర్మించాలని కోరుతూ ఆలమూరు కమ్యూనిస్టుపార్టీ తీర్మానించింది. కొత్తూడు సెంటర్‌లో అన్ని బస్సులకు రిజర్వేషన్ స్టేజి ఏర్పాటుచేయాలని, కాలేజి, అనుపత్తి అభివృద్ధికై కమిటీ చేస్తున్న కృషిని అభినందిస్తూ ఆలమూరులో బాలికోన్నత పాఠశాల ఏర్పాటు చేయాలని జిల్లాపరిషత్ నుండి లాకు మీదుగా ఆలమూరు రోడ్డు నిర్మాణం చేయాలనికూడా తీర్మానించింది.

కార్యదర్శి శ్రీ కాంద్రేగుల సుబ్బారావు నివేదిక సమర్పించాడు. శ్రీ మిర్తి వంద్రరావు అధ్యక్షత వహించాడు. శ్రీ జె.వి.వి. సూర్యనారాయణ, శ్రీ కొరపాటి సూర్యనారాయణ ప్రభృతులు ప్రసంగించాడు. శ్రీ గంధం సత్యన్నారాయణ, శ్రీ కె. రామకృష్ణ, గుత్తుల రామకృష్ణలతో కొత్త కమిటీ ఎన్నికయింది. (వి)

'సతి' కేసులో 52 మంది అరెస్ట్

జైపూర్, సెప్టెంబరు 28 : : నికారో జిల్లా దేవరాల గ్రామంలో సెప్టెంబరు 4వ తేదీన 18 సంవత్సరాల రాజపుత్ర మహిళ రూప్ కన్వర్‌సతికి సంబంధించి పోలీసులు ఆదివారం 46మందిని అరెస్ట్ చేశారు.

సతి సందర్భంగాను మరణ మహోత్సవం సందర్భంగాను అరెస్టుచేసినవారి సంఖ్య 52కు పెరిగింది.

ఇలా ఉండగా సతిసందర్భంగా కాంతి భద్రతల పరిస్థితి గూర్చి ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్ జోషి పోలీసు ఉన్నతాధికారులతో చర్చించి సమీక్షించారు.

రూప్‌కన్వర్‌మామసమర్‌సింగ్, అయన పెద్ద అన్నగారు మంగేర్‌సింగ్‌లను అరెస్టు చేసి అక్టోబరు 9వరకు జుడిషియల్ కస్టడీకి పంపించారు.

రూప్‌కన్వర్‌మరదులిద్దరితోపాటు నలుగురుపైనున్నట్లను పిల్లలోర్డుకు పప్పగించారు

చట్టవిరుద్ధమైన సతి కార్యక్రమాల విషయంలో తన ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి శ్రీ జోషి హెచ్చరించారు.

అతివృష్టికియు.పి.లో 204 మంది మృతి

లక్నో, సెప్టెంబరు 28 : : రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోను కూడ గం 3 రోజులుగా వర్షాలు పడకపోవటంలో వాతావరణం పొడిగా ఉన్నట్లు ఇక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

అదాలుఘర్ జిల్లాలో మరో 6గురు చనిపోయినట్లు వార్తలు రావటంలో చనిపోయినవారి సంఖ్య 204 కు పెరిగింది.

. లు. అడుగుడు వ్యక్తులు, వరదనీటిలో మునిగిపోయి, ఇళ్ళుకూలిపోయి చనిపోయారని తెలిసింది.

రాష్ట్రంలో, ఇదుపీడిత, వరదలకు గురైనప్రాంతాలలో యుద్ధప్రాతిపదికపై సహాయ రక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి

ఇదే పరిస్థితుల్లో ఈ జిల్లాలో ఇంతకు ముందు 14 మంది వ్యక్తులు చనిపోయినట్లు అడామ్‌పూర్ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ పంకజ్ అగర్వాల్ చెప్పారు.

గంగ, ఘగ్రా నదులతోసహా నదులన్నీ తగ్గు ముఖం పట్టినట్లు కేంద్ర జల సంఘ ఒక ప్రకటనలో తెలిసింది.

కరువునిదికి రు. 4కోట్లు విరాళం

హైదరాబాద్, సెప్టెంబరు 28 : కోల్ ఇండియా లిమిటెడ్‌లోని 6 లక్షల మంది ఉద్యోగులు వారి ఒకరోజు వేతనం రు. 4కోట్లను కరువు సహాయ నిధికి విరాళంగా ఇచ్చినట్లు చైర్మన్ శ్రీ జి. ఎల్. టాండన్ విలేకరులకు చెప్పారు.

లారీ డీకొని బాలుని దుర్మరణం

విజయవాడ, సెప్టెంబరు 28 : ఇక్కడ సమీపంలోని పోరంకపాడు వద్ద ఆదివారం ఉదయం లారీ డీకొనగా, రోడ్డును దాటుతున్న నాలుగేళ్ళ బాలుడు కె. శివయ్య చనిపోయాడు, దర్యాప్తు జరుగుతోంది.

పాట్నాలో కాల్పులు: ఒకని మృతి

పాట్నా, సెప్టెంబరు 28 : పాటా జిల్లాలోని గారేపాన్ గ్రామంలో అల్లరిమూకలను చెదర గొట్టడానికి పోలీసులు జరిపిన కాల్పుల్లో ఒక వ్యక్తి మరణించాడు.

దుర్గాపూజ ఉత్సవాలకు సంబంధంగా చందాలు వసూలు చేస్తున్నారంటూ అదుపులోకి తీసుకున్న ఇద్దరు మిత్రులను వదిలిపెట్టాలని కోరుతూ 50 మంది యువకులు ఊరేగింపు రహదారిపై రాళ్ళు రువ్వారని పోలీసులు చెప్పారు.

రహదారిపై అడ్డంకు తొలగించేందుకు పోలీసులు రాగా వారిపైకి రాళ్లు విసరగా 5 గురు పోలీసులు గాయపడ్డారు. పరిస్థితి అదుపు తప్పుతున్న దశలో పోలీసులు 5 రౌండ్లు కాల్పులు జరుపగా పాత వ్యక్తి చనిపోయాడు.

జట్టుకు అదృష్టంతోడుకావాలి

హైదరాబాద్, సెప్టెంబరు 28 : భారత్. పాకిస్తాన్ సంయుక్త ఆధ్వర్యాన వచ్చే నెల జరగనున్నవి. రిలయన్స్ కప్ క్రికెట్ పోటీలలో తమ జట్టు చూపగల ఆట నైపుణ్యం గురించి భారత క్రికెట్ కెప్టెన్, కపిల్‌దేవ్ దృఢమైన అభిప్రాయం వ్యక్తపరిచాడు.

హైదరాబాద్ వై.ఎమ్.సి.ఏ. వారు నిర్వహించిన దారిలో "పరుగుయాత్ర"లో పాల్గొనిన అనంతరం కెప్టెన్ కపిల్‌దేవ్ విలేకర్లతో మాట్లాడుతూ రిలయన్స్ కప్ పోటీలో నిర్దిష్టంగా ఫలానా జట్టుమీరామే గెలుస్తుందని తాము చెప్పజాలమనీ. ఆట అదేతీరుకు అదృష్టం కూడా తోడయితే ఏ జట్టుగానీ గెలువ వచ్చని, పేర్కొన్నాడు. నిన్న ప్రకటించబడిన భారత క్రికెట్ జట్టు అత్యుత్తమ ఆటగాళ్ళతో కలుపుకొని అని పెర్కొన్నాడు. చాలా మంచిగా చేశారని కపిల్‌దేవ్ పేర్కొన్నాడు.

మ్యాచీలు గెల్చు కోటంలో తోడ్పడే ఈ స్థితి మరి వున్న దృష్ట్యా రెగ్ - స్పిన్నర్ శివరామకృష్ణన్‌ను ఎంపికచేశారని అన్నాడు.

ఇద్దరువికెట్ కీపర్‌లను కిరణ్ మోరే, చంద్రకాంత్ పండిట్‌లను ఎందుకు ఎంపికు చేశారని అడగ్గా ప్రమాదంలో పడకుండుకోలేదని, ఒకరు గాయపడ్డారనుకోండి, మరొక వ్యక్తి వికెట్ల దగ్గర కాపు వుండవచ్చుగదా అని కపిల్‌దేవ్ అన్నాడు.

సహకారసంఘాలు ఆర్థికంగా స్వయం సమృద్ధి కావాలి

విజయవాడ, సెప్టెంబరు 28 : సహకార సంఘాల అభివృద్ధికి సంఘం అధ్యక్షులు సంఘ సభ్యులు నిధులను పెంపొందించుటకు కృషిచేయాలని కేంద్ర సహకార బ్యాంకు రుణాలపై పూర్తిగా ఆధారపడటం మంచి సంప్రదాయం కాదని ఇక్కడ ప్రాథమిక సహకార సంఘాధ్యక్షుల పునశ్చరణ శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని సమీక్షించేందుకువచ్చిన రాష్ట్ర సహకార యూనియన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ టి. రామసుబ్బారెడ్డి పేర్కొన్నాడు.

సంఘపక్షులుచేసేదూగా ఎన్నుకోబడిన సంఘపాలకవర్గానికి తగిన అవకాశం ఇవ్వకుండా తొందరపాటుతో వెనక్కి 34 కింద అవిశ్వాస తీర్మానాన్ని అమలు పరచడం మంచికాదని అయన అభిప్రాయపడ్డాడు శిక్షణ కార్యక్రమానికి సహకరించిన కేంద్ర బ్యాంకు అధ్యక్షులు శ్రీ యెర్నేని ఉమా ప్రసాద్, బ్యాంకు మేనేజరు శ్రీ దనుమోలు గోపాలరావు, బ్యాంకునిబ్బందికి శ్రీ రెడ్డి కృతజ్ఞతలు చెప్పాడు. శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీమతి ఎ.మహాలక్ష్మి స్వాగతం పలికారు. బ్యాంకు డిప్యూటి జనరల్ మేనేజరు శ్రీ రామకోటేశ్వరరావు కూడా ప్రసంగించాడు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్.వి ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

నంబూద్రిపాడ్‌కు అంటోనీ సూటి ప్రశ్న

కొచ్చిన్, సెప్టెంబరు 28 : : రాజీవ్ ప్రభుత్వంకి వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభించాలని నిర్ణయించిన పార్టీలను కేరళలో అధికారంలోని వామపక్ష ప్రజాస్వామ్య ప్రభుత్వంనించి బహిష్కరించుటకు మీ పార్టీ సిద్ధంగా వుందా అని సి.పి.ఐ. (ఎమ్) ప్రధాన కార్యదర్శి శ్రీ నంబూద్రిపాడ్‌ను కేరళ పి. సి. సి. (బ) అధ్యక్షుడు శ్రీ ఎ.కె. ఆంటోనీ ప్రశ్నించాడు.

మూడు పార్టీలు బి.జె.పి, సహకారంతో, రాజీవ్ ప్రభుత్వంకి వ్యతిరేకంగా ఆందోళనకు నిర్ణయించాయి గనుక మార్క్సిస్టుపార్టీ కేరళలో ఒక వైఖరి ఆఖిలభారత స్థాయిలో వేరొక వైఖరి అనుసరిస్తుందా అనేవిషయం శ్రీ నంబూద్రిపాడ్ స్పష్టం చేయాలని శ్రీ ఆంటోనీ కోరాడు.

కిరణ్‌రాయ్ మృతి

గాంగ్‌టక్, సెప్టెంబరు 28 సిక్కిం ముఖ్యమంత్రిబంధువు శ్రీ కిరణ్‌రాయ్ అనే వ్యక్తి నిన్నఇక్కడికి దగ్గరలో ఒక కారుప్రమాదంలోమృతిచెందాడు. ఆయన కారు ఒకవైపునికట్టుకుఒకప్రయివేటు కారుకు మధ్యఇరుక్కున్నా నల్లు లంకాని.

ప్రధానికి జనాభా గడియారం బహూకృతికి నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 : ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి "జనాభా గడియారం" క్యాలెండర్‌ను బహూకరించుటకు సమితి జనాభా కార్యకలాపాల నిధి యు. ఎన్. ఎఫ్. పి. ఏ. నిర్ణయించింది.

ప్రపంచ జనాభా క్రమక్రమంగా 1987లో 500కోట్ల స్థాయికి పురోగమించనున్నదని యూనిసెఫ్ గ్రాఫ్ రీతిలో వ్యక్తం చేయగలదు.

గురువారంనాడు ప్రధానికి బహూకరించబడే ఆ గడియారం ప్రతి 60 సెకనులకు జనాభాలో వచ్చే మార్పులనుచూపించగలదని యు.ఎన్.ఎఫ్ పి. ఏ. ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు డాక్టర్ శ్రీమతి నఫీస్ సాదిక్ విలేఖర్లకు తెల్పారు.

భారత్ స్వయంగా సూపర్ కంప్యూటర్ నిర్మాణం

బెంగుళూరు, సెప్టెంబరు 28 : : ప్రధాని శ్రీరాజీవ్‌గాంధీ అమోదించిన ప్రకారం, మూడేళ్ళలో భారతదేశం స్వయంగా సూపర్ కంప్యూటర్‌ను నిర్మిస్తుంది.

సూపర్ కంప్యూటర్ ద్వారా దేశంలోజరిగే వివిధరకాల అభివృద్ధి కార్యక్రమాలు తెలుసుకుంటుకు వీలౌతుంది.

బంగ్లాదేశ్‌లో బస్సులఢీ. 27 మంది మృతి

ఢాకా, సెప్టెంబరు 28 : బంగ్లాదేశ్ రాజధానికి తూర్పుగా 60 కిలోమీటర్ల దూరంలోని సిరాజింగంవద్ద రెండు ప్రయాణీకుల బస్సులు ఢీకొన్న సంఘటనలో 27 మంది చనిపోగా 50 మందికి గాయాలు తగిలాయి.

గాయపడిన వారిలో పదిమంది పరిస్థితి విషమంగా ఉంది.

ఈ రెండు బస్సుల్లోను 150మందికి పైగా ప్రయాణం చేస్తున్నారని ఆ బస్సులు ఢీకొన్న సమయంలో 60 కిలోమీటర్ల వేగంతో వెళుతున్నాయని సమాచారం అందింది.

ప్రత్యక్షసాక్షుల కథనం ప్రకారం చాలామంది మృతదేహాలు గుర్తుపట్టడానికి కూడా వీలులేకుండా ఉన్నాయన్నారు.

రైతులకు మినీ కిట్‌లు

బంగారెడ్డిగూడెం, సెప్టెంబరు 27 : స్థానిక బంగారెడ్డిగూడెం మండలం కూడా కరువు ప్రాంతాలలో ఒకటైన కారణమున సన్నకారు, చిన్నకారు రైతులకు 60 మిని కిట్లు పేపరెనగ (30 కేజీలు) మరియు 400 మినుములు మినికిట్లు సిద్ధంగా యున్నవని స్థానిక యం. డి. ఓ. తెలిపాడు. చెరువులు క్రింద సాగుకాని సన్నకారు, చిన్నకారు రైతులకు ఈ విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని, ఇంకా మ్యూడీ పై మరికొన్ని విత్తనాలు రావలసి ఉన్నవని అన్నాడు.

హాస్టల్ విద్యార్థుల సదస్సు

తణుకు, సెప్టెంబరు 28: హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను కాలేజీ విద్యార్థులకు రు. 150 నుంచి రు. 250 కు, హైస్కూల్‌విద్యార్థులకు రు. 100నుంచి రు. 200కు పెంచాలని దరఖాస్తుచేసిన అర్హతగల్గిన అందరికి సంక్షేమ హాస్టళ్ళలో సీట్లు ఇవ్వాలని, అద్దె భవనాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులకు ఇబ్బందిగావున్నచోట్ల స్వంత భవనాలు నిర్మించాలని, సంక్షేమ హాస్టళ్ళకు కిలో రెండు రూపాయల చొప్పున సరఫరా చేయాలని వి. గో. జిల్లా హాస్టల్ విద్యార్థుల సదస్సు డిమాండ్ చేసింది. వి.గో. జిల్లా ఎ. ఐ. ఎస్. ఎఫ్. ఆధ్వర్యంలో 25న స్థానిక రాజేంద్ర భవన్‌లో జరిగిన ఈ సదస్సుకు జిల్లా నలుమూలల నుండి మూడు వందలమంది హాస్టలు విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సదస్సులో జిల్లా ఎ.ఐ.ఎస్.ఎఫ్. అధ్యక్షులు శ్రీ సి హెచ్. రంగారావు, శ్రీ నగేష్, శ్రీ విజయరావు, వరంక్ష్మి ఆధ్యక్షవర్గంగా వ్యవహరించారు. శ్రీ రంగారావు మాట్లాడుతూ, వి.గో.జిల్లాలో హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరిస్తూ సదస్సు ప్రాముఖ్యత గురించి చెప్పాడు.

ఎ.ఐ.ఎస్.ఎఫ్. రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీ ఆర్. రవీంద్రనాథ్ సదస్సును ప్రారంభిస్తూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్న హాస్టల్ విద్యార్థులు ఐక్య పోరాటానికి సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చాడు.

ఎ.ఐ.ఎస్.ఎఫ్. రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు శ్రీ డి. సోమసుందర్ ప్రసంగిస్తూ గతంలో దఫదఫాలుగా జరిగిన హాస్టల్ విద్యార్థుల పోరాటాలను వివరించాడు.

ఇంకా జిల్లాలోని వివిధ హాస్టల్స్ నుండి వచ్చిన విద్యార్థులు ప్రసంగించారు. శ్రీ వీ మారావు (నిడదవోలు), వరలక్ష్మి (తణుకు), విజయరావు (పెనుకు), రమేష్ (చింతలపూడి), జిల్లా కార్యదర్శి శ్రీ బి. బుచ్చిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ నగేష్ ప్రసంగించారు. (వి)

అమలాపురం రోటరీ సమావేశం

అమలాపురం సెప్టెంబరు 28: స్థానిక రోటరీ క్లబ్బు సమావేశంక్లబ్బు అధ్యక్షులు శ్రీ వి.డి.వి.) రామచంద్రుడు అధ్యక్షత జరిగింది.

ముఖ్యఅతిథిగా శ్రీ ఆర్.లక్ష్మీనారాయణరావు విచ్చేశారు. టి.ఎస్.ఎస్. దాగోపు రంగారెడ్డిగారైన శ్రీ జె.వి.వి. రామయ్య ఛాయాచిత్రార్థం ప్రతి ఏటాఇస్తున్న విద్యార్థులకు మెరిట్ అవార్డులను బహూకరించారు. క్లబ్బు కార్యదర్శి శ్రీ బి ఎల్. ఎస్. వి. కుమార్ వందన సమర్పణ చేశారు.

లక్కీడిప్ డా॥ బి. శ్యామలరావుకు లభించింది. (క)

జంగారెడ్డిగూడెం తె.దే. టికెట్ ఎవరికి

జంగారెడ్డిగూడెం, సెప్టెంబరు 28 : జంగారెడ్డిగూడెం మండలంలో తెలుగుదేశం అభ్యర్థి అయిన శ్రీ మహంకాళి దాసుగారి ఆకస్మిక మరణము వలన ఏర్పడిన మండలాధ్యక్ష పదవికొరకు జరుగనున్న ఉపఎన్నికలలో తెలుగుదేశం టికెట్టు ఎవరికి?

స్థానికంగా జంగారెడ్డిగూడెం మండల పార్టీ తెలుగుదేశం అధ్యక్షుడిగా కృషి చేసిన గ్రామసర్పంచ్ అయిన శ్రీ కాకర్ల నరసింహమూర్తికి టికెట్ ఇవ్వాలని కొందరు, అదేకాక పార్టీ గెలుపు కావాలంటే సానుభూతి పవనాలు వీచాలంటే స్వర్గీయ శ్రీ మహంకాళి దాసుగారి ధర్మపత్ని తెలుగుదేశం కరపున టికెట్ ఇవ్వాలని శ్రీమతి మహంకాళి అనసూయదాసు విద్యావంతురాలని, యోగ్యురాలని కూడా పైన్యా వర్గానికి చెందిన కొందరు అమెకు తెలుగుదేశం టికెట్ ఇవ్వాలని కోరుచున్నారు. ఇది ఇలా యుండగా తెలుగుదేశం పార్టీజిల్లా ఉపాధ్యక్షుడిగా యుండి పార్టీకి ఎంతో సేవచేసి, ఆదినుండి పార్టీనే అంటిపెట్టుకుని యున్న విద్యావంతుడు, శ్రీ మందువా లక్ష్మణరావుకు టికెట్ ఇవ్వాలని కొంతమంది కార్యకర్తలు గట్టిగా కోరుచున్నారు. ఆదినుండి పనిచేస్తూ, మొదటినుండి ఇప్పటివరకు మూడు తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలకు పోలవరం తాలూకాలో పనిచేసిన కార్యకర్తకు నాకు సీటు కావాలి అంటున్నాడు శ్రీ వడింపల్లి సత్యనారాయణరాజు.

మొదటినుండి పార్టీలోవుండి సహకరించిన కార్యకర్తకు శ్రీ బందారు కృష్ణకాపుకులానికి చెందిన వాడగుటచే శ్రీ కాకర్లనరసింహమూర్తి శ్రీమందువా లక్ష్మణరావు కమ్మకులమునకు చెందిన వారగుటచే వారికికాక బందారు కృష్ణకు ఇవ్వడం జరుగు మండని కొంతమంది కార్యకర్తలు ఆశిస్తున్నారు. కాసేపటివరకు తెలుగుదేశం టికెట్టు ఎవరిని వరిస్తుందో తెలియడంలేదు.

రాజమండ్రి సబ్‌కలెక్టర్ కార్యాలయ భవనాలు

రాజమండ్రి సెప్టెంబరు 28: : శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం సమీపంలో కొత్తగానిర్మించిన సబ్ కలెక్టర్ కార్యాలయ నూతన భవనాలను ఆగస్టు 30వతేదీన జిల్లాకలెక్టర్ శ్రీ ఎం.వి. పి. చంద్రశేఖర్ కొత్త ప్రారంభోత్సవము చేస్తారు.

ఈ నూతన భవనాలను గత నెలలో ముఖ్యమంత్రి శ్రీ రామారావు ప్రారంభించవలసి ఉంది.

రైళ్ళలో చీట్లపేక ఆటలు అరికట్టాలి

రేపల్లె, సెప్టెంబరు 28 : : రేపల్లె, గుంటూరు, తెనాలి, విజయవాడల మధ్య నడుపు తిరుగుచు, పొడుంక్రాం రైలు బండ్లు ఉద్యోగులకు, వాహనదారులకు పేకాటలకు నిలయాలైనాయి. సామాన్య ప్రయాణీకులకు ఇబ్బందికరంగా మారుతూనే రోగులను సామాన్యులను ఆత్రమణలలో అనధికార రిజర్వేషన్‌లు చేసి, ప్రయాణీకులను ఇబ్బందులపాలు చేస్తున్నారు. మరొకవైపు విద్యార్థులు రిజర్వేషన్‌లు, పేకాటదారుల మధ్యన దాడుల శేకలు, అమ్మకం దాడులలో ఈ మార్గంలో ప్రయాణీకులకు రక్షణ లేకున్నది. దీనిని అరికట్టు నాధుడు రైల్వేలో లేరా అని ప్రజలు నిస్తుపోతున్నారు. (క)

వెలగలేరులో పామాయిలు కొరత

మార్టేడు, సెప్టెంబరు 28: ఇటీవల పెనుమంట్ర సమితిలోని వెంగలేరు గ్రామంలో చాకడిపోయ్యారాపామ్‌ఆయిల్ సరఫరా అగుటలేదు. ప్రక్కగ్రామాలు నెగ్గిపూడి మార్టేడులో ప్రతి ఒకకార్డుకు ఒక లీటరు చొప్పున పామ్‌ఆయిల్ ఇస్తున్నారు. వినియోగదార్లు వెంగలేరు చాకడిపో డీలరును ప్రశ్నించగా, రాసుబట్టు కట్టేగా సప్లయి చేయుటలేదని చెబుతున్నాడు. మూడు అధికారులకు అమ్ముతున్నందున సివిల్ సప్లయి అధికార్లు వెంటనేవెంగలేరు చాకడిపోతుకూడపామ్ ఆయిల్ సప్లయిచేసి పేదవారిని ఆదుకోవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. (క)

అగ్నిబాధితులకు శాశ్వత గృహాలు

జంగారెడ్డిగూడెం, సెప్టెంబరు 28 : గత జూన్ మాసములో హఠాత్తుగా రమ్యింట్లు అగ్నికి ఆహుతి అయి సర్వస్వము కోల్పోయిన స్థానిక హరిజన వాడలోని వారికి ఉన్న సొంతస్థలములో శాశ్వతగృహములు మరికొందరికి దేవుని మాన్యములో మొత్తము సుమారు 170 మందికి శాశ్వత గృహాలు రాష్ట్ర ప్రభుత్వము కట్టించి ఇస్తుందని స్థానిక యం.డి.ఓ. తెలిపాడు. ఇవి పక్కా గృహాలు అని కూడా చెప్పాడు.

భూసేకరణ ప్రకటన సవరణ

తేది 29-5-1987 ఆంధ్రపత్రిక 7వ పేజీలో ప్రకటించిన జి.ఓ.ఆర్.టి. 529 ఆహార మరియు వ్యవసాయ (వ్య.4)శాఖ, తేది 31-3-87పరిస్సు గలిగిన కైకలూరు మండలం, అటపాక గ్రామమునకు సంబంధించి ఇచ్చాలలో 2వ కాలంలో చూపబడిన సర్వే నెంబరు 30/2ఎ(భాగం)అని ప్రచురింపబడినది దానిని సర్వే నెం "130/2బి" భాగం అని సవరించి చదువుకొనగలరు.

పల్లూరు గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

గుంటూరుజిల్లా, కాకుమాను మండలంలోని పల్లూరు గ్రామ పంచాయతీకి 1987-88 సం॥నకు కావలసిన ఏ. డబ్ల్యు. యస్. స్కీము లారీకు స్పేరు పార్టులు సప్లై చేయుటకుగాను తి. 8-10-87వ తేదీ సా॥ 3-00 లకు ఈ గ్రామ పంచాయతీ కార్యాలయములో ఈ పంచాయతీ వర్సందిగారిచే సీల్డు టెండర్లు స్వీకరింపబడును. స్వీకరింపబడిన టెండర్లు అదేరోజు సా॥3-30లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరవబడును. మిగతా వివరములు ఈ కార్యాలయమునుండి పొందవచ్చును.

చెల్లింపవలసిన ధరావతు రు.50/-లు

యం. వెంకటేశ్వరరెడ్డి,
సర్పంచ్.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

No. 21/87, dt. 21-9-87

ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు తేది 28-10-1987 సా 3-00 గంటల వరకు డివిజనల్ కన్‌స్ట్రక్షన్, నెం. 18 మిల్లర్స్ రోడ్, బెంగుళూరు-560 046 వారిచే సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సా. 3-30 గంటలకు తెరవబడును. మరిన్ని వివరములు టెండరు పారముల

అమెరికా ప్రతీకారచర్య

ఇరాన్ నాయకుడు అయతొల్లా ఖొమెయినీ మాటలు చాలా వాడిగా ఉంటాయి కాని ఆయన చేతలలో ఎంతో కొంత నిదానం చూపిస్తూ ఉంటారన్న పేరు తెచ్చుకున్నారు. [ఈ నిదానం ఇరాక్ విషయంలో కనపడదు. ఇస్లామ్ అభిమానులలో అగ్రగణ్యులయిన ఇరాన్ పాలకుడు తమతోటి మహమ్మదీయ దేశమయిన ఇరాక్‌తో భయంకరమయిన యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు.] అందుచేతనే ఇటీవలే, సుమారు రెండు నెలలకింద, అమెరికా సంయుక్త రాష్ట్రాల టాంకరు ఒకటి నీటిలో ఉంచే బాంబు లేదా మయిన్ దెబ్బకి గురి అయింది. పర్షియా సింధుశాఖ ప్రాంతంలో ఈ మయిన్‌లు పుష్కలంగా ప్రయోగించ బడుతున్నాయిట. వీటిని ఇరాక్‌లో, ఇతర ప్రాంతాలు కొన్ని చోట్లలో, ఒక కుటీర పరిశ్రమకింద తయారు చేస్తున్నారని కొన్ని పత్రికలు తెలుపుతున్నాయి. సింధుశాఖ దగ్గిర తిరిగే అన్ని రకాల నౌకలకి ఇవి చాలా అపాయకరంగా ఉంటున్నాయిట. అమెరికా సంయుక్తరాష్ట్రాల నౌకాదళం వారికి ఈ నీటిపేలుడు సాధనాలు అయోమయం కలిగిస్తున్నాయిట. ఎందుకంటే, అ.సం.రా. నౌకలు బాగా "అభివృద్ధి చెందిన" ఆయుధాలతో యుద్ధం చేసేందుకే సిద్ధంగా ఉంటాయిట కాని ఇటువంటి "నాటురకం" ఆయుధాలని తట్టుకోలేక పోతున్నాయిట.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972

అప్పుడు తమ టాంకర్ మయిన్ దెబ్బకి గురి అయినందుకు అ.సం.రా.వారు ఒక హెలికాప్టర్‌తో ఒక ఇరాన్‌నౌక మీద దాడి జరిపించారుట. ఇంత ఆలస్యంగా ప్రతీకార చర్య తీసుకున్నప్పటికీ అ.సం.రా. ప్రతిష్ఠ దెబ్బతిన్నదని బాధపడే వారికి ఎంతో కొంత సంతోషం కలుగవచ్చునని వ్యాఖ్యాతలు అంటున్నారు. ఇరాన్ ప్రతినిధులు సహజంగానే హెలికాప్టర్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఆ దేశం విదేశాంగమంత్రి శ్రీ రాఫ్‌సంజానీ ఎలాగయినా పగ తీర్చుకోగలమని అంటున్నారు. అయితే, ఐ.రా.స. ప్రధాన కార్యదర్శి శ్రీ కుయెల్లార్‌తో తాము కొంత కాలంబాటు కాల్పులు విరమించగలమని ఇరాక్ తెలియచేసింది. ఈ ప్రతిపాదన ఫలితంగా ఇరాన్‌కి అయుధాలు సరఫరా కారాదనే ఆంక్ష విధించబడే అవకాశాలు తగ్గవచ్చు. ఏది ఏమయినప్పటికీ అయతొల్లా ఖొమెయినీ వంటి వారు నాయకులుగా ఉన్నంతకాలం ఇరాన్ పరిస్థితి చక్కబడదని మాత్రం అనుకోవచ్చు.

మళ్ళీ మొదలు

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ జె. బి. పట్నాయక్ పట్ల ఆయన పార్టీలో వ్యతిరేకత మళ్ళీ తీవ్రతరం అవుతున్నట్లు తోస్తుంది. కాంగ్రెసు(ఐ) అసమ్మతి వర్గీయుల ప్రతినిధివర్గం ఒకటి ఇటీవల ఢిల్లీ వెళ్ళి, దుర్భిక్షానికి గురియైన రాష్ట్రప్రజల కష్టనష్టాలను నివారించటంలో పట్నాయక్ ప్రభుత్వం వైఫల్యాన్ని కేంద్రనాయకులకు వివరించింది. ఒరిస్సాలో సంభవించినట్లు చెప్పబడుతున్న ఆకలి చావులకు సంబంధించిన వీడియో కేసెట్లను, పరిస్థితిని వివరిస్తూ అధికారులు ప్రభుత్వానికి ముందుగా పంపిన హెచ్చరికల నకళ్లను ప్రతినిధివర్గం కేంద్ర నాయకులకు అందజేస్తిందట. దుర్భిక్ష పీడితులకు సత్వరం సహాయం లభింపజేసేందుకుగాను దుర్భిక్ష సహాయక సంఘాలుగా వ్యవహరించవలసిందని ఎ. ఐ. సి. సి. (ఐ) ఇటీవల పి. సి. సి. (ఐ)లను ఆదేశించటమే కాక, జిల్లా కాంగ్రెసు సంఘాలనుసైతం సహాయకసంఘాలుగా మార్చవలసిందని సూచించినప్పటికీ శ్రీపట్నాయక్ ఈసంఘాలతోసహకరించటానికి నిరాకరించారట. శ్రీ పట్నాయక్‌ని అధికారంలో కొనసాగనిస్తే కాంగ్రెసు(ఐ) పార్టీ ప్రజలకు పూర్తిగా దూరం అయిపోతుందని అసమ్మతివర్గం కేంద్రనాయకులకు హెచ్చరిక చేస్తూ, ప్రస్తుత దుర్భిక్ష పరిస్థితి ప్రారంభం కాకమునుపే రాష్ట్రంలో అన్ని ఉప ఎన్నికలలోనూ కాంగ్రెసు (ఐ) ఓడిపోయిన విషయం గుర్తుచేసింది.

శ్రీ పట్నాయక్ యుక్తిపరుడైన రాజకీయవాది. అదృష్టం కూడా ఆయనకు కలసి వచ్చిందని రాజకీయ వ్యాఖ్యాతలు అంటూ ఉంటారు. కనుకనే ఎన్నిరకాల ఆరోపణలు వచ్చినా, పార్టీ అధిష్ఠానవర్గానికి తనపై ఎన్నిఫిర్యాదులు వెళ్ళినా వాటినన్నిటినీ తట్టుకుని ఆయన ఇంకా ముఖ్యమంత్రిగా కొనసాగగలుగుతున్నారు. ఒక దశలో ఆయన పదవీచ్యుతి పొందటం దాదాపు ఖాయమనీ అంతా అనుకున్నారు. ఇంతలో ఫెయిర్‌ఫాక్స్, బోఫోర్స్ కుంభకోణాలు బయటపడి, శ్రీ పట్నాయక్‌కి ఒక రకంగా ప్రాణం పోశాయని అనిపిస్తుంది. పార్టీ అధిష్ఠానవర్గం ఈ కుంభకోణాలతో సతమతమవుతూండటం వల్ల శ్రీ పట్నాయక్ సంగతి పట్టించుకోలేదు. ఇప్పుడు కాస్త విశ్రాంతి లభించినందువల్ల ఆరోపణలను పరిశీలించి శ్రీ పట్నాయక్‌కు ఉద్వాసం చెప్పవచ్చునని అంటున్నారు. పార్టీ అసమ్మతి వర్గీయుల ఆరోపణల సంగతి ఎలా ఉన్నా శ్రీ పట్నాయక్ ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, విలాసమయ జీవనం అనన్యమైన ప్రచారం పొందాయంటే అతిశయోక్తికాదు.

వార్తా సంస్థలు

పూర్వం రాజులు వార్తాహరులపనితనమిచ్చి వారి ద్వారావిదేశాలలోని వార్తలను తెలుసుకొనేవారు. ఆ వార్తలు రాజుల వరకేపరిమితమయ్యేవి. కాలక్రమంలో ఎన్నో మార్పులు జరిగి మానవులు సాంకేతికంగా అభివృద్ధిని సాధించారు. ముద్రణాయంత్రం అమలులోకి వచ్చాక ప్రజలకు వార్తలనువెనువెంటనే అందజేయడానికి పత్రికలను వెలువరించ సాగారు. అప్పటి నుంచి వార్తాపత్రికలు ఎంతో ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నాయి. నేడు ప్రతి దేశ రాజకీయ, ఆర్థిక రంగాల అభివృద్ధికి పత్రికలు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ తోడ్పడుతున్నాయి.

వార్తా పత్రికలు వార్తలను విలేకరుల ద్వారా సేకరిస్తాయి. ప్రపంచం నలుమూలల నుంచి వార్తలను సేకరించాల్సిన అవసరం వార్తా పత్రికలకు ఎంతైనా ఉంది. అన్ని ప్రాంతాల్లోనూ విలేఖరులను నియమించడం వార్తా పత్రికలకు అసాధ్యమైన పని. ఆర్థికముగా ఎన్నో సమస్యలు ఎదురవుతాయి కూడా. ఇలాంటి పరిస్థితుల్లో "వార్తా సంస్థలు" ఆవిర్భవించాయి.

ప్రపంచ నలుమూలల నుంచి తమ విలేఖరుల ద్వారా సేకరించిన వార్తా సమాచారాన్ని అతి తక్కువ కాలంలో టెలిప్రింటర్ల ద్వారా వార్తా పత్రికలకు వార్తలను అందజేస్తుంటాయి వార్తా సంస్థలు. వార్తా పత్రికలు ఈ వార్తా సంస్థలకు చందాదారులుగా ఉంటాయి.

అన్ని దేశాల్లోనూ వార్తా సంస్థలు ఉన్నాయి. ఈ వార్తా సంస్థలు చాలా దేశాల్లో ప్రత్యేక ప్రతిపత్తిని కలిగి ఉన్నాయి. 50 దేశాల్లోని వార్తా సంస్థలు ప్రభుత్వ ఆధిపత్యంలో పనిచేస్తున్నాయి. రష్యాలోని టాస్ వార్తా సంస్థను ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. వార్తా సంస్థలు అయా దేశాలలోని రాజకీయ పరిస్థితులను ప్రభావితం చేస్తుంటాయి. ప్రపంచంలో ప్రముఖమైన వార్తా సంస్థలుగా క్రింది వార్తా సంస్థలను పేర్కొనవచ్చు. అవి- బ్రిటన్‌లోని "రాయిటర్స్", అమెరికాలోని "అసోషియేటెడ్ ప్రెస్ అఫ్ అమెరికా" (ఎ.పి.ఎ). "యునైటెడ్ ప్రెస్ అఫ్ ఇంటర్నేషనల్" (యు.పి.ఐ), ఫ్రాన్స్‌లోని "ఏజెన్సీ ఫ్రాన్స్ ప్రెస్సీ" (ఎ. ఎఫ్.పి), ఇండియాలోని "ప్రెస్ ట్రస్ట్ అఫ్ ఇండియా" (పి.టి.ఐ).

భారతదేశంలో మొట్ట మొదట "అసోషియేటెడ్ ప్రెస్ అఫ్ ఇండియా" అనే వార్తా సంస్థ ఉండేది. ఈ సంస్థ బ్రిటన్‌లోని రాయిటర్స్ ఆధ్వర్యంలో పని చేస్తూ ఉండేది. స్వాతంత్ర్యానంతరం, 1948లో అసోషియేటెడ్ ప్రెస్ అఫ్ ఇండియా (ఎ. పి. ఐ) భారతీయుల ఆధిపత్యం లోకి వచ్చి "ప్రెస్ ట్రస్ట్ అఫ్ ఇండియా" (పి. టి. ఐ.)గా అవతరించింది.

కొన్ని సంవత్సరాలపాటు ఈ పి.టి.ఐ. వార్తాసంస్థ ఏకఛత్రాధిపత్యంగా కొనసాగింది. దీనితో పాటు ఉండే "యునైటెడ్ ప్రెస్ అఫ్ ఇండియా" (యు.పి.ఐ.) పి.టి.ఐ. తో పోటీపడలేక 1958లో మూతపడబడింది. పి.టి.ఐ. వార్తాసంస్థ ఒక్కటే మూడు సంవత్సరాలపాటు వార్తలను అందించింది. ఆ తర్వాత 1961లో "యునైటెడ్ న్యూస్ అఫ్ ఇండియా" (యు. ఎన్.ఐ.) స్థాపించబడింది. ఈ వార్తా సంస్థలు ఇంగ్లీషులోనే వార్తలను అందజేస్తాయి. ప్రాంతీయవార్తా పత్రికలు వీటిని తమభాషలోకి అనువదించుకుంటాయి.

ఇంగ్లీషులోనే కాకుండా భారతీయ భాషల్లో కూడా వార్తా సంస్థలు ప్రారంభించబడ్డాయి. 1948లో "హిందూస్తాన్ సమాచార్" 1966లో "సమాచార్ భారతి" అనే వార్తా సంస్థలు ప్రారంభమయ్యాయి.

1976ఎమర్జెన్సీ కాలంలో సైనాలుగు వార్తా సంస్థలు "సమాచార్" అనేవార్తా సంస్థగా రూపొందించబడి, ఎమర్జెన్సీ తర్వాత విడిపోయాయి. ఈ వార్తా సంస్థల్లో పి.టి.ఐ.మరియు యు.ఎన్.ఐ. భారతదేశంలో ప్రముఖ వార్తా సంస్థలుగా రాణించాయి. మన దేశంలోని పి.టి.ఐ. మరియు యు.ఎన్.ఐ. వార్తా సంస్థలు విదేశాల్లోని వార్తా సంస్థల్తో సంబంధ బాంధవ్యాలనుకలిగిఉన్నాయి. ఇవి వార్తలను పరస్పరం ఇచ్చి పుచ్చుకుంటాయి.

పి.టి.ఐ. మరియు యు.ఎన్.ఐ. వార్తలను వార్తాపత్రికలే కాకుండా రేడియో, టెలివిజన్‌లు కూడా ఉపయోగించుకుంటాయి. ప్రముఖ కార్యాలయాలు కూడా ఈ వార్తా సంస్థలకు చందాదారులుగా ఉన్నాయి.

మన దేశంలోని ప్రముఖ వార్తా పత్రికలు యాజమాన్యం స్వదేశ వార్తా సంస్థలకు పక్షులుగా వ్యవహరిస్తూ వార్తా సంస్థలను నిర్వహిస్తుంటాడు. మన దేశంలోని వార్తా సంస్థలు స్వతంత్ర ప్రతిపత్తిని కలిగి ఉన్నాయి నేడు వార్తా సంస్థలు కొన్ని వేల మైళ్ళ దూరంలో ఉండే విదేశీ వార్తలను సైతం ఉపగ్రహం ద్వారా కొద్ది విముషాల్లోనే అందుకుంటున్నాయి.

— ఆర్. ఎం. సంతోషం



బంగారం

ఆర్యా, ప్రస్తుతకాలంలో భూమిమీద ప్రజలలో విపరీతంఅయినమార్పు వచ్చింది. మనుగడకే బలికడ లేకుండా పోయింది. కలియుగ ప్రభావం మానవ మేధస్సు ఏనాడో ప్రవేశించిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. అందుకు ఈనాడు భూమిమీద ఉత్తరార్ధంలోనైనా పశ్చిమార్ధంలోనైనా హింస అనేది ఎక్కువ అయిపోయింది. నార్త్‌పోల్‌లో అయినా, సౌత్‌పోల్‌లోనైనా జీవరాశి లేక (మనుషుల జననం) పోయినా, ఈనాటి ఈ విపరీతపు ఆలోచన దోరణిగం మానవుని వంశ అటువైపు కూడా నాశనం అవ్వకపోదు. మనిషిని మనిషే రక్షించే పరిస్థితి లేకపోతే, విశాధారంగా విశ్వంలో తిరుగుతున్న ఈ భూమి సర్వనాశనం అయిపోతుం దనడంలో ఆశ్చర్యంలేదు.

అయినా ఈ భూమిమీద 90శాతం నాశనం అనేది జరిగిపోయి వుంది. కానీ ఈ నాశనం అనేదానికి అభివృద్ధి అనే పేరు ఆపాదింది. జీవరాశి మనుగడ సాగిస్తుంది. ఈ భూమి ఒకప్పుడు బంగారువందు అయితే అది యిప్పుడు మేడిపండులావుందనడంలో ఏమాత్రం సందేహంలేదు.

అందుకు ప్రతివ్యక్తి మానసికంగా ప్రాక్టికల్ విలువర్స్ అవ్వాలి. అది ఒక్కటే ఈ భూమిమీద మానవ జీవితానికి మార్గం అయివుంది.

కె. ఎస్. రామాంజనేయులు ("విష్ణురామ్") 43/2 ఆర్.టి.ఎల్.ఐ.జి. విజయనగర్ కాలనీ, హైదరాబాద్-500457.

రాష్ట్ర కాంగ్రెసు(ఐ)లో మార్పులు?

ఆర్యా, రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుని నియామకంలో మార్పులు చేసే అవకాశం లేనట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి.

కాని పి.సి.సి. (ఐ) కమిటీలో మరికొందరిని చేర్చుకొని,కొన్ని మార్పులు చేయివచ్చునని తెలుస్తున్నది.

ఈ మార్పులలో పార్టీ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు అన్ని ప్రాంతాలకు,-మహిళలకు సరియైన ప్రాతినిధ్యం కల్పించాలి.

యిప్పుడున్న ముగ్గురు ప్రధానకార్యదర్శిపదవుల్లోతెలంగాణా,కోస్తా,ఆంధ్రరాయలసీమ ప్రాంతాలకు ఒక్కొక్కరి చొప్పున, సంయుక్త కార్యదర్శి పదవిని మహిళలకు, రెండు ఉపాధ్యక్ష పదవుల్లో, ఒకటి ఆంధ్రప్రాంతానికి, వేరొకటి తెలంగాణాకు యివ్వాలి.

యింకా ప్రస్తుత కార్యదర్శిగా వున్న శ్రీ మండలి వెంకటకృష్ణారావును ఉపాధ్యక్షునిగాను, శ్రీమతి మణెమ్మ అంజయ్యను రెండవ ఉపాధ్యక్షురాలిగాను, ప్రధాన కార్యదర్శులుగా శ్రీ వి. హనుమంతరావు, శ్రీ డి. సమరసింహారెడ్డి, శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణగార్లకు, సంయుక్త కార్యదర్శిగా శ్రీమతి జమున రమణారావును, నియమించడం సమంజసము.

పార్టీ కోశాధికారిగా ప్రస్తుతమున్న శ్రీ రాయపాటి సాంబశివరావును కొనసాగించాలి.

సూరవరాజు కోటేశ్వరరావు, 10-15-67 కోటకొమ్మలలేఔట్ తిరుపతి.

చట్టం మీ చుట్టమా?

ఆర్యా, తెలుగుదేశం ప్రభుత్వం తన రాజకీయ ప్రత్యర్థులపై పోలీసులను ఉసిగొల్పుల ద్వారా వేధింపు చర్యలకు పూనుకోవడం కోదనీయం.

మన పోలీసులు తెలుగుదేశం నాయకులు ఆడమన్నట్లల్లా ఆడటం, ముఖ్యమంత్రి కుటీరాలకు,అయిన అస్తులకు కాపలా కాయడం తప్పనిసరి పనిగా పనిలేదు.

ముఖ్యమంత్రి అల్లుడు చంద్రబాబు నాయుడు అక్రమాలను సాక్ష్యాధారాలతో సహా బయట పెట్టిన కాంగ్రెసు నాయకుడు రాజశేఖరరెడ్డిని హతమార్చాలని తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నించడం సహించరానిది.

తనపై హత్యా ప్రయత్నం జరిగిందని డా॥ రాజశేఖరరెడ్డి మొత్తుకుంటున్నా వినకుండా పోలీసులు తిరిగి ఆయనపైనే హత్యానేరం మోపి అర్ధరాత్రి అరెస్టు చేయడం అన్యాయం. విశాఖపాట్నం నింకడగా కోర్టులో శేంతాయి. కాని తెలుగుదేశం హయాంలో పోలీసులకు మితిమీరి బాధ్యతా రహితముగా ప్రవర్తించడం కోదనీయం. తెలుగుదేశం నాయకులు ఎన్ని నేరాల్లో ఇరుక్కున్నా పోలీసులు అరెస్టు చేయడంలేదు. అదే కాంగ్రెసు నాయకులైతే తప్పుడు కేసులు బనాయించి అరెస్టులకు సిద్ధపడటం కోదనీయం.

అనేక నేరాల్లో ప్రధాన ముద్దాయి అయిన కోదెల శివప్రసాద్‌నుగాని, హైదరాబాద్‌లో బాంబులువేస్తూ పట్టుబడ్డ శివారెడ్డినిగాని పోలీసులు ఎందుకు అరెస్టు చేయలేదో డి.జి.పి. చెప్పగలరా? తెలుగుదేశం నాయకులకు కొరకరాని కొయ్యల్లా తయారైన కొందరు కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ.లు వంగవీటి, జనార్ధనరెడ్డి, ప్రతాపరెడ్డి, రాజశేఖరరెడ్డిలను హత్య చేయడానికి పథకం రూపొందించడం నిజమా?

వి. అప్పారావు, దేవాలయం వీధి, అనపర్తి.



(గత సంచిక తరువాయి)

54 "కాన్నావుపోయాక-" పుత్రపరిగా పమాదావం చెప్పిన రజని... కుర్చీలోంచి "అమ్మా... యింక తినలేను..." అంటూ లేచిపోయి వాష్‌బేసిను దగ్గరికి వెళ్ళి చెయ్యి కడిగేసుకుని తన గదిలోకి వెళ్ళిపోయింది.

"అదేమిటే... అలా అర్ధాంతరంగా వెళ్ళిపోతున్నావు- టిఫిన్ తినకుండా" అన్న తల్లి పిలుపు ఆమె చెవులకు సోకనేలేదు.

గాడంగా నిట్టూర్చింది రవణమ్మ.

"అర్థం...! ఇంత చిన్న విషయానికి మనస్సు పాడుచేసుకుని లేచిపోవాలా...!"

తారిగా చూసాడు హరి.

"రజని చాలా బాధపడుతున్నట్లుంది అత్తయ్యా... ఒకసారి మావయ్య వెళ్ళి రమేష్‌తో మాట్లాడితే బాగుంటుందేమో...!"

"నేను అల్లుడికి లెటర్ రాస్తానంటేనే అమ్మాయి వద్దంటిశాడా..! అతడే మనస్సు మార్చుకుని అమ్మాయిని పంపించమని రాస్తాడేమోనని చూస్తున్నాను." అన్నాడు సీతారామయ్య ధారంగా నిట్టూర్చి.

రజని పరిస్థితికి ముగ్గురు మనస్సుల్లో బాధపడ్డారు.

రజని వచ్చినరోజురాత్రి ఎంత పొదుపుగా మాట్లాడింది...! అప్పుడు ఆ విషయం ఎత్తితేనే కరిందలేనంత నున్నితంగా మారిపోయిందేమిటి...? రమేష్ అంటే రజనికి చాలా అభిమానం- అందుచేత మానసికంగా చాలా బాధపడుతోంది." అనుకున్నాడు హరి.

రవణమ్మ కాఫీ కప్పులతో తెచ్చి డైనింగ్ టేబులుమీద పెట్టి ఒక కప్పు పట్టుకుని కూతురి గదిలోకి వెళ్ళింది,... యివ్వబోవడానికి.

"మావయ్యా...! రజనికి కాస్త చేంజిగా వుంటుందేమో... ఏదైనా వుద్యోగంలో చేరితే..."

"అదేమిట్రా హరీ... ఎందుకూ... రజని వుద్యోగం చెయ్యాల్సిన అవసరం ఏముంది యిప్పుడు-? పలానా వారిపిల్ల వుద్యోగం చేస్తోందని కలుగులో నోళ్ళలో నానడం తప్పించి..." కొంచెం అయిష్టంగా అన్నట్లు మొహం చిట్లించాడు సీతారామయ్య.

"ఈ కాలంలోకూడా అలా ఆలోచిస్తే ఎలా మావయ్యా... ఇంటిలో తప్పేముంది...? తన కాళ్ళమీద తాను నిలబడగలిగిన యువతికి ఆత్మవిశ్వాసం వస్తుంది. తనదంటూ ఒక వ్యక్తిత్వం వస్తుంది. జీవితంమీద ఆశ కలుగుతుంది. పుడుపుడి అంత లేకపోయినా తను బ్రతగ్గలననే ధీమా వస్తుంది."

"ఆగు హరీ... అక్కడే నువ్వు పొరపడుతున్నావు. స్త్రీకి తాను పుడుపుడి అంతలేకపోయినా బ్రతగ్గలననే ధీమా ఎప్పుడైతే వచ్చిందో అప్పుడు ఆ వంపాదం నిలవదు- వివాహబంధానికి అర్థమే వుండదు. స్త్రీ పుడుపులు యిద్దరూ ఒకరిమీద ఒకరు ఆధారపడి జీవించాలన్నదే వివాహం యొక్క ముఖ్యోద్దేశం. ప్రేమానురాగాలతో పెంచిన వారి దాంపత్యవనంలో పుష్పించిన పువ్వులూ,-కాయలకాయలూ వారి సంతానం. స్త్రీ ఎప్పుడూ పుడుపుడికన్న అన్ని విషయాల్లోనూ తక్కువగా వుండాలికాని సమానంగాకాని- అంతకన్న మిన్నగాకాని వుండకూడదు. అలా వున్నవాడు వారి దాంపత్యజీవితం నుగుపుయం కాదు." కాఫీకప్పు చేతిలోకి తీసుకుని మధ్యమధ్య కాఫీ తాగుతూ మాట్లాడాడు సీతారామయ్య.

"మావయ్యా భావాలు యింత సనాతనమైనవా-?" అని ఆశ్చర్యపడ్డాడు హరి.

"రజని వుద్యోగం చెయ్యడం తపక యిష్టం లేదన్న విషయాన్ని సూటిగా చెప్పకుండా చిన్న వున్యాసం యిచ్చాడు మావయ్య.

[యం. కా. శం. శ్రీ]

నిత్యభారతం

కేసిఎన్ మీనన్
కేసు [చూడంగన్
కేరింతలుకొలుగున్]
పేటుకీయాల వలనన్!

మంత్రులు మారుతున్నట్లే
మరి కార్యదర్శులుకూడ
మజారే అనుకునేంతలో
మస్కా తినిపిస్తారు చూడ!

పిలవారి మకాంలోనే
కొత్తవాళికి కమిట
వాళేమో కాసుగున్నారు
వీరేమో కాగుతున్నారు!

— శ్రీరమేశ

దేవీస్తుతి

హే జగజ్జనని! శ్రితశుభదాయిని! వరగర్వితదానవ సంహారిణి!
ఈప్సితార్థ సంధాయిని! పావని! పాశాంకుశధారిణి! దాక్షాయణి!
రాజరాజేశ్వరీ! కల్యాణి! శరణాగత సంత్రాణకారిణి!
రక్షితామరశ్రేణి! పురాణి! వరనవోస్రార పద్మనివాసిని!

ఈ జగత్సృష్టి స్థితిలయములునీ నిరుపమాన కరుణారస వర్షిణి!
హేలలే భగవతీ! సుజనావని! నీలచికుర! నిస్తుల! అఘమర్షిణి!
రాజబింబవదనా! రవినహస్ర నిరతనీవనచారిణి! ప్రణవ
తేజసముల్గాసిని! కాత్యాయని! నిలయ! దుర్గ! మంధాచలవాసిని!

—కొమ్ము సుబ్రహ్మణ్య వరప్రసాద్

ఉత్తరకాండ

సర్గ — 52

మా శుచః పుడువవ్యాత్రు!
కాంస్మగతి రీదృశీ
త్వద్విధా వహిశోవంత
బుద్ధిమంతో మనస్వినః 10

జరిపించినదానికి, జరిగినదానికి విచారించకు- అదర్శ పురుషుడుగా అసాధారణమైన యశస్సు సంపాదించిన బుద్ధిమంతుడవు శుద్ధ ప్రవర్తనుడవు. నీవంటివాడు ఇటువంటి దశలో విచారించరు. కాంగతి అలాటిది. దాని నెవరూ దాటలేరు. మొన్న నీవన్న మాటే-

సర్వే క్షయాంతా నిచయాః
పతనాంతా సమ్రుచ్ఛ్రయాః
సంయోగ విప్రయోగాంతా
మరణాంతం చ జీవితమ్ 11

సంపదలన్నీ ఒకప్పుడు నశించేవే. కీర్తి ప్రతిష్ఠలు ఒక సమయంలో కొట్టుకుపోయేవే. సంయోగం(కలయిక) వియోగాంతం- ఎడబాటు కంపే కలయికలు. జీవితం ఎప్పుడో ఒకప్పుడు ముగిసిపోయేదే.

తస్మాన్మృత్రేషు దారేషు
మిత్రేషు చధనేషు చ
నాతిప్రసంగః కర్తవ్యః
విప్రయోగో హ్యనైర్ధ్రువః 12

కనుక భార్య, కొడుకు, మిత్రులు, ధనం- యీ వస్తువులను గురించి అతి ప్రసంగం చెయ్యకూడదు. వాటితో ఎడబాటు తప్పదు.

శక్తస్త్వమాత్మనా త్మానం
వినేతుం మనసైవహి
లోకాన్ సర్వాంశ్చ కాకుత్స్థ
కింపున శ్శోకమాత్మనః 13

ఓహ- నీ వ్యక్తిత్వం గురించి: నీలో నీవు నీ పరికించి నిలబెట్టుకోగల ఆత్మప్రజ్ఞవు. దాన్యా ప్రపంచమును కూడా సంకల్పమాత్రాన బంధించగలవు. అలాటి ఆత్మశక్తిగల నీవు కలతపడడమేమిటి!

(సశేషం)

ఎంతయినా వాంఛనీయం

క్లిష్ట కాలంలో అసాధారణమైన ధైర్యసాహసాలను ప్రదర్శించి ప్రాణాలను సహితం అర్పించిన ఎయిర్ హోస్టెస్ నీరజా భానట్‌ను ఎవరయినా గుర్తుపెట్టుకోవలసిందే. ప్రభుత్వం అశోకచక్రతో ఆమెకు నివాళి అర్పించింది.

[జాతిపిత బాపూజీనే మరచిపోతున్న ఈ రోజుల్లో నీరజా భానట్‌ను మరచిపోవడం ఎంత సేపు? అలా మరవకుండా ఆమె పేరిట ఆమె స్నేహితులు ఒక ట్రస్ట్‌ను ఏర్పాటుచేసారు. దీనికి 2,500,000 అమెరికన్ డాలర్‌ల నిధి ఉంది.

ప్రతిఏటా అత్యంత ధైర్యసాహసాలు కనబరచి విద్యుత్ ధర్మాన్ని త్రికరణశుద్ధిగా నిర్వర్తించే వైమానిక ఉద్యోగికి లక్ష రూపాయల అవార్డును ఈ ట్రస్ట్ క్రింద ఇస్తారట.

అలాగే ఆదవారి సంక్షేమం కోసం అహర్నిశలూ పాటుపడే ఒక మహిళకి కూడా ప్రతిఏటా లక్ష రూపాయల అవార్డును ఈ ట్రస్ట్ క్రిందే బహూకరిస్తారట.

ఈ అవార్డ్‌లను నీరజాభానట్ వుట్టినరోజున అంటే సెప్టెంబర్ 5న ఇస్తారట.

— వంశీకృష్ణ

గ్రంథసమీక్ష

"తెలుగుజాతి - తెలుగు జాతీయత"

రచన : భూపతి నారాయణమూర్తి, పుటలు : 186 వెల : రూ. 15/- ప్రతులకు : డా. మిత్రా, 3-5-898 హిమాయత్‌నగర్ - హైదరాబాదు - 500029.

భూపతి నారాయణమూర్తి - మల్లికపురం - 533253 (తూర్పుగోదావరి జిల్లా)

తెలుగు, తమిళ, కన్నడ, మరాఠీ, బెంగాలీ రచనల జాతులున్న ఈ దేశములో ప్రతి జాతికి స్వయం ప్రతిపత్తి కోరే అవకాశం వుంది. మన రాజ్యాంగ వ్యవస్థలో ఏర్పడిన ఒక విరమైన ఫెడరల్ నిర్మాణంలో ప్రతి రాష్ట్రానికి ఒక చరిత్ర వుంది.

అక్కడ ప్రజా పోరాటాలు అనేకరూపాల్లో విస్ఫురించినప్పుడల్లా, వర్గ పోరాటాలు నడచినప్పుడల్లా ఆజాతులు స్వయం నిర్ణయాధికారాన్ని కోరుకుంటాయి. ప్రజలు విప్లవాన్ని కోరుకొంటాడు అనే చారిత్రక సత్యం తేలుతెల్లమైంది.

గతంలో ఈ దేశంలోని కమ్యూనిస్టు పార్టీ (ఏ విధమైన చీలిక రానప్పుడే) జాతుల సమస్య గురించి తన వద్దతిలో అవగాహనను ముందు పెట్టింది. నక్సల్బరీ- శ్రీకాకుళపోరాటాలకు పూర్వమే వీర తెలంగాణ రైతాంగ సమరంలో ఈ పత్యాన్ని ప్రజలు తెలుసుకొన్నారు. ఇప్పుడు భూపతి నారాయణమూర్తిగారు మళ్ళీ అదే అంశాన్ని మారిన పరిస్థితుల్లో మన ముందుకు తెస్తున్నారు. ఈ పుస్తకం రూపంలో! అయితే ఇప్పుడు "తెలుగుజాతి విముక్తి పంథం" అనే కొత్త పేరుతో ఒక "స్వతంత్ర తెలుగు రిపబ్లిక్"ను స్థాపించాలనే ఒక కొత్త నినాదాన్ని ఆయన ఇస్తున్నారు. దీనికి ప్రేరణ బహుశా పంజాబ్‌లోని "ఖలిస్తాన్" వాదన కావచ్చు.

ప్రస్తుతం ఉత్తర భారతదేశంలోని రాజకీయ ప్రాబల్యంతో బాటు ఢిల్లీ రాజధానిగా "ఒక సామ్రాజ్యవాదం" తెలుగుదేశాన్ని దోచుకుంటుందని వీరి వాదన. "హిందీ" భాషను లింకు భాషగా ఆమోదిస్తే తీరని హాని జరుగుతుందని. నేటి ఆధునిక యుగంలో ఏ భాష కా భాషే లింకు భాష అనే అవాస్తవ ధోరణులు వున్నాయి వీరి పుస్తకంలో. ఇంగ్లీషునే మన లింకు భాషగా వాడుకోవాలనే పరస్పర విరుద్ధమైన అభిప్రాయం ఆయన వెలిబుచ్చుతున్నారు. "ఏ భాషకా భాషే లింకు భాష" అని నిర్ధారించినపుడు ఇంగ్లీషు అవసరం దేనికి?

తెలుగుగడ్డ ఆవిర్భావం నుంచి రాజధానిగా ఢిల్లీ నడికి రాదనే అధ్యాయం దాకా మొదటిభాగంలో తెలుగు జాతి పూర్వాపరాల గురించి అనేక వివరాలు అందచేశారు. రెండోభాగంలో తెలుగు భాష- లిపి తదితర అంశాలపై చారిత్రక ఆధారాలు చూపుతూ మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని- లిపిని సంస్కరించాలనే సూచనలున్నాయి.

భూపతి నారాయణమూర్తిగారు, తెలుగుజాతి విముక్తి పంథం అనే పేరుతో వున్న నామమాత్రపు సర్వతంత్ర ఒక మౌలికమైన యదార్థాన్ని విస్మరిస్తున్నారు. శ్రామిక ప్రజల పార్టీ అయిన జాతుల సమస్యల ఆధారంగా విప్లవ దిశగా పోరాడినప్పుడే నిజమైన విముక్తి లభిస్తుంది. కాని "ప్రతి జాతి ముందు వ్యయం విర్జయాధికారంతో రిపబ్లిక్ అధ్యాక్ష ఆలోచించుకోవాల్సి వుంటుంది... ఉమ్మడి జాతుల ఉద్యమమే గుదిబండ్లని భారత ప్రభుత్వ శృంఖలాల నుండి ప్రతి జాతిని విముక్తిచేస్తోంది." అనే వాదన గుర్రానికి ముందు బండిని కట్టివేయాలనే అవాస్తవ ధోరణి. ప్రస్తుతం దేశంలో ఇది గారిలో యుద్ధం చేయడమే!

"కార్ల్‌మార్క్స్" (సంక్షిప్త జీవిత చరిత్ర)

మూలం : ఇ. స్టైపనోవా.

అనువాదం : తుమ్మల వెంకట్రామయ్య.

పుటలు : 122, వెల : రూ. 6, ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విద్యాన భవన్, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్-500001.

శాస్త్రీయ ప్రపంచంలో ఒక నిర్దిష్టమైన శాస్త్రీయమైన పునాదిని ఏర్పర్చి గతి శాస్త్రీక చారిత్రక భౌతికవాదమనే ప్రాపంచిక దృక్పథాన్ని మానవాళికి అందజేసిన మహనీయుడు కార్ల్‌మార్క్స్ మార్క్సుకు. పూర్వం తత్వవేత్తలు ప్రపంచాన్ని జీవితాన్ని కేవలం విశ్లేషించారు. కాని మార్క్సు ప్రవేశించి ఈ అసమానమైన ప్రపంచంలో శ్రామిక జనావళికి మానవాళికి నిజమైన స్వేచ్ఛ కావాలంటే వ్యవస్థను ఎలామార్చాలో చూపి ఒక విస్పష్టమైన మార్గాన్ని ప్రతిపాదించి వెళ్ళారు.

ఆ మహోపాధ్యాయుడి జీవిత చరిత్రను రష్యన్ భాషలో సంక్షిప్తంగా స్టైపనోవా రచించగా తుమ్మల వెంకట్రామయ్యగారు తెలుగులో అనువదించారు 1973లోనే. ఆ తర్వాత ఈ తెలుగు పుస్తకం ఇంతవరకు నాలుగు ముద్రణలుగా వెలువడింది.

సర్వ శక్తివంతమైన మార్క్సు ప్రబోధాల వెనక ఒక మహాపురుషుడి నిరంతర అధ్యయనం-పరిశీలన-జీవితం పెట్టిన అతికఠినమైనపరీక్షలున్నాయి. సుఖాలను త్యజించి కష్టాలమధ్య కాలు తీరిన ఉజ్వలమైన జీవిత చరిత్ర వుంది. ఈ చరిత్రను చదవడమే ఒక జీవన ప్రేరణ. మార్క్సిజం పై తర్వాత వచ్చిన పరిణామాలను మాత్రం రష్యన్ దృష్టితో కాకుండా వస్తువరంగా కాలాను గుణ్యంగా పరిశీలించవలసి వుంటుంది.

"భారియాపాల్ ప్రజల పోరాటాన్ని నమ్మి భావంగా..." (ఇంగ్లీష్ తెలుగులో) తెలుగు ప్రతి : ఒక్క రూపాయి ఇంగ్లీష్ ప్రతి : రూ. రెండు ప్రతులకు: మైత్రీ బుక్ హౌస్, కార్ల్ మార్క్స్‌రోడ్ - విజయవాడ 520002

"ఈ నేలమాది ఈ సముద్రం మాది ప్రభుత్వమా వెనక్కుపో !" అని ముక్త కంఠంతో ఒక ప్రాంతం ప్రజలు ఎలుగెత్తిముందుకు వచ్చి ప్రతిఘటిస్తున్నారంటే దానికి ఒక బలీయమైన కారణముంది.

ఒరిస్సాలోని బాలసోర్ జిల్లాకు చెందిన బరియాపాల్, భోగ్రాయ్ ప్రాంతాల ప్రజలు ఇప్పుడు ఒక విషమపరీక్షను ఎదుర్కొంటున్నారు. కేంద్రప్రభుత్వం అక్కడ అణుశక్తిపణి కేంద్రాన్ని నెలకొల్పాలని నిర్ణయించింది. ప్రజల కొంపాగోడును లాగేసుకొని దేశరక్షణ కోసం అణుశక్తి ప్రయోగమని అక్కడి లక్షలాది ప్రజల పాలిటి పృతనవాటికగా మార్చే ప్రయత్నంలో వున్నారు.

"బరియాపాల్ శక్తిపణి కేంద్రం ఏర్పాటును వెంటనే ఆపివేయాలి" అనే నినాదంతో రైతాంగం, మత్స్యకారులు, విద్యార్థులు, మహిళలు, యువకులు వివిధ వృత్తుల పేదప్రజలు లక్షమంది దాకా ఏకమై పంచత్సరం నుంచి ప్రతిఘటిస్తున్నారు.

వాతావరణ సమతూకాన్ని భంగపరచి, సారవంతమైన పంటభూముల్ని, అడవుల్ని నాశనంచేసే ప్రయత్నాన్ని అడ్డుకొన్నప్పుడే ఎక్కడయినా ప్రజల మనుగడకు రక్షణ వుంటుంది. ఆ పోరాటానికి సంఘీభావంగా వెలువడిన ఈ రెండు చిన్న పుస్తకాల ద్వారా మనం వివరాలు తెలుసుకోవచ్చు.

-యస్. యల్.

రత్నకవి సాహిత్యానుశీలనము

రచయిత: శ్రీనిష్ఠలసుబ్రహ్మణ్యం, ఎమ్.ఎ. ప్రాప్తి స్థాన సం. ఎ. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, ఏరుపాడు పోస్టు వద్దూరు, ప్రకాశంజిల్లా 2, రచయిత శ్రీ భావనారాయణస్వామి సంస్కృత కళాశాల : పొన్నూరు - 522124 వెల : 30 రూ...

అన్నివిధాల దివ్యజీవి కవిరత్న అందిటిపూడి వెంకటరత్నం. ఆసాహితీ మూర్తిని అనుశీలన రూపాన ఆంధ్రులకు ప్రత్యక్షరంలో ప్రత్యక్షీకరించిన విమర్శక శిరోమణి శ్రీనిష్ఠల సుబ్రహ్మణ్యం. ఒక్కొక్కచోట ఈ రచయిత సుప్రసిద్ధవ్యాఖ్యతను మల్లినాథ సూరిని తలపించడం కనిపిస్తుంది. ఈ అనుశీలనం విస్పష్టమై నిస్తుంపయిందని నా అభిప్రాయం. సజీవులై ఉంటే శ్రీ అందిటిపూడి కవిరత్నం ఈ రచన చదివి ఎంత మురిసిపోయేవారో!!

గురువు సర్వసమర్థుడు కాగా శిష్యుడు అంతగా చెప్పదగినవాడు కాకపోవడం లోకస్వభావమే. ఈ అభిప్రాయం "రత్నకవి"యందు అసాధ్యమయింది. గురువును మించిన శిష్యుడంటాడు. అర్జునుడు, గాంగేయుడు ఆ కోవకి చెందినవారే. పాండిత్యమూ, కవితాశక్తి కలిగి వుండటమేకాక తన వైనందిన జీవితమును అనాథసేవకూ, అన్నదాన నిరతికీ, హరిజన విద్యాబోధకూ, సాహితీ సమాజమునకూ వినియోగించిన అపర్యాప్త లౌకిక పుణ్యరత్నం అందిటిపూడి వెంకటరత్నం. ఆ ధన్యచరిత్రుడి లౌకిక జీవితయాత్రేకూ కవి జీవితమూ సమగ్రంగా పఠన మనోరంజనంగా పాఠకుని ముందు అక్షరాకృతిలో ఉంచిన నుక్కతి నిష్ఠల సుబ్రహ్మణ్యం వదుసైదు వందం రూపాయం బహుమతి నందడం సామాన్య సత్కృతి.

ఈ అనుశీలనమునందు దెబ్బదిపద్యాం "కృష్ణస్తుతి" కావ్యాను శీలనం రత్నకవికిగల సనాతన గ్రంథసంబంధమును వ్యక్తీకరిస్తుంది. పుణ్యనామ కీర్తనాదుల వాక్యాలు దాహరిస్తూ అమ్మీలకుడిచ్చిన వివరణ చదువరికి అనందబ్రహ్మ దర్శనం గావిస్తుందనుటకు సందేహం లేదు.

రత్నకవి అంగ్లము నందు కూడా నైదుష్యం కలవాడు కనుక ప్రసిద్ధమైన ఆంగ్లపదాలను తెలుగుచేసి వెదాసని పించుకున్నాడు.

స్వతంత్ర రచనయైనా అనూదితమైన ఆతని కవితలో పాదపూరణకుగాను తెక్కుకురాని అక్కరాలు కనిపించవు అదీ రత్నకవి అదృష్టం.

"ఒగడుల్ రేగులు పండి తిపిగానగా
నాప్పనే భుజింపంగనే
దుగ మన్నట్టివి కాకరవ్ రరిగి
అందుం గారమంబెట్టినం
దగడుచ్యమ్మగు కూరగాదనకు
చుండన్ జూడమే నేడు చె
ర్డగ నిర్దించిన కర్మపక్వమయి
పండన్ వచ్చు
కృష్ణప్రభూ !

ఆయన సంస్కృత కవిత కూడా ఇలాగే ఉంటుంది. ఇలా అన్నిటిని గురించి చెప్పాలంటే నా సమీక్షమరొక "అనుశీలనం" అవుతుందనిజంకిస్థాలీపులాకన్యాయంగా ఉదాహరించి విరుస్తున్నాను.

సమగ్రంగా చదివిరత్నకవిసాహితీ
శక్తిని అనుశీ
లనని పరిశీలనరక్తి గ్రహించి
చదువరిమున
మందుగాక !

యామిజాల పద్మనాభస్వామి



"సామ్రాట్"లో రమేష్

అక్టోబర్2న రమేష్ "సామ్రాట్"

సూపర్‌స్టార్ కృష్ణ సమర్పణలో నైట్‌వాచ్‌మాన్ రమేష్ నాయకుడిగా ప్రముఖ దర్శకుడు వి. మధుసూదన రావు దర్శకత్వంలో పద్మాలయా స్టూడియోస్ పతాకంపై నిర్మించిన భారీ చిత్రం "సామ్రాట్" అక్టోబర్ 2న విడుదలవుతుంది.

70 ఎం. ఎం. లో "సామ్రాట్"

ఈ చిత్రాన్ని విజయవాడ, హైదరాబాద్ నగరాలలో 70 ఎం.ఎం.స్టీరియోఫోనిక్ సౌండ్ సిస్టమ్ ప్రింట్స్‌తో- మరో 5 కేంద్రాలలో సినిమాస్కోప్ 4 ట్రాక్ సౌండ్ సిస్టమ్ ప్రింట్స్‌తో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మిగిలిన కేంద్రాలలో 35 ఎం.ఎం. ప్రింట్స్‌తో విడుదలవుతుంది.

రీ రికార్డింగ్ - మిక్సింగ్‌కు 6 లక్షలు

నవదీపాను రోజులపాటు బొంబాయి మహబూబ్- సన్నీ రికార్డింగ్ థియేటర్స్‌లో జరిపిన రీరికార్డింగ్- మిక్సింగ్ కార్యక్రమాల కోసం... 6 లక్షం రూపాయలకు పైగా ఖర్చు అయినట్లు తెలిసింది. బొంబాయిలో రీరికార్డింగ్- మిక్సింగ్ చేయడం వలన డబ్బు ఎక్కువ ఖర్చు అయినా ఎఫెక్ట్ బాగా వచ్చిందని... నిర్మాత జి. హనుమంతరావు తెలిపారు.

రమేష్‌కు ప్రశంసలు!

"సామ్రాట్" చిత్రం చూసిన వారంతా రమేష్ తండ్రిని మించిన తనయుడిగా పేరు తెచ్చుకుంటాడని ప్రశంసిస్తున్నారు. రొమాంటిక్ హీరోగా, యాక్షన్ హీరోగా రమేష్ అద్భుతంగా

సినిమా వార్తలు

నటించి "సామ్రాట్" చిత్రానికి సరికొత్త అందాన్ని తెచ్చారని... తొలి చిత్రంతోనే రమేష్ "టాప్ హీరో"గా ప్రేక్షకుల మనస్సుల్లో స్థానాన్ని సంపాదించు కుంటాడన్న అభిప్రాయాన్ని అందరూ వ్యక్త పరుస్తున్నారు. ఇంతవరకు ఏ హీరో నటించిన తొలి చిత్రాలకే ఇంతటి క్రేజ్ రాలేదు అన్న నిజాన్ని అందరూ అంగీకరిస్తున్నారు.

వ్యాపారరంగంలో సంచలనం!

అన్ని కేంద్రాలలోనూ ఇంతవరకూ ఏ చిత్రానికీ ఇవ్వనంత ఎక్కువ మొత్తాలను ఫిక్స్‌డ్ హైర్‌లోనూ యిచ్చి ఈ చిత్రాన్ని ప్రదర్శించడం కోసం పోటీలు పడడం నిజంగా ఓ విశేషంగా చెప్పుకుంటోంది పరిశ్రమ. ఇది రమేష్ తొలి చిత్రమే అయినా... వ్యాపార రంగంలో కూడా కనీ వినీ ఎరుగని సంచలనాన్ని సృష్టించడం అభిమానులకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది.

రమేష్ సరసన హిందీ నటి పూనమ్ నాయిరగా నటించిన ఈ చిత్రంలో ఊర్వశి శారద, రంగనాథ్, నూతన్ ప్రసాద్, రాజేష్, పద్మనాభం, మాడా, కృష్ణ వేణి యితర పాత్రలు ధరించారు.

పడుకూరి ప్రదర్శ్, వేటూరి, బప్పీలహరి, వి.యస్.ఆర్. స్వామి, బి.చలం కోటగిరి గోపాలరావు, సలీమ్, రఘురామ్, రాజు-పప్పుపర్మ- పి. ప్రభాకర్ నందరావు, ఎం. బాలకృష్ణ. శ్రీధర్ రెడ్డి, రాయిప్రోలు గోపి తెరవెనుక శాఖలకు సారథ్యం వహించిన ఈ చిత్రానికి నిర్మాత : జి. హనుమంతరావు, నిర్వహణ : జి. ఆదిశేషగిరిరావు, దర్శకత్వం : వి. మధుసూదనరావు.

-శ్రీనివాస్

త్రిపురారంలో చోరీలజోరు

కోదాడ, సెప్టెంబరు 28 : కోదాడ మండలం త్రిపురారం గ్రామంలో ఈ నెల 15వ తేదీన ఆ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు చేసిన దొంగతనాలు గ్రామ పెద్దల సమక్షంలో ఒప్పుకున్న ఉదంతం ఇటీవల వెలుగులోకి వచ్చింది.

సుమారు 60 వేల రూపాయల విలువ గలిగిన సొమ్మును గుండా రాంరెడ్డి, కొమ్మిడి వెంకటరెడ్డిల ప్రోద్బలంతో స్వాహా చేసామని అదే గ్రామానికిచెందిన అంబటి శ్రీనివాసరెడ్డి పెద్దల సమక్షంలో చెప్పాడు.

ఇంకా వెలుగులోనికిరాని 14 దొంగతనాలను వివిధ ప్రాంతాలలో తన సహచరుడు సాయంతో చేసినట్లు ఒప్పుకున్నాడు.

ఈ దొంగతనాలన్నీ రెండు సంవత్సరాల కాలంలో జరిగినవి. డబ్బును కోల్పోయిన వారిలో కొంతమంది మాత్రమే పోలీసులకు ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది.

కోదాడ పట్టణం నడుమ్ క్రాస్‌రోడ్ వద్ద నాగార్జున ఆటోమొబైల్ షాపునందు జూలై 30న అర్ధరాత్రి సొమ్ము దోపిడి జరిగింది. పోలీసులకు ఫిర్యాదు చేశారు. దోపిడు వారని తెలిసినా కూడా పోలీసులు పట్టించుకోకపోవడం చాలా బాధ కలిగిస్తుందని షాపు యజమాని తెలియజేశారు. ఈ ఆటోమొబైల్ షాపులో దొంగతనానికి పాల్పడింది కూడా త్రిపురారం గ్రామానికి చెందిన వారేనని అటు గ్రామపెద్దలు, పోలీసులు రూఢీ చేశారు.

చుట్టుప్రక్కల గ్రామాల్లో జరిగిన దొంగతనాలను స్థానిక ఎస్.ఐ.కి రిపోర్టు చేసిన పట్టించుకోవడంలేని స్థానికులు తెలిపారు.

నానాటికీ దొంగతనాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని, కాపుగల్లు గ్రామంలో రెండు మోటారు ఇంజన్లు దొంగిలించిన వారిని పోలీసులకు అప్పజెప్పితే మార్గమధ్యంలో దొంగ పారిపోవడం మాకు చాలా ఆశ్చర్యాన్ని కల్గిస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు.

ఈ విషయాలను గూర్చి పోలీసులను సంప్రదిస్తే దొంగలను గుర్తించలేక పోతున్నామని స్థానికులు సహకరిస్తే వెంటనే దొంగలను పట్టుకుంటామని, స్థానిక ఎస్. ఐ. శ్రీ సీతారామయ్య తెలిపాడు.

ఇదిలాఉండగా మునగాల పరగణా నడిగూడెం మండలం వల్లభాపురం రాజపేట, నిరిపురం గ్రామాలలో ఈ మధ్య నకిలీ నక్సలైట్ల దాడి ఎక్కువైందని తెలిసింది.

తెదిరింపు లేఖలురాని స్థానికులవద్ద నుండి డబ్బు గుంజుతున్నట్లు తెలియవచ్చింది.

కనీసం మా బాధలు చెప్పుకోవడానికి దగ్గరలో పోలీసుస్టేషన్ లేదని వెంటనే అవుట్ - పోలీసుస్టేషన్‌లాంటిది ఏర్పాటు చేయాలని స్థానికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. (క)

అశాకుమారి ఆత్మహత్యకు భర్త వేధింపే కారణమా?

కోదాడ, సెప్టెంబర్ 28 : కోదాడలోని ఆజాద్‌నగర్‌లో శ్రీమతి నర్రా అశాకుమారి (18) సోమవారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది.

రత్న కనగాల డబ్బు తెమ్మని వేధించేవాడని ఇది వరకట్నపు చావేనని, ఇది ఆత్మహత్య కాదు. రత్నే భార్యను చంపాడని అశాకుమారి తండ్రి శ్రీ వెంకటయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ప్రజలు, పోలీసులు అశాకుమారి మరణం అనుమానాస్పద మైనదని పలు రకాలుగా చెప్పుకుంటున్నారు. వివాహం జరిగి ఆరు నెలలు కూడా కాలేదు. తన కూతుడును భర్తే బలిగొన్నాడని శ్రీ వెంకటయ్య తెలిపాడు.

కేసును ఎస్. ఐ. శ్రీ సీతారామయ్య దర్యాప్తు చేస్తున్నారు. (క)

అల్లగడ్డ వాష్టర్‌కేసీస్ వార్షికోత్సవం సందర్భంగా పక్కలో ప్రసంగిస్తున్న నంద్యాల ఎం. పి. శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి.

బహిరంగ ప్రజా సదస్సులు

శింగనమల, సెప్టెంబరు 28 : ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ రామారావు ప్రజా సమస్యలను పరిష్కరించు నిమిత్తం రాష్ట్ర స్థాయిలో ప్రజా సదస్సులను నిర్వహించారనీ, అందులో భాగంగానే యీ నెల 10న అనంతపురం జిల్లా కలెక్టరు కార్యాలయంలో రెవెన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి, న్యాయశాఖామంత్రి శ్రీ నరిసేగౌడ్, సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ నర్సింహులు తదితరులే ప్రజాసదస్సు నిర్వహించినపుడు తమతమ సమస్యం పరిష్కారానికై ప్రజలు ఎండలను సైతం లెక్క చేయక, ఎంతో ఆశతో, వయస్సు మల్లిన వృద్ధులు సైతం తమ విజ్ఞాపనపత్రాల ద్వారా తమ సమస్యలను తెల్పుకొన్నారనీ, అందులో ముఖ్యంగా విడిరెడు అప్పంకోసం రోజుకూలీ చేసుకొను బీదకూలీలు సైతం తమ దినవర్యకూడా వదలి, కలెక్టరు కార్యాలయంచేరుకొని మంత్రివర్యులకు తమ సమస్యలను విన్నవించుకోగా, "చూస్తాం... చేస్తాం... విచారణ జరిపిస్తాం" అని మూడేమూడు మాటలతో వారికి సమాధానం చెప్పటం విచారకరమని రాష్ట్ర యువజనకాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ప్రభాకర చౌదరి అన్నాడు.

"అన్నమోరామచంద్రా" యని అంటున్నా. అనంతపురం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించక పోవటం శోచనీయమని అన్నాడు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం చేసే వుద్దేశ్యంవుంటే, సమస్యం నతినులువుగా పరిష్కరించ వచ్చనీ. అందులోనూ రెవిన్యూశాఖకు సంబంధించిన రేషన్ కార్డులు, యిళ్ళ స్థలాల పట్టాలు, పింఛనులాయిలు, బోరింగులు తదితర సాధారణ సమస్యలను కూడా పరిష్కరించలేని మంత్రి వర్యులు యీ ప్రజా సదస్సులు నెందుకు నిర్వహించినట్లని శ్రీ ప్రభాకర చౌదరి ప్రశ్నించాడు.

నిజంగా, ముఖ్యమంత్రి ప్రజా సమస్యల నెక్కడి కక్కడే పరిష్కరించినచో, పార్టీల బేధం లేకుండా, యావత్ యూత్ కాంగ్రెసు కార్యకర్తలుకూడా మద్దతు తెల్పుతారని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభాకరచౌదరి అన్నాడు. అలాకాకుండా, బూటకపు ప్రజా సదస్సులు నిర్వహించిన ఎడల ధర్నా జరుపుటకు కూడా తాము వెనుకాడమని ఆయన హెచ్చరించారు. (కం)

తె. దే. సభ్యుల ద్వారా రు. 20 వేలు వసూలు

తాడిపత్రి, సెప్టెంబరు 28 : : తాడిపత్రి తాలూకాలోని వివిధ మండలాలలో తె. దే. పార్టీలో సభ్యులను చేర్పించే కార్యక్రమం చురుకుగా సాగుతోందని తాడిపత్రి పరిశీలకుడు శ్రీ చంద్రశేఖర్ తెలిపాడు. సభ్యుల ద్వారా పార్టీ నిధుల వసూలు రు. 80 వేలుకాగా, ఇంత వరకు రు. 20 వేలు వసూలయ్యాయని చెప్పాడు.

పెద్దపప్పూరులో శ్రీ జి. ఎల్లప్ప, తాడిపత్రి పట్టణంలో శ్రీ సి. యతిరాజారెడ్డి, శ్రీ పి. నాగిరెడ్డి ఉత్సాహంతో పనిచేస్తూ, అధిక సంఖ్యలో సభ్యులను చేర్పిస్తున్నారని తెలిపాడు. (కం)

అల్లగడ్డ వాష్టర్‌కేసీస్ మహిళలకు నిర్వహించిన ముగ్గులపోటీదృశ్యం

కలపను శక్తివంతంచేసేప్రక్రియ

కడప, సెప్టెంబరు 28 : కలప వినియోగం అధికమవుతున్న కొద్దీ కలప గిరాకీ పెరిగిపోతోంది. దీనికి తోడుచెదలు క్రిమికీటకాలవల్ల, విద్యుత్ రహితంగా అడవులను ధ్వంసం చేయడం వల్ల కలప ఉనికి తరిగిపోతున్నది. శక్తి వంతమైన చేత కలప విలువ ఘనపు అడుగుకు రు. 350 కు పెరిగిపోయి సామాన్యునికి అందుబాటులో లేకుండా పోయింది.

దీనికి ప్రత్యామ్నాయంగా సాధారణ మూగా లభించే మామిడి, చేప, దిరిసెన, బందారి రకాల కలపను రసాయన పదార్థాలతో శక్తి వంతం చేసే ప్రక్రియను బెంగుళూరులోని అటవీ పరిశోధన ప్రయోగశాల శాస్త్రవేత్తలుకనుగొన్నారు.

సాధారణ కలపను రసాయనకారకాల్ క్రోమియంఆర్సీనిక్ రసాయనికమిశ్రమాలలో నిలవడితే, కలప రసాయన పదార్థాలను గ్రహించి, తేమను బయటికి పంపడం ద్వారా శక్తివంతమవుతుంది. ఈ కలప సాధారణ కలపకంటే నాలుగైదు రెట్లు దృఢంగా ఉండి, చెదలు పట్టడం విరిగిపోవడం జరగదు.

కడపలోని కలప డిపోల్లో, ప్రజలకు ఈ ప్రయోగాన్ని పరిశోధనశాలకుచెందిన శ్రీ వి. వి. కృష్ణారావు ప్రదర్శించారు. పూర్తి వివరాలకు శ్రీ ఎస్. ఎస్. రాయ్, అటవీ సంరక్షణాధికారి, అటవీ పరిశోధన ప్రయోగశాల, బెంగుళూరు-3 విడువామాలో సంప్రదించవచ్చును.

జమ్మలమడుగులో ఉద్యోగుల నిరసన

జమ్మలమడుగు, సెప్టెంబరు 28 : : కడప జిల్లా జమ్మలమడుగులో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 15వ తేదీన నిరసన దినం పాటించి, నల్ల బ్యాడ్జిలతో విధులకు హాజరయ్యారు. ఎన్జీవోల సంఘం జమ్మలమడుగు తాలూకా శాఖ అధ్యక్షుడు శ్రీ వి.ఆర్. సీతారామయ్య, కార్యదర్శి శ్రీ కె.ఎస్. ప్రసాదరావుల ఆధ్వర్యంలో ఉద్యోగులు భోజన విరామ సమయంలో ఎం.ఆర్.వో, కార్యాలయం వద్ద ప్రదర్శన నిర్వహించి, తమ డిమాండ్లను నెరవేర్చాలని నినాదాలు చేశారు.

గంటల పంచాంగం

శ్రీప్రభవనామ సం. ఆశ్వయుజ మాస శు. షష్ఠి మంగళవారం.

1987 వ సం. సెప్టెంబరు 29 : మంగళవారం. శు. షష్ఠి ఉ : 6-51 వర్జ్యం : తె. 5-08 వర్జ్యం : రా. : 1-23 మొ॥ 2-55వరకు.

1987వ సం. సెప్టెంబరు 30 : బుధవారం శు. అష్టమి: రా. 3-06, మూల : సా. 4-38 వర్జ్యం : వ. 3-06 మొదలు 4-38 వరకు. రా. 1-39 మొదలు 3-09 వరకు.

29-9-1987 మంగళవారం శక సం.1909-ఆశ్వయుజం-7

దినఫలం

మేషం: ఏది ముందు చేయాలో, ఏది వెనుకనో గమనించాలి. ఉత్తరాలు మూలంగా పలు విషయాలు గ్రహిస్తాడు. బాయింటు వ్యాపారమయితే మేలైన దినమే.

వృషభం: అదాయమున్నది. వ్యాపారం లాభదాయకంగా నెరవేరుతుంది. అప్పులిచ్చి, సమయానికి రాక యిబ్బందికి గురి అవుతున్నారుగా! ఇక మానుకోండి.

మిధునం: సమయానికి ధన లబ్ధి, వృత్తిరీత్యా మేలు, నూతన వస్త్రాల పరిచయం, ధనవంతుల సహాయం, రాజకీయంగా మేలు, మనోధైర్యాలు గ్రహించండి. ప్రయాణం అంతగా లాభించే దినం గాదు.

కర్కాటకం: బంధు మిత్ర విరోధం తగదు. ఎందుకు చెప్పాడూ అలాంటి గ్రహవారం ఈ రాశికి నేడున్నది. అధికారుల కలసికొనే అవకాశమున్నది.

సింహం: మాటకు విలువ పెరుగుతుంది. సభా మర్యాదకు అవకాశం. గమనించండి పనిపాటలు చేసేవారికి. ఫ్యాక్టరీలందు పనిచేసేవారికి మేలు. సాహిత్య రంగాన చక్కని అవకాశాలుంటాయి.

కన్య: ఇంట శుభం జరుగుటకు, బంధువులతోనో, మిత్రులతోనో మంతనాలు సాగిస్తాడు. ఉత్తరాల వలనకూడా కొన్ని విషయాలు గ్రహిస్తాడు. ఉత్తముల స్నేహం లభ్యమవుతుంది.

తులా: మాటకు గౌరవం అధికమవుతుంది. నాటక రంగాన, నాట్యరంగాన అనుభవం గలవారికి చక్కని అవకాశాలు లభ్యమవుతాయి. మేలేగా! గ్రహించండి.

వృశ్చికం: హృదయ సంబంధమైన వ్యాధులు గలవారికి కష్టపుదినం. జాగ్రత్త వహించాలిగా. ఉద్యోగరీత్యా మేలైన అవకాశాలున్నాయి, గ్రహించి లాభం పొందండి. పెద్దల పరిచయమున్నది.

ధనుస్సు: విశిష్ట వస్తు సేకరణకు అవకాశమున్నది. కంటి వ్యాధి. పండ్ల వ్యాధి గలవాడు జాగరూకత వహించక తప్పదు, ఆరోగ్యమే మహాభాగ్యంకదా!

మకరం: విద్యా విషయ సంపన్నులకు అనుకూల దినం. "క్రొత్తవ్యాపార విషయంగా వర్తించాలి" అనుకొన్నవారికి మేలే. వృత్తిరీత్యా అనుకూలం. ప్రవీణులతో పరిచయం ఏర్పడుతుంది.

కుంభం: దూర ప్రాంతాలు పోవాలనే ప్రయత్నం కొనసాగుతుంది. అధిక వ్యాపార నిమిత్తం అయితే మేలే. ముఖ్యంగా చట్టుప్రక్కల గొడవలు రాకుండా చూసుకోవాలి.

మీనం: మిత్ర సమాగం. బంధువర్గీయుల రాక, ఉద్యోగరీత్యా ఆనందం, అధికారుల వలన మేలు చెప్పదగిన దినం. గమనించండి.

-వైద్యన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు

ఆర్.సి.హెచ్1-10368/86, తేది : 23-9-87

భూసేకరణ ప్రకటన

5ఏ – నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, నెల్లూరు మండలం, దొంతాలి గ్రామంలోవున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బలహీన వర్గముల వారికి ఇంటి నివేశన స్థలములు కొరకు అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరుగారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టంద్వారా సవరించిన విధంగా 1894, భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉప విభాగంలోని నిబంధనలమేరకు ఆ విషయం గురించి, అందుకు పందంధించిన వారందరి ఎరుకనిమిత్తం ఇందుమూలంగా నోటీసు యివ్వడమయింది. నెల్లూరు జిల్లా కలెక్టరు వారు ఆ చట్టములోని 6వ విభాగము క్రింద యిందు మూలముగా ప్రకటించుచున్నారు. ఆ చట్టములోని 17 విభాగపు 1వ ఉప విభాగము క్రింద నెల్లూరుజిల్లా కలెక్టరువారు ఆ చట్టములోని 9 వ విభాగపు 1వ ఉప విభాగంలో తెలియచేసిన నోటీసు ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట ఆ భూమిని స్వాధీనము చేసుకొనవలసినదిగా కూడా ఆదేశించుచున్నారు. ఆ భూమి ప్లానును నెల్లూరు మండల రెవిన్యూ కార్యాలయములో ఉండడమయినది. దానిని కార్యాలయపు పని వేళలలో ఏసమయములోనైన తనిఖీచేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలం : నెల్లూరు గ్రామం : అల్లీపురం

స.నెం.	తరగతి	అనుభవదారు పేరు	విస్తీర్ణము
88/2	మెట్ట	మేకం చిన్నయ్య s/o మీరయ్య	ఎ.నెం. 1-92 సాగుభూమి
		మొత్తం :	1-92

(సం.) యస్.సి. సింగ్,
కలెక్టరు బి/సి, నెల్లూరు.

కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు

ఆర్.సి.హెచ్1-3223/87, తేది : 23-9-87

భూసేకరణ ప్రకటన

2ఏ – నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, నెల్లూరు మండలం, దొంతాలి గ్రామంలోవున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బలహీన వర్గముల వారికి ఇంటి నివేశన స్థలములు కొరకు అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరుగారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టంద్వారా సవరించిన విధంగా 1894, భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉప విభాగంలోని నిబంధనలమేరకు ఆ విషయం గురించి, అందుకు పందంధించిన వారందరి ఎరుకనిమిత్తం ఇందుమూలంగా నోటీసు యివ్వడమయింది. నెల్లూరు జిల్లా కలెక్టరు వారు ఆ చట్టములోని 4వ విభాగపు (2)వ ఉపవిభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు మండల రెవిన్యూ అధికారికి, ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టములోని 17వ విభాగపు (4)వ ఉప విభాగంక్రింద ఈ విషయమలో వత్వరమే దర తీసుకోవాల్సిన అవసరంవున్న దృష్ట్యా, నెల్లూరు జిల్లా కలెక్టరువారు ఆ చట్టంలోని 5ఏవిభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తింకరాదని ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలం : నెల్లూరు గ్రామం : దొంతాలి

వర్వే నెంబరు	భూమి వివరం	అనుభవదారుని పేరు	విస్తీర్ణము ఎ.నెం.	సాగుభూమి లేక బీడు
16/ఏ	మెట్ట	మండల రవీంద్ర తండ్రి సుబ్బయ్య	2-15	బీడు
		మొత్తం :	2-15	

(సం.) యస్.సి. సింగ్,
కలెక్టరు బి/సి, నెల్లూరు.

గ్రామపంచాయితీ కార్యాలయము, పోతపట్నం

లేఖ సంఖ్య 31/87. తే. 25-9-87

టెండరు నోటీసు

శ్రీకాకుళం జిల్లా, పాలకొండ మండలం, పోతపట్నం గ్రామ పంచాయితీ యొక్క యీ దిగువ పనులు చేయుటకు మరియూ అవసరమైన కావలసిన బైటింగు సామానులు సప్లయి చేయుటకుగాను పోతపట్నం గ్రామపంచాయితీ రిజిష్టర్డు కంట్రాక్టర్లు నుండి సీలువేసిన టెండర్లు తే 9-10-87 ది శుక్రవారము మధ్యాహ్నం 3-00 గంటలు వరకు యీ దిగువ సంతకముదారుచేగాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3-30 గంటలకు హాజరు అయిన టెండరుదార్లు లేక వారి ఏజంట్లు సమక్షములో తెరువబడును. గాన టెండరు దారులు చేయగోరువాడు సదరు అయిటములకు ఎదురుగా చూపబడిన టెండరు ధరావత్తు చెల్లించి, టెండరులో రాయబడిన జరపర్చి టెండరుదారులు చేయవలెను. టెండరు ధరావత్తు చెల్లించని టెండర్లు నిరాకరించబడును. మిగతా వివరములు ఆఫీసుపనిచేయు కాలములో అడిగి తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తము	చెల్లించ వలసిన టెండరు ధరావత్తు	పనిపూర్తి చేయుటకు కాలము
1.	గ్రామ పంచాయితీ కార్యాలయము భవనమునకు కాంపౌండువాల్ మరియు మడగుదొడ్డి నిర్మించుట.	రూ. 30,000	రూ. 1500	నెల రోజులు
2.	గ్రామపంచాయితీ కార్యాలయ భవనమునకు ఎలక్ట్రిఫికేషన్ చేయుటకు.	8,600	430	డిటో-
3.	4' సింగిల్ ట్యూబులైటు పెట్టు పూర్తిఎక్విప్‌మెంట్లుతో (పైపులు క్లాంపులు వగైరాలతో కలిసి) ఫిలిప్స్ కంపెనీవి.	కావలసిన పెట్లు 25	డిపాజిట్టు 3,4,5 అయిటములకు రూ. 500	డిపాజిట్టు రద్దు
4.	40 W స్ట్రాప్రైపు బల్బు (ఫిలిప్స్ కంపెనీవి)	500		
5.	ప్లాస్టిక్ వైరు కట్టలు	6		

Note :- అయిటము నెం. 3 నుండి 5 వరకు ఫిలిప్స్ కంపెనీఅధరైజ్డు డీలర్లు మాత్రమే టెండరు దాఖలు చేయవలెను.

(సం) బి. రామమూర్తి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.



వర్షాభావం కారణంగా, దుబ్బేసిన బోయి, ఎండిన వరి పైరు దుస్థితి

సగానికి సగం ఉత్పత్తి తగ్గనున్న దక్షిణాది ధాన్యాగారం

ఏలూరు, సెప్టెంబరు 28: దక్షిణ భారతానికే ధాన్యాగారంగా పేరుగాంచిన పశ్చిమ గోదావరిజిల్లాలో ఈ ఏడాది వర్షాభావం కారణముగా ధాన్యంఉత్పత్తి సగానికి సగం తగ్గిపోతుందని వ్యవసాయఅధికారులు భావిస్తున్నారు. అంతేగాక మెట్ట పంటలుకూడా మూడువంతుల ఉత్పత్తి తగ్గిపోతుందని వారంటున్నారు.

పశ్చిమగోదావరి జిల్లాలో ఈ పరిస్థితి రావడానికిగల కారణాలు ఇవి:-

ఈ ఏడాది పశ్చిమగోదావరి జిల్లాలో నైఋతి ఋతుపవనాలు ప్రారంభం అయిన తర్వాత వివరం అవడంమూలాన సరిగా వర్షాలు పడక వర్షాభావపరిస్థితిలు నెలకొన్నాయి. ఈ కారణంగా డాలా ప్రాంతాలలో ముఖ్యంగా చెరువులక్రింద వరినాట్లు పడకపోవడం, చిరుధాన్యం, అపరాలు, నూనెగింజలు మొదలయిన మెట్టపైర్లు ఎండిపోయి, దెబ్బతినటం జరిగినది. దీనికితోడు గోదావరి, కృష్ణా డెల్టాలలో కాల్వక్రింద నాట్లుకూడా రెండు వారాలు ఆలస్యంగావడం, పొర్లలోనీరు క్రిందికి వెళ్ళిపోవడంతో, పాక్షికంగా పొర్లు క్రిందవేసిన పైర్లు దెబ్బతినడం జరిగింది.

అంతేగాక ఈ మొదటి(ఖరీఫ్)పంట కాలంలో సాధారణంగాపడే వర్షంకంటే, మూడవవంతు తక్కువగా వర్షంపడింది.

అయితే సెప్టెంబరు మొదటివారంలో కురిసిన వర్షాలవల్ల 5,500 హెక్టార్లలో మునిగిన నారుమడి నాట్లువడిన ఆ తర్వాత చెరువులోకి నీరురానందున ఈ పంట కూడా వర్షాభావానికి వ్యవసాయపోయే అవకాశం వుంది. దీనికితోడు 9525 హెక్టార్లలో ఊడ్చిన వరిపైరు ఎండిపోతుంది. అందువల్ల మొత్తం 15,025 హెక్టార్లలో పైరుపూర్తిగా దెబ్బతినడంలోసాధారణంగా ఎకరానికి ఒక మెట్రిక్‌టన్ను దియ్యం, ఉత్పత్తిఅవుతున్న ఈజిల్లాలో అరటన్ను దియ్యంకూడా ఉత్పత్తిఅయ్యే అవకాశాలులేవని రైతులు పేర్కొన్నారు. దీనికితోడు 39,125 హెక్టార్లలో చెరువులకింద అసలు వరి పూచ్చలేదు.

తగ్గిన వరి పైరు విస్తీర్ణం

మొత్తం జిల్లాలో సాధారణంగా 2,83,562 హెక్టార్లలో వరిపైరు వేయబడివుండటం, సెప్టెంబరు 15వతేదీనాటికి 2,44,397హెక్టార్లలోమాత్రమే వరినాట్లు పడినవి. మిగిలిన 39,165 హెక్టార్లకు వరినాట్లు పడలేదు అని అధికారులు అంటున్నారు. కాగా గొట్టిపూడావుల క్రింద, మూలుపుకింద మరో 40వేల హెక్టార్లలో వరినాట్లు పడలేదని అనధికారులు చెప్పారు.

నాట్లు పడని మండలాలు

పెదవేగి, భీమడోలు, ద్వారకాతిరుమల, దెందులూరు, చింతలపూడి, కామవరపుకోట, టి. నర్సాపురం, గోపాలపురం, కొయ్యలగూడెం, లింగపాలెం, తాళ్ళపూడి, దేవరపల్లి, జంగారెడ్డిగూడెం, ఉంగుటూరు, తాడేపల్లిగూడెం, నల్లజర్ల, లేదని రైతులు చెబుతున్నారు.

మెట్టపంటల దుస్థితి

గత మే నెలలో పల్లిన నువ్వు పైరు వర్షాలులేక ఎదుగుదలచెబ్బతిని, కొమ్మలు వేయకపోవడంవలన దిగుబడి తగ్గిపోయింది. సాధారణంగా హెక్టారుకు 35శేడేం నువ్వులు పండవలసి వుండగా, 200శేడేలు మాత్రమే దిగుబడి వచ్చింది. ఇకపోతే వేడుశనగ పైరులో కాయలు, గుత్తులు ఏర్పడక ఎండిపోవడం జరిగింది. సాధారణంగా హెక్టారుకు 1280 కిలోం దిగుబడి రావలసివుండగా, దీనివల్ల మూడు వంతుల దిగుబడి తగ్గిపోతుంది.

వర్షాభావానికి తట్టుకునే పైర్లలో ఒకటైన ప్రత్తి ప్రస్తుతం బాగా వున్నా త్వరలోనే దెబ్బతినే ప్రమాదం వున్నది.

చింతలపూడి, లింగపాలెం, కామవరపుకోట, టి.నర్సాపురం, పెదవేగి, ద్వారకాతిరుమల, పెదపాడు, భీమడోలు దెందులూరు, నల్లజర్ల, తాడేపల్లిగూడెం, జంగారెడ్డిగూడెం, తాళ్ళపూడి, ఉంగుటూరు, కొయ్యలగూడెం గోపాలపురం, దేవరపల్లి మండలాలలో వేసిన ఈమెట్ట పైర్లలో నువ్వులు 2573 హెక్టార్లతో అపరాలు 6410 హెక్టార్లలోను, వేడుశనగ 2414 హెక్టార్లలోనూ మెట్ట వరి 3150 హెక్టార్లలోను పూర్తిగా దెబ్బతిన్నది.

ప్రత్యామ్నాయ పథకాలు

ఈ వర్షాభావ పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రస్తుతం పొలాల్లో వున్న పైర్లను రక్షించడానికి, అసలు దున్నని భూముల్లో ప్రత్యామ్నాయంగా ఏ పైర్లువేయాలి అన్న విషయాలు పరిగణలోకి తీసుకొని, అక్టోబరులోనైనా వర్షాలు లేకపోతాయా అన్న ఆశతో జిల్లా వ్యవసాయశాఖ అధికారులు కొన్ని ప్రత్యామ్నాయ పరకాలను రూపొందించారు.

దెల్టా క్రింద, పొర్ల క్రింద వేసిన వరిపైరు చిరుపొట్ట దశలో వున్నందున, పప్పురక్షణమందులు, నత్రజని ఎరువులు తగు మోతాదులో మాత్రమే వాడాలని రైతులకు సలహా ఇచ్చారు.

అదే విధముగా మెట్ట ప్రాంతంలో వేసిన వరికి సరిపడ నీరుపెట్టాలి. వేడుశనగబీరాల్లో లేదు అరకుండా చూడాలి. మెట్ట వరి కోటాకు దశలో ఇది వచ్చే 15 రోజుల్లో పడితే నత్రజని ఎరువు తగిన మోతాదులో వేయాలి. వర్షాలు పడకపోతే యూరియా 3 కిలోం ద్రావణం పిచికారిచేస్తే పైరు త్వరలో కోడు కొంటుంది. ప్రత్తి పైరుకు పెసులంక, శనగవడ్ల గొంగలిపురుగులు పట్టకుండా రైతులు నిరోధకదర్యాలు తీసుకోవాలి.

ప్రత్యామ్నాయ పంటలు

వచ్చే నెలలో వర్షాలు పడితే అసలు నాట్లు పడని భూముల్లోను, పైర్లు దెబ్బతిన్నభూముల్లోను మినుము, పెసర, జొన్న, వేడుశనగ, బొబ్బర, ఉల్లి, కంది, పప్పుజొన్న పైర్లు వేయవలసిందిగా రైతులకు సలహా ఇచ్చారు.

ఈ రైతులు ఈ పైర్లు వేయడానికిగాను మేలిరకం విత్తనాలను వాడు ఏలూరు, భీమడోలు, చింతలపూడి, కామవరపుకోట, నల్లజర్ల, గోపాలపురం జంగారెడ్డిగూడెం, బుట్టాయిగూడెం, తాడేపల్లిగూడెం, ధర్మాజిగూడెంలలో వున్న వ్యవసాయ డిపోల్లో సిద్ధంగా వుంచినట్లు వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టరు తెలియజేశారు.

విత్తనాల మినికిట్లు

వర్షాభావ ప్రాంతంలోని సన్నకారు, చిన్నకారు రైతులకు ప్రత్యామ్నాయ పైర్లువేయనిమిత్తంపొస్కాపథకంక్రింద విత్తనాల మినికిట్లు పంపిణీచేస్తున్నారు.

మొత్తం 7470మంది లబ్ధిదారులకు 3735 హెక్టార్లలో ప్రత్యామ్నాయ పైర్లువేయడానికి ఈ మినికిట్లను 90 శాతంసబ్సిడీపై రాష్ట్రప్రభుత్వంపరపరా చేసిందని వ్యవసాయశాఖ అధికారి పేర్కొన్నారు.

రెండవ పంటపై ఆశ

వర్షాభావం కారణంగా మొదటి పంట దెబ్బ తినడంతో ఉత్పత్తి సగానికి సగం పడిపోతుందని రైతులు అందోళనచెందుతుండగా, రెండవ (దాళ్వా) పంట అయిన బాగా పండాలని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

గోదావరినదిలో నీరు బాగానే వున్నందున, దాళ్వా వరిపైరుకు నీటిఎద్దడి వుండదని గత ఏడాదిలో వలనే డెల్టామొత్తంగా వరిపైరు వేయడంతో భీకర పరపరా అవుతుందని అటు అధికారులు, ఇటు రైతులు భావిస్తున్నారు.

అయితే క్రిష్ణానదిలో ఇప్పటికే నీరు లేకపోవడంతో క్రిష్ణా, తూర్పు డెల్టా (ఏలూరు క్రిష్ణకాలువ) క్రింద 50వేల ఎకరాలలో దళ్వావరి పైరువేసే అవకాశాలు మృగ్యం అయినవి. అందువల్ల ఈప్రాంత రైతులుకూడ మరో ప్రత్యామ్నాయ పైర్లు వేయడానికి ఇప్పటినుండే సిద్ధం కావలసిందిగా వ్యవసాయ అధికారులు సలహా ఇస్తున్నారు. (వి)

కనిపిస్తున్నట్టు కంటె 12 అడుగుల నీడ తగ్గిపోయిన "తమ్మిలేరు" జలాశయం. ఈ జలాశయం క్రింద 25 వేల ఎకరాలు సాగుకావలసి వున్నది ఎండిపోయింది.

దాసరిలక్ష్మి మరణం కేసు సి.ఐ.డి.కి అప్పగించాలి

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 28 : పట్టణంలో సంచలనం కల్గిస్తున్న దాసరి లక్ష్మి మరణం కేసులో నిందితుల్ని అరెస్టు చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ ఈ కేసును సి.బి.సి.ఐ.డి.కి అప్పగించాలని కోరుతూ సంబంధించిన మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో వంద మంది పట్టణ పోలీస్ స్టేషన్ ముందు ప్రదర్శన జరిపారు.

"పోలీసుల అసమర్థత నశించాలని" పోలీసుల లంచ గొండితనం నశించాలని దాసరిలక్ష్మి కేసులోనిందితుల్ని వెంటనే అరెస్టు చేయాలని, లేదా కేసును సి.బి.సి.ఐ.డి.కి అప్పగించాలని కోరుతూ సి.ఎ.ఐ. మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణ వీధులలో ప్రదర్శన జరిగింది. ప్రదర్శకులు పోలీస్ స్టేషన్ ముందు ఒక గంట సేపు నినాదాలు చేసారు. ఈకార్యక్రమానికి కమ్యూనిస్టు పార్టీజిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ ఎం. త్రినాథ్, శ్రీ డి. సోమసుందర్, ప్రేమ్ యూనియన్ నాయకులు శ్రీ సుందర అప్పారావు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి శాస్త్రి నిర్మల, శ్రీమతి ఎం. సంధ్యారాణి నాయకత్వం వహించారు.

ఈ సందర్భంగా గూడెం వచ్చిన శాస్త్రి మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి గుజ్జల నరసాదేవి, జిల్లా నాయకులు శ్రీమతి ఎం. ఇందిర, శ్రీమతి లలితాదేవి ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం శ్రీమతి నరసాదేవి పాత్రికేయులతో మాట్లాడుతూ, పోలీసు స్టేషన్లలో నేరస్థులకు మర్యాద జరుగుతుందని, రక్షకభటులు నేరస్థులకే రక్షణ ఇవ్వటం శోచనీయం అన్నారు. ఈ నెల 15నే దాసరిలక్ష్మి శవం దన్నించినా, ఇంతవరకు దర్యాప్తు ముందుకు సాగకపోవడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పోలీసులకు ముడుపులు ముట్టాయని తాము నమ్ముతున్నామని, ధనం, పలుకుబడి వుంటే నేరస్థులు సులువుగా తప్పించుకోవచ్చునని ఆమె అన్నారు.

స్థానిక పోలీసులు ఈ కేసును 174 సెక్షన్ క్రింద నమోదు చేయటాన్ని విమర్శిస్తూ ఐ.పి.సి. 498(ఏ) మరియు 302 సెక్షన్ క్రింద ఈ కేసునమోదు చేయాలని, లేదా సి.బి.సి.ఐ.డి.కి అప్పగించాలని శ్రీమతి నరసాదేవి డిమాండ్ చేశారు. పి.పి.ఐ. ప్రదర్శకులు పోలీసు స్టేషన్‌కు రాగా, సి.ఐ. గాని, పదిన్నర పెట్టర్‌గాని లేకపోగా, ఎ.ఎస్.ఐ. శ్రీ కృష్ణమూర్తికి వినతి పత్రం యిచ్చి వెళ్లారు. (క)

పొలంగట్టు తగదా : తండ్రి, కొడుకు అరెస్ట్

పొందూరు, సెప్టెంబరు 28 : ఎచ్చెర్ల మండలంలో జుజ్జాలపురం గ్రామంలో శ్రీ మొకర పెదరాములు, అతని కుటుంబ సభ్యులు వలుగుర్ని తీవ్రంగా గాయపరచిన నేరానికి మన్నేన ఎర్రయ్య, అతని కొడుకు అనిరయ్యను పోలీసులు అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పారు.

ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో వున్నారు.

తన పొలంలోకి అక్రమంగా సాగునీటిని మళ్ళిస్తున్న మన్నేన ఎర్రయ్య తుమ్మర్యను మొకర పెదరాములు గద్దించి అడగడంతో, మన్నేన ఎర్రయ్య, అతని కుమారులు అనిరయ్య, రామారావు, రాజారావు రెచ్చిపోయి మొకర పెదరాములు, అతని కుటుంబ సభ్యులను తీవ్రంగా గాయపరిచారు.

పొందూరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. హెచ్. అప్పారావు కేసును దర్యాప్తు చేస్తున్నారు. (క)

దొంగల అరెస్ట్

కరిడి, సెప్టెంబరు 28 : జిల్లాలో జరిగిన వివిధ దొంగతనాలతో సంబంధం ఉన్న అయిదుగురిని అరెస్టు చేసి, వారి నుండి రు19వేలు విలువగల స్వాధీనం చేసుకొని రిమాండుకు పంపామని కరిడి సి.ఐ. శ్రీవెంకటరెడ్డి తెలిపారు. (సం)

ఈర్ష్య నృత్య నాటిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 28 : విశాఖ మాజీ మేయర్ శ్రీ ఎస్.ఎస్.ఎన్. రెడ్డి రచించిన "ఈర్ష్య" అనే నాటికని ప్రముఖ నృత్య దర్శకుడు శ్రీ డి. వై. సంపత్‌కుమార్ నృత్య నాటికగా రూపొందించి ఇటీవల ఇక్కడ ప్రదర్శించాడు. నిరంతరం శ్రీకృష్ణుని సాన్నిహిత్యాన్ని వాంఛించే రాధకి తనకన్నా ఎక్కువ సాన్నిహిత్యంతో కృష్ణుని వద్ద వుండే మురళపై "ఈర్ష్య" పెంచుకుంటుంది. సంపత్, వారి చిన్నారి కుమారుడు, బాలకాని తనని ప్రతిఫలా పేక్షలేని ప్రేమ అని నిస్వార్థంగా కృష్ణుని చెంతవుంటూ మానవాళికి సంగీత మృదం అందించడమే తన నిరంతర సేవ అని మురళి అంటుంది. రాధది వాంఛలతో కూడిన కృష్ణప్రేమ అని కూడా మురళి అంటుంది. నిస్వార్థ సేవ విడువని రాధ తెలుసుకుంటుంది. ఇదీ నృత్య నాటిక ఇతివృత్తం. రాజకీయాలలో కూడా నిస్వార్థసేవ, మానవ కల్యాణం అంతిమ లక్ష్యంగా వుండాలి అనే సందేశమే తన రచనకి మూలం అని శ్రీ రెడ్డి అన్నాడు.

పైత్రంలో శ్రీ ఎస్.ఎస్.ఎన్. రెడ్డి భార్య సతీమణి శ్రీమతి లక్ష్మీరెడ్డి, నృత్య దర్శకుడు శ్రీ సంపత్‌కుమార్, ఆయన సతీమణి, నర్తకి అయిన శ్రీమతి ఉమా సంపత్, వారి చిన్నారి కుమారుడు, బాలకాని తనని ప్రతిఫలా పేక్షలేని ప్రేమ నర్తకుడు అయిన మాస్టర్ గోపీ సంపత్ శ్రీ జి. అప్పారావు, నర్తకులు కుమారి రాధా కళావతి, కుమారి ఆషా, ఆదినారాయణ వున్నారు.

విజయవాడలో పాలనిల్వ కర్మాగారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 28 : పాలను ఎక్కువకాలం నిలువచేసే కర్మాగారం ఒకటి త్వరలోనే విజయవాడలో నెలకొల్పడం జరుగుతుందని, దీనికి రూ. 13కోట్లు వ్యయంఅవుతుందని, ఇందులో పాలు 6 నెలలవరకూ పాడవకుండా నిలువవుంటాయని, పశుసంవర్ధకశాఖ మంత్రి శ్రీ రెడ్డి సత్యనారాయణ తెలియచేశారు. పాలు అధికంగా లభ్యంఅయ్యే నెలలలో అధికంగా పాలసేకరణ చేసి, తక్కువగా పాలు లభ్యంఅయ్యే నెలలలో పాలకొరత లేకుండాచేయడానికి ఈ కర్మాగారం సహాయ పడుతుందని మంత్రి శ్రీ సత్యనారాయణ తెలియచేశారు. "విశాఖ కో-ఆపరేటివ్ డైరీ" పాలసేకరణ, పాలశీతల పరికరాల విభాగానికి మంత్రి శ్రీ ప్రారంభోత్సవం గావించారు. ఈ విభాగానికి రూ. 375 వేలు వ్యయం అయింది.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమములో రూ. 250 వేలు వ్యయంతో ఏర్పాటు చేసిన విశాఖ డైరీ ఎంప్లాయీస్ కేంటీన్‌కి పార్లమెంటు సభ్యుడు శ్రీ డి. అప్పల నరసింహం ప్రారంభోత్సవం చేశారు. "విశాఖడైరీ" చైర్మన్ శ్రీ వి. తులసీరావు ప్రసంగిస్తూ పాలఉత్పత్తిదారులకి లీటరుకి 30పైసలు సబ్సిడీ ప్రభుత్వం ఇప్పించాలని మంత్రిని కోరారు. వినియోగదారులకి ఆవిధంగా 30 పైసలు సబ్సిడీ ఇస్తున్నట్లు అడుగు తెలియచేశారు. విశాఖపట్నంలో మరొక డైరీ నెలకొల్పడానికి ప్రభుత్వం అనుమతించినట్లు తెలిపారు.

కాపన సత్యనారాయణ శ్రీ అల్లి బాబూరావు ప్రసంగిస్తూ, ఉత్తరాంధ్ర జిల్లాలలో 350 పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల అధ్యక్షులలో ఒక్క మహిళకూడా అధ్యక్షులు గాలేకపోవడం తనకి ఆశ్చర్యంగా ఉందని, అన్నాడు. విశాఖ డైరీ అధికారులు మహిళలుకూడా అధ్యక్షులు అవడానికి కృషిచేయాలనిఆమెసలహాఇచ్చారు.

రూ.175 వేల వ్యయంతో నిర్మించిన విశాఖ డైరీ భద్రతా విభాగానికి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ చొక్కాపు సూర్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు. విశాఖజిల్లా సహకార కేంద్ర బాంకు అధ్యక్షులు శ్రీ వి. పాలవెల్లి ప్రసంగిస్తూ, పాలసహకార సంఘాలకి తక్కువ వడ్డీకి తమ బాంకు అప్పులు యిస్తున్నట్లు తెలియ చేశారు. విశాఖ డైరీ జనరల్ మేనేజర్ శ్రీ లక్ష్మీపతిరాజు, మాజీమంత్రి శ్రీ పీవీ సన్యాసినాయుడు, తదితరులు కూడా ప్రసంగించారు.

విజయనగరం జిల్లా కలెక్టరువారి కార్యాలయము

లేఖా నెం. 2229/87/ఇ2, తేది : 14-9-87

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

భూసేకరణ ప్రకటన

1923 సంవత్సరపు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 లచే సవరించబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో సెక్షను 4 క్రింద జారీచేయబడిన ముసాయిదా ప్రకటన.

విజయనగరం జిల్లా, గుర్ల మండలము, కోటగంట్రేడు గ్రామములో ఉన్న క్రింద షెడ్యూల్ దాఖలా భూమి పేదవారికి ఇండ్ల స్థలములకై కేటాయించుటకు ప్రజోపయోగము నిమిత్తము అవసరమని ఉన్నదని విజయనగరం జిల్లా కలెక్టరుగారు భావించుచున్నందున 1923 సంవత్సరపు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 లచే సవరణ చేయబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో 4వ సెక్షను యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసుజారీచేయదమైనది. విజయనగరంజిల్లాకలెక్టరుగారు ఇందుమూలముగా గుర్ల మండల రెవిన్యూ అధికారివారిని, వారి సిబ్బందికి, వారి పనివారిని చట్టములోని సెక్షను 4(2) నిబంధనక్రింద సంక్రమించిన అధికారములను నిర్వర్తించుటకై అధికారమిచ్చుచున్నారు.

చట్టములోని 17వ సెక్షనులో 4వ ఉపసెక్షను క్రింద అది బాలా జరూడ విషయమైన దృష్ట్యా చట్టములోని సెక్షను 5ఏ నిబంధనలు దీనికి వర్తించవని విజయనగరం జిల్లా కలెక్టరుగారు నిర్దేశించుచున్నారు.

షెడ్యూలు

జిల్లా : విజయనగరం మండలము : గుర్ల గ్రామము : కోటగంట్రేడు.

వర్వే నెంబరు	విస్తీర్ణం హె.-ఎ.	ఎ.నెం.	భూమి వివరం	భూమి హక్కుదారు/ అనుభవదారు
181-1ఏ	0-16	0-40	మెట్ట	బొద్దాన లక్ష్మణ తండ్రి పన్నాని
181-3	0-12	0-30	"	ఉప్పిశెట్టి సూర్యనారాయణ తండ్రి స్వామి
181-4	0-13	0-32	"	ఉప్పిశెట్టి ఎర్రయ్య తండ్రి స్వామి
	0-41	1-02		పై భూమిలోగల 15 జాటి చెట్లు, 15 వేప చెట్లు, 1 జుంబుడు చెట్టు.

(సం.) జి. సుధీర్,
జిల్లా కలెక్టరు, విజయనగరం.

తెలుగునమూదారం:RoNo.2-47/VZM/C2/Advt.-1/87/dt.25.9-87

నెల్లూరు,ప్రకాశం వార్తావాహిని

పాదిలిలో చోరుల విహారం

పాదిలి, సెప్టెంబరు 28: ఈ నెల 24, 25 తేదీలలో రాత్రులు దొంగల ముఠాలు ప్రకాశంజిల్లా పాదిలి పట్టణంలో స్వైరవిహారంచేసి, పలుచోట్ల పోలీసులకు, దొంగతనాలకు పాల్పడి వెంటాడిన ప్రజలపై రాళ్ళవర్షం కురిపించి దౌర్జన్యం సృష్టించారు.

పట్టణంలోని అనేక వీధులలోని పలు కుటుంబాలవారు తమ ఇళ్ళల్లో దొంగముఠా విహారయత్నంచేసిన సంఘటనలు, దుండగులు విసిరిన రాళ్ళను చెప్పులు తగిలినట్లు తెలిపారు.

గత ఖాదీరోజులూగా చెదురుమదురుగా జరుగుతూ, ఇప్పుడు భారీస్థాయిలో వ్యక్తులలో కూడిన రెండు దొంగలు, ఒకటి పాత పాదిలి పట్టణంలోను, రెండవది ఉద్యోగస్తులు నివసిస్తున్న విశ్వనాథపురంలో పలు ఇండ్లల్లో దొంగతనాలకి విఫలయత్నం చేశారు.

ప్రజలు వారిని వెంటబడి తరమడంతో వారు ఎదురుతిరిగి రాళ్ళవర్షం కురిపించారు. వారి దంకన రాళ్ళతో నిండిన సంచులు ఉన్నాయి. వాళ్ళు రాళ్ళు దువ్వడంలో ప్రజల చేతిలో ఏమీ లేక పోవడం సమయానికి రాళ్ళు కూడా లభించకపోవడంతో రాళ్ళు చెప్పులు తిని వెనుకకు పరుగెత్తవలసి వచ్చింది.

గరంలోని దొంగతనాలకు ప్రస్తుతం ఇద్దరు దొంగతనాలకు ఎంతో వ్యత్యాసం వున్నదని, నిర్యుద్యోగస్థితి సరిగా లేకపోవడం రాళ్ళ సంచులతో సిద్ధంగా రావటం, చిన్న నిల్లవాడ్ని దూరాలో చేర్చుకొనడం, రెండవ వినిమా విడిచేందుకు ముందుగానే దొంగిలించే ప్రయత్నాలు, పలువురిని లక్ష్యం పెట్టినట్లు తెలిపారు. పాదిలిలో ప్రస్తుతంవున్న పోలీసు నిబ్బంది, జనాభాపెరుగుదలకు ఏ మాత్రం చాలలేదు. తరచూ, నిబ్బంది బ్యాంపులకు వెళ్లడంతో, పట్టణంలోని సమస్యలను తెలుసుకొనలేక పోతున్నారు. నిబ్బందిని పెంచి దొంగల ముఠా ఆగాడి పనిగట్టాలి. వున్న నిబ్బంది, రాజకీయ పక్షం, ఎన్నికల తగాదాలలోనే పరస్పర మమునలోంది. ఈ సమస్యం పరిష్కారానికి నిబ్బంది హెచ్చు కాలం ఉపయోగపడుటకు పరిపోషణంతో పట్టణ ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయడం, గరంలో కన్న ఈసంవత్సరం హెచ్చుగావున్నట్లు ప్రముఖులు పేర్కొన్నారు.

పోలీసులను దొంగల ముఠా విషయం అడగ్గా, మొత్తం పోలీస్ నిబ్బంది అంతా గత 10 రోజులుగా రాత్రులో గస్తీ వర్యలు ముమ్మరంగా నిర్వహించడంలో పాటు పట్టణ యువకులలోకూడిన బృందాలను కూడా గస్తీవర్యలలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

గరంలో దొంగతనాలకు అలవాటు పడిన నేరస్థుల విదానానికి ప్రస్తుతం జరుగుచున్న దొంగతనాలకు తేడా వున్న విషయం యదార్థమేనని, నూతన దొంగతనాల అచూకీకై పోలీసులు కృషిచేస్తున్నట్లు తెలిపారు. (క)

పట్లపూడిలో రెండు హత్యలు

వెంకటగిరి, సెప్టెంబరు 28: నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం పొట్లపూడి గ్రామానికి చెందిన శ్రీ వి. వెంకటేశ్వర్లు కొత్తపాళెం గ్రామ కాపురస్తులు శ్రీ కొల్లి యాదగిరి గత గురువారం పొట్లపూడి గ్రామంలో హత్యచేయబడినాడు.

కొత్తపాళెం గ్రామానికి చెందిన శ్రీ కొల్లి యాదగిరి పొట్లపూడి గ్రామంలో బంధువుల కర్మక్రతువులకు హాజరగుటకు శ్రీ వెంకటేశ్వర్లు యింటికి రావడం జరిగింది.

శ్రీ యాదగిరి మార్క్సిస్టుపార్టీకి చెందినవ్యక్తి అయినందువలనను శ్రీ వెంకటేశ్వర్లుకూడా సి.పి.ఎం. పార్టీకి చెందిన వ్యక్తికావున కర్మ క్రతువులు అయిన తర్వాతనవ దినద్వాదశకార్యనిష్టుపార్టీ జెండాని నాటాలని యాదగిరి వెంకటేశ్వర్లును కోరడం మరణించిన వ్యక్తి ఏపార్టీకిచెందినవాడు కావున సమాధి వద్ద కమ్యూనిస్టు జెండా నాటకూడదని శ్రీ వెంకటేశ్వర్లు చెప్పగా శ్రీ యాదగిరి కోపపడి ఆ కోపంతో శ్రీ వెంకటేశ్వర్లును దారుణంగా కొట్టగా అక్కడికక్కడే మరణించాడు. శ్రీ కొల్లి యాదగిరి వెంటనే పారిపోవు చుండగా గ్రామస్థులు అతనిని తరుమగా వెంటబడగా అతను ఆ గ్రామంలో ఒక పూపాయి బుంట్లో దాగుకొనటం, గ్రామస్థులు అతనిని వధించి పూపాయి బుంట్లోదూరి పట్టుకొని బయటకులాగి కొట్టగా అతనుకూడా చనిపోయాడు.

వర్తమానం అందగానే జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ పూర్ణచంద్రరావు పొట్లపూడి గ్రామాన్ని సందర్శించి దర్యాప్తు ప్రారంభించారు. (వి)

పేరాలలో పెద్ద చోరి

చీరాల, సెప్టెంబరు 28: పేరాల వేణుగోపాలస్వామి దేవాలయం వెనుక అక్షయతి సూర్యప్రకాశరావు గారింట్లో శనివారం రాత్రి దొంగలుపడి సుమారు లక్షరూపాయలమేర అస్తి దొంగిలించారు. ఈ చోరిలో 48 సవర్ల బంగారం, 88 తులాల వెండి, రు. 1500 కొత్తం తస్కరించబడ్డాయి. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. శివరామకృష్ణారావు పర్యవేక్షణలో ఎస్.ఐ. శ్రీ టి. జయప్రసాద్ దర్యాప్తు జరుపుతున్నారు. (వి)

కోడిగ్రుడ్ల ధరలు

విజయవాడ, సెప్టెంబరు 28 :

విజయవాడ	52-00
నెల్లూరు	52-00
మద్రాసు	57-00
హైదరాబాద్	51-00
కాకినాడ	52-00
విశాఖపట్నం	53-00

కందుకూరు డివిజన్‌లో ఉపాధి పథకాలు

కందుకూరు, సెప్టెంబరు 28: కందుకూరు డివిజనులో భూమిలేని నిరుపేదల ఉపాధి హామీ పథకం క్రింద 1986-87 సం॥రుగాను సాధారణ వర్షంక్రింద 54 లక్షల 50 వేల రూపాయల మంజూరైనట్లు పంచాయితీరాజ్ శాఖ అధికారులు వేదికప్రకటనలో తెలిపారు. ఈ పథకం క్రింద డివిజనులో పాలేరు నదిపై సంఘమేశ్వరం వద్ద చప్టా నిర్మాణానికి అయిదు లక్షల రూపాయలు, కందుకూరు పందలపాడు రోడ్‌పై చప్టా నిర్మాణానికి లక్షయాభై వేల రూపాయలు, పామూడునుండి ఇడుపూరు రోడ్డునకు పామూరు కందుకూరు రోడ్‌నకు, గార్లపేటనుండి బొమ్మిరెడ్డిపల్లి రోడ్‌నకు మెటలింగ్ చేయుటకు ఒక్కొక్కదానికి రెండు లక్షల చొప్పున కేటాయించుట జరిగినదని వారు వివరించారు.

ఇదిగాక లడ్డి మల్లిపురం నుండి వంగపాడు వరకు 6 కి.మీ రోడ్డునకు, వెలిగండ్ల నుండి పాలేరు నదిమీదుగా కంకణంపాడు వరకు గల రోడ్డునకు చౌటపాలెం నుండి తువ్వపాడు రోడ్డునకు పాదిలి-దర్శి రోడ్డు నుండి సూదనగుంట మీదుగా తుమ్మగుంట వరకుగల రోడ్డునకు మెటలింగ్ చేయుటకు ఒక్కొక్కదానికి మూడు లక్షల రూపాయలచొప్పున కేటాయించినట్లు కూడా అధికారులు వివరించారు.

ఇదే పథకం క్రింద అళ్ళూరు మండలంలో పూరిమెట్టనుండి చీమవరంమీదుగా ఈదర గ్రామానికి గల రోడ్డు పనులకు రెండులక్షల రూపాయలు, దర్శి నుండి పాయంరపూడి వయాచౌటపాలెం రోడ్డునకు 3లక్షలు, రమణపలవారిపాలెం నుండి తురకపాలెం రోడ్డునకు లక్షయాభై వేల రూపాయలు, చొట్లపల్లి నుండి మాదెళ్ళపల్లి రోడ్డు పనులకు లక్షరూపాయలు దర్శినుండి చౌటపాలెంరోడ్ మెటలింగ్‌కు 90 వేల రూపాయలు, పలుకూరు నుండి నందనవనం రోడ్డు మెటలింగ్‌నకు 3 లక్షల రూపాయలు, కె.జి.టి. రోడ్‌నుండి బద్దిపూడి వయాకొత్తపేట రోడ్‌నకు లక్షరూపాయలు, సీతారామపురం నుండి దారకానిరోడ్ మెటలింగ్ చేయుటకు రెండు లక్షల రూపాయలు కేటాయించినట్లు కూడా అధికారులు వెల్లడించారు.

ఇదిగాక కె. ఉప్పలపాడు నుండి దావగూడూరు రోడ్ అభివృద్ధి పనులకు లక్షాయాభై వేల రూపాయలు, ఉలవపాడు నుండి అలగాయపాలెం రోడ్ మెటలింగ్ అభివృద్ధి పనులకు లక్ష రూపాయలు, యం.సి.రోడ్ నుండి కందుకూరు వయా నందనవనం పలుకూరు రోడ్ మెటలింగ్ అభివృద్ధి పనులకు లక్షరూపాయలు ఇప్పగుంట నుండి మాంపాడు రోడ్ మెటలింగ్‌నకు రెండులక్షల 20 వేల రూపాయలు, పరకొండపాడు ఆర్బోర్ రోడ్ మెటలింగ్ అభివృద్ధి పనులకు లక్షరూపాయలు, నారపరెడ్డి పల్లినుండి తలకొండపాడు రోడ్ మెటలింగ్ అభివృద్ధి పనులకు 2 లక్షల 40 వేల రూపాయలు, మొగళ్ళూరు నుండి చేమలపాడు రోడ్ మెటలింగ్ చేయుటకు లక్ష60వేల రూపాయలు, గన్నవరం నుండి పి. యన్. వరం రోడ్ మెటలింగ్ అభివృద్ధి తదితరపనులకు లక్ష60వేలరూపాయలు, ఒంగోలు నంద్యాల రోడ్ నుండి చెన్నయిన గుంటెంరోడ్ మెటలింగ్‌నకు లక్ష రూపాయలు, కనిగిరి దొనకొండ రోడ్ నుండి సిద్దవరం రోడ్‌నకు మెటలింగ్ అభివృద్ధి పనులకు లక్ష 40 వేల రూపాయలు కేటాయించుట జరిగిందని పంచాయితీరాజ్‌శాఖాధికారులు వివరించారు.

పనానికిపైగా పనులు పూర్తికావచ్చినవి మిగిలినవి, వివిధ దశలలో యున్నాయని వారు తెలిపారు.

నరసాపురం మునిసిపల్ కౌన్సిల్‌లో వాదోపవాదాలు

నరసాపురం, సెప్టెంబరు 28 : నరసాపురం పురపాలక సంఘంలో ఆక్రమణలు, పట్టాలు మంజూరు విషయంలో నిన్న జరిగిన పురపాలక అత్యవసర సమావేశంలో సభ్యుల మధ్య వాదోపవాదాలు, బిల్లులు దాదరం తారస్థాయిలో జరిగింది.

నిరాశ్రయులుగా ఉన్న పేద ప్రజలకు ప్రభుత్వం ఆశ్రయం చూపకపోయినా దంటుదిబ్బలు సహితం ఆక్రమణలు చేసి గుడిశలు వేసుకుంటూరని సెమ్మూడ సర నింహారావు ఆవేశంగా అన్నారు. ఆక్రమించినట్లయిన పరిస్థితులు విషమించగలవని మాపూరి సత్యనారాయణ హెచ్చరించాడు.

చెడువు గట్లపలు చేసిన ఆక్రమణలు అత్యంతర ప్రదేశాలలో పట్టాలు మంజూరు కాబడినవని మాపూరి సత్యనారాయణ అడిగిన దానిపై కమీషనర్ సమాధానమిచ్చాడు. మునిసిపాలిటీ పరిధిలో అత్యంతరం కాని ప్రదేశాలు ఆక్రమించినవారికి పట్టాలు మంజూరుపై రెండవ విడత సర్వే జరపుతామని ప్రస్తుతం 27 ఆక్రమణలకుపట్టాలుమంజూరు అయాయని కమీషనరు శ్రీ డి. వెంకటేశ్వర్లు చెప్పాడు.

మునిసిపల్ పరిధిలో అత్యంతరము లేని ఆక్రమణలకు పట్టాలు యిచ్చుటకు కౌన్సిలు అనుమతి మంజూరు చేసింది.

సమావేశానికి చైర్మన్‌పర్సన్ శ్రీమతి జక్కం అమ్మణి అధ్యక్షత వహించారు.

ఉలవపాడులో పశువైద్య శిబిరం

కందుకూరు, సెప్టెంబరు 28: కందుకూరు డివిజన్ ఉలవపాడు గ్రామంలో ఈనెల 29వ తేదీన పశుసంవర్ధక శాఖవారి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎం. యానాది ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ శిబిరంలో గొర్రెమోతుపశువులను పరీక్షించి చికిత్స చేయుట, చూడి పరీక్షలు చేయుట, దీర్ఘకాల వ్యాధులకు పరీక్షలు చేయటంతోపాటు దూడలు, గొర్రెలు, మేకలకు ఏలికపాములు నివారణకు మందులు యిచ్చుట, పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండాఉండునట్లు టీకాలు వేయుట మొదలగు కార్యక్రమములు చేపట్టబడునని కావున చుట్టుప్రక్కల గ్రామాలలోని రైతులు ఈ సదవకాశమును వినియోగించుకొనవలెనని శ్రీ యానాది వెల్లడించాడు. ఒంగోలు నందు డిప్యూటీ డైరెక్టరు శ్రీ డా॥ కె. వి. రమణారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని యింతియేగాక అనుభవజ్ఞులయిన యితర పశు వైద్యనిపుణులు కూడా పాల్గొనెదరని ఆయన తెలిపారు.

ఇటీవల పొన్నలూరు మండలంలోని కొత్త శిగరబొట్లపాలెంలో నిర్వహించబడిన పశు వైద్యశిబిరంలో 363 పశువులకు చికిత్సలు చేయబడినవని, 397 దూడలు, గొర్రెలకు ఏలికపాముల నివారణకు మందులు యివ్వబడినవని, 20 పశువులకు చూడి పరీక్షలు చేయుట జరిగిందని అసిస్టెంట్ డైరెక్టరు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి. సి. ఎ. సి. డాయింట్ డైరెక్టరు శ్రీ వై. ఉమామహేశ్వరరావు, డిప్యూటి డైరెక్టరు శ్రీ కె. వి. రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. (నవవార్త)

గొట్టపు బావులకు విద్యుత్ కావాలి

గిద్దలూరు, సెప్టెంబరు 28 : ప్రభుత్వం క్రాంతిపథం క్రింద వేసిన వ్యవసాయ గొట్టపు బావులకు విద్యుద్దీకరణ విషయంలో అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పనులు పూర్తిచేయాలని స్థానిక శాసన సభ్యులు శ్రీ పిడతల రంగారెడ్డి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను కుశ్రద్ధగానాడు గిద్దలూరులో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన విద్యుత్ సబ్ స్టేషన్ కమిటిసమావేశంలో వారు విజ్ఞప్తి చేశారు. గత కొన్నిసంవత్సరాలుగా కరువులో దాహపడుచున్న ఈ ప్రాంతానికి క్రాంతిపథంద్వారా ఒక వరంలా సంక్రమించాయని అయితే డ్రిల్ చేసినబోర్లలో అధికశాతం గొట్టపు విద్యుదీకరణ విషయంలో తీవ్రమైన జాప్యం జరుగుచున్నందున అవి నిరుపయోగంగా ఉండి రైతాంగం నష్టపోతున్నారని శ్రీ రంగారెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు.

స్థానిక విద్యుత్‌శాఖ అధికారుల ఉద్యోగుల పని తీరువల్ల ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేశారు. ఈప్రాంతంలో గత నాలుగు సంవత్సరాలుగా విద్యుదీకరణ కోసం రైతాంగం ఎదురుచూస్తుండగా పనులు చురుకుగా సాగకపోవడంవల్ల అధికశాతం గ్రామాలలో పనులు ఎక్కడివేసిన గొంగళి అక్కడే ఉన్నదన్నట్లుగా ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్‌శాఖ అధికారులు చేపట్టే ప్రతిపనికి కొంత వ్యవధి నిర్ణయించి, నిర్ణయించిన కాలంలోపు పనులు పూర్తియ్యేటట్లు ఉన్నతాధికారులు తగినచర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలోను బావులకునాని, ఇన్‌పెల్ బోర్లకునాని, సర్వీస్ బోర్లకు విద్యుత్ సరఫరా అవసరమైన వానితో వెంటనే రిజిస్ట్రేషన్ చేయించాలని, ఈ పనిని వి. డి. ఓ. లకు అప్పగించాలని శ్రీ రంగారెడ్డి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులను కోరారు. గ్రామాల విద్యుద్దీకరణ చేపట్టినపుడే ఆయా గ్రామాల హరిజన వాడలకు కూడా విద్యుద్దీకరణ చేయాలని ఆయన కోరారు.

ఎండ్లగరువుకి విద్యుత్ సరఫరాకోసం దరఖాస్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్న రైతులమీద అంకించరంలేదని, అనేక గ్రామాల్లో విద్యుద్దీకరణ పనుల విషయంలో తీవ్రమైన జాప్యం జరుగుతోందని గిద్దలూరు మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ డి. రంగస్వామిరెడ్డి రాచర్ల మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ పి. భాస్కర్‌రెడ్డి ఆరోపించారు. గిద్దలూరు, రాచర్ల మండలాలలో కొత్తగా నిర్మించిన బలహీన వర్గాల కాలనీలకు వెంటనే విద్యుద్దీకరణ చేపట్టాలని వారు కోరారు.

విద్యుత్ కార్యాలయంనుండి విద్యుత్ స్థంభాలను వైరులే రీకుతెళ్ళి, గుంతలు త్రవ్వించి, పాతుకుంటున్నారని, అయినప్పటికి సంబంధిత అధికారులు త్వరగతిన పనులు చేయలేక పోతున్నారని రంగస్వామిరెడ్డి చెప్పారు.

గ్రామపంచాయితీలోని గ్రామాలకు, హరిజన కాలనీలకు, నీధిదీపాలుకూడాను సర్వింట్‌లు పంచాయితీ తీర్మానం ఇవ్వాల్సివుందని, అదేవిధంగా వీధిదీపాలకు అవసరమైన డిపాజిట్ చెల్లించినట్లతేనే విద్యుద్దీకరణ సాధ్యమవుతుందని, లంచం వలన సర్వింట్‌లు తీర్మానాలు త్రాసి ఇచ్చినట్లు చూడాలని మార్కాపురం డివిజనల్ ఇంజనీర్ శ్రీ పి. శ్రీనివాసులు మండలాధ్యక్షులను కోరారు. వ్యవసాయ గొట్టపుబావులకు విద్యుద్దీకరణకు ప్రాధాన్యతనిస్తామని ఆయన అన్నారు. స్థానిక విద్యుత్‌శాఖ అధికారుల పనితీరుపట్ల డివిజనల్ ఇంజనీర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శాసనసభ్యులు కోరినట్లుగా పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామన హామీఇచ్చారు. కంభం విద్యుత్ శాఖ అసిస్టెంటు డివిజనల్ ఇంజనీరు శ్రీ ఆర్. వి. రామారావు గిద్దలూరు, బేస్తవారిపేటల ఎ.యి.లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. (క)

గ్రామపంచాయతీ కార్యాలయము, గిద్దలూరు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 43/86, తేది: 26-9-87

ప్రకాశం జిల్లా, గిద్దలూరు గ్రామపంచాయితీకి ఈదిగువ చూపబడిన కరెంటు సామానులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు ఈ పంచాయితీ కార్య నిర్వహణాధికారిగారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని తేది 8-10-87 సాయంత్రము 3 గంటల వరకు స్వీకరించబడి, గం 3-30 ని. లకు టెండరుదార్ల సమక్షములో తెరవబడును. టెండరులో పాలుగొనదలచినవారు డిపాజిట్టు చెల్లించి టెండరులో పాలుగొనవలెను. డిపాజిట్టు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు కార్యాలయపు పనివేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	డిపాజిట్టు
1.	1987-88సం.నకు ఎలక్ట్రికల్ 4అడుగులట్యూబులైటు విక్రయము(ఫిటింగ్సు)హెచ్చిమ్యూటి కాపర్‌చోకు, కండెన్సరులతో సహా జతాడు పోలుకు దిగించి ఒక సంవత్సరము గ్యారంటీతో ఇచ్చుట (ఆతరైజాడు డీలర్లు మాత్రమే పాలుగొనవలెను, పబ్లిడీలర్లు పాలుగొనరాదు) స్టాండర్డు కంపెనీవారు మాత్రమే పాలుగొనవలెను.	రూ. 2000

షరా:- 1. టెండర్లు అంగీకరించుటకు లేక నిరాకరించుటకు గానీ, వాయిదా వేయుటకుగాని కార్యనిర్వహణాధికారికి హక్కుగలదు

2. షెడ్యూలులోని వస్తువులను పూర్తిగానగాని, పాక్షికముగానగాని తీసుకొనుటకు పంచాయితీకి అధికారముగలదు.

3. టెండరు షెడ్యూలు ఖరీదు రూ. 25 గిద్దలూరు పంచాయితీ నిధులకు చెలానాకట్టవలెను. మరియు డిపాజిట్టు గిద్దలూరు గ్రామపంచాయితీ కార్యనిర్వహణాధికారిపేరుమీద S.B.I.లో DD తీసుకొని టెండరు దాఖలు చేయవలెను.

(సం) పి. కృష్ణయ్య,
కార్యనిర్వాహణాధికారి.

OIL & NATURAL GAS COMMISSION
SOUTHERN REGIONAL BUSINESS CENTRE
కృష్ణా గోదావరి ప్రాజెక్టు, రాజమండ్రి
టెండరు నోటీసు

No. CE/16/Advt/ 87-88, Dt. 22-9-1987

ఈ దిగువ తెలిపిన పనులకు రిజిష్టర్డు/అనుభవము గల కంట్రాక్టర్లనుండి పి.డబ్ల్యు.డి. "B"వ ఫారములో సీల్డు బిడ్డు రేటు టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ నెం.	పని పేరు	అంచనా విలువ	టెండరు షెడ్యూలు అమ్మివేయు గడువు సా.4గం.	టెండర్లు స్వీకరించు గడువు సా 3 గం.	టెండర్లు తెరవబడు తేది, సమయం సా. 3-30 గం.
1.	పశ్చిమ గోదావరిజిల్లా, చింతలపూడి గ్రామం సమీపంలో ఆర్. డి. 6.9 (రాజోలు-6) డ్రిల్ సైటు వద్ద మెయిన్ ఫౌండేషన్ కొరకు ఆర్.సి.సి.రోర్ పైల్స్‌నిర్మాణం తదితర అనుబంధ సివిలు పనులు	30-9-87 నుండి 19-10-87 వరకు	21-10-87	21-10-87	

దరావతు రు. 13750/-
సెక్యూరిటి డిపాజిటు రు.41870/-
టెండరు ఫీజు రు. 100/-
కాలపరిమితి : రెండున్నర మాసములు.

టెండరు డాక్యుమెంట్లు, కాంట్రాక్టు నిబంధనలను పై తెలిపిన టెండరు ఫీజును ప్రతి పనికి, ఫైనాన్స్ అండ్ అకౌంట్సు ఆఫీసర్, ఓ. ఎన్. జి. సి., రాజమండ్రి వారి పేర్న క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు/ఒక జాతీయ బ్యాంకుపై క్రాస్‌చేసిన డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించి డిప్యూటి సూపరింటెండింగ్ ఇంజనీర్ (సివిల్), ఓ.ఎన్.జి.సి. రాజమండ్రి-533 103 వారి ఆఫీసు నుండి పొందవలెను.

ఏ కారణముచూపకుండా ఏ టెండరునైనాసరే లేదా అన్నిటెండర్లను నిరాకరించే హక్కు ఓ. ఎన్. జి. సి. చే రిజర్వు చేసుకొనబడినది. అసక్తిగల కంట్రాక్టర్లు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్, ఒక జాతీయ బ్యాంకునుండి పాస్‌బుక్ సర్టిఫికేట్, అనుభవం సర్టిఫికేట్‌ను టెండరు పేపర్లకొరకు దరఖాస్తుతో జతపర్చాలి.

ASP/ONGC/44/87

కృష్ణ, గోదావరి ప్రాజెక్టు, రాజమండ్రి
వసతి కావాలి

నర్సాపురం మునిసిపల్ పరిహద్దుల లోపల ఈదిగువ తెలిపినవిధంగా అన్ని ప్రాథమిక వసతులువున్న 18 నివాసగృహాలు ఓ ఎన్ జి సి, కె.జి. ప్రాజెక్టుకు కావలసియున్నవి.

సుమారు ప్లింత్ ఏరియా తదరపు అడుగులలో	కావలసిన గృహముల సంఖ్య
900	1
600	2
385	15

అసక్తిగల గృహ యజమానులు బిల్డింగ్‌ప్లాను, ఆధారపు పంబంధించిన పరులు సెందవసరలో తమ అర్జీలను అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ (ఎస్టేట్) ఓ ఎన్ జి సి, కె.జి ప్రాజెక్టు, ప్రకాశంనగర్, రాజమండ్రి-533 103 వారికి 5 అక్టోబరు 1987 న. లోగా అందునట్లు పంపారి.

ASP/ONGC/44/87

పాదిలిలో చోరుల విహారం

పాదిలి, సెప్టెంబరు 28: ఈ నెల 24, 25 తేదీలలో రాత్రులు దొంగల ముఠాలు ప్రకాశంజిల్లా పాదిలి పట్టణంలో స్వైరవిహారంచేసి, పలుచోట్ల పోలీసులకు, దొంగతనాలకు పాల్పడి వెంటాడిన ప్రజలపై రాళ్ళవర్షం కురిపించి దౌర్జన్యం సృష్టించారు.

పట్టణంలోని అనేక వీధులలోని పలు కుటుంబాలవారు తమ ఇళ్ళల్లో దొంగముఠా విహారయత్నంచేసిన సంఘటనలు, దుండగులు విసిరిన రాళ్ళను చెప్పులు తగిలినట్లు తెలిపారు.

గత ఖాదీరోజులూగా చెదురుమదురుగా జరుగుతూ, ఇప్పుడు భారీస్థాయిలో వ్యక్తులలో కూడిన రెండు దొంగలు, ఒకటి పాత పాదిలి పట్టణంలోను, రెండవది ఉద్యోగస్తులు నివసిస్తున్న విశ్వనాథపురంలో పలు ఇండ్లల్లో దొంగతనాలకి విఫలయత్నం చేశారు.

ప్రజలు వారిని వెంటబడి తరమడంతో వారు ఎదురుతిరిగి రాళ్ళవర్షం కురిపించారు. వారి దంకన రాళ్ళతో నిండిన సంచులు ఉన్నాయి. వాళ్ళు రాళ్ళు దువ్వడంలో ప్రజల చేతిలో ఏమీ లేక పోవడం సమయానికి రాళ్ళు కూడా లభించకపోవడంతో రాళ్ళు చెప్పులు తిని వెనుకకు పరుగెత్తవలసి వచ్చింది.

గరంలోని దొంగతనాలకు ప్రస్తుతం ఇద్దరు దొంగతనాలకు ఎంతో వ్యత్యాసం వున్నదని, నిర్యుద్యోగస్థితి సరిగా లేకపోవడం రాళ్ళ సంచులతో సిద్ధంగా రావటం, చిన్న నిల్లవాడ్ని దూరాలో చేర్చుకొనడం, రెండవ వినిమా విడిచేందుకు ముందుగానే దొంగిలించే ప్రయత్నాలు, పలువురిని లక్ష్యం పెట్టినట్లు తెలిపారు. పాదిలిలో ప్రస్తుతంవున్న పోలీసు నిబ్బంది, జనాభాపెరుగుదలకు ఏ మాత్రం చాలలేదు. తరచూ, నిబ్బంది బ్యాంపులకు వెళ్లడంతో, పట్టణంలోని సమస్యలను తెలుసుకొనలేక పోతున్నారు. నిబ్బందిని పెంచి దొంగల ముఠా ఆగాడి పనిగట్టాలి. వున్న నిబ్బంది, రాజకీయ పక్షం, ఎన్నికల తగాదాలలోనే పరస్పర మమునలోంది. ఈ సమస్యం పరిష్కారానికి నిబ్బంది హెచ్చు కాలం ఉపయోగపడుటకు పరిపోషణంతో పట్టణ ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయడం, గరంలో కన్న ఈసంవత్సరం హెచ్చుగావున్నట్లు ప్రముఖులు పేర్కొన్నారు.

పోలీసులను దొంగల ముఠా విషయం అడగ్గా, మొత్తం పోలీస్ నిబ్బంది అంతా గత 10 రోజులుగా రాత్రులో గస్తీ వర్యలు ముమ్మరంగా నిర్వహించడంలో పాటు పట్టణ యువకులలోకూడిన బృందాలను కూడా గస్తీవర్యలలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

గరంలో దొంగతనాలకు అలవాటు పడిన నేరస్థుల విదానానికి ప్రస్తుతం జరుగుచున్న దొంగతనాలకు తేడా వున్న విషయం యదార్థమేనని, నూతన దొంగతనాల అచూకీకై పోలీసులు కృషిచేస్తున్నట్లు తెలిపారు. (క)

విశాఖపట్నంలో ఇటీవల ప్రముఖ వైలిన్ విద్వాంసుడు పద్మశ్రీ లాల్‌గుడి జయరామన్ వైలిన్ కచేరి జరిగింది. శ్రీ లాల్‌గుడి కృష్ణన్ వైలిన్ పైన, శ్రీ వెల్లూర్ రామభద్రన్ మృదంగంపైన సహకరించారు. "శ్రీ రామ్ గ్రూప్ కంపెనీలు" వారు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ముగ్గురు ఇంజనీర్ల సస్పెన్షన్

చెక్కురి, సెప్టెంబరు 28 : శ్రీకాకుళం జిల్లాలో మంత్రి శ్రీ జానారెడ్డి ఇటీవల పర్యటన జరిపిన సందర్భంగా చెక్కురి, శ్రీకాకుళం. పాలకొండ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీయుతులు వెంకట్రావు, గోవర్ధనరావు, శ్రీధర్‌లను సస్పెండు చేశారు. వీరు రోడ్లు భవనాల శాఖకు చెందిన వారు. శ్రీకాకుళం జిల్లా హైవే ఇన్‌చార్జీగా ఉన్న సెక్షను అధికారులను కూడా సస్పెండు చేశారు.

బిడ్‌మెస్(డమ్మీ)ల అక్రమరవాణా జరుగకోణం ఆరోపణలపై ఈ సస్పెన్షనులు జరిగాయి. నరసన్నపేట పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు దీనిని కనుగొన్నాడు. విశాఖపట్నంకు చెందిన ఒకరు వీటి అక్రమ రవాణా చేశారట, సంబంధితులకు అక్కడికక్కడే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీచేశారు. శ్రీకాకుళం రోడ్లు భవనాల ఎక్జిక్యూటివ్ యింజనీరు హైదరాబాద్ చీఫ్ ఇంజనీరును రొంగిపోయారు. (క)

కొత్త రైల్వే వేళలు విశాఖలో అసంతృప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 28 : అక్టోబర్ మొదటి తేదీనుంచి రైళ్ల రాకపోకలలో మార్పులూ, చేర్పులూ చేస్తూ ప్రకటన జారీ అయింది. తెలుగువారి కోరికల్ని పట్టించుకోకపోవడం కూడా రైల్వే అధికారుల అవవాయితీ అయిపోయింది. అక్టోబర్ మొదటి తేదీనుంచీ ఏవో కొత్త సదుపాయాలు వస్తాయని ఆశించిన పరాం రైల్వే ప్రయాణీకులకి ఇది ఎంతో నిరుత్సాహం కలిగించింది.

కాకినాడ నుంచి రోజూ బయలుదేరే "తిరుమల "ఎక్స్‌ప్రెస్" విశాఖపట్నం నుంచి నడపవలసినదిగా చాలాకాలంనుంచీ ప్రయాణీకులు కోరుతున్నారు. రోజు రోజుకి తిరుమల-తిరుపతి వెళ్ళే ప్రయాణికుల సంఖ్య పెరుగుతూ వుండడం వలన, ఉత్తరాంధ్ర జిల్లాల యాత్రీకుల సదుపాయార్థం "తిరుమల ఎక్స్‌ప్రెస్" విశాఖపట్నం నుంచి ప్రారంభించి, ఒక లోగిని కాకినాడ నుంచి సామర్లకోట వరకూ తెప్పి, దాన్ని విశాఖ నుంచి వచ్చే "తిరుమల ఎక్స్‌ప్రెస్"కి అనుబంధపరచవలసిందిగా పలువురు సంచో ప్రయాణీకులు కోరుతున్నారు. ఈ ప్రతిపాదన రైల్వే అధికారుల పరిశీలనలో వుందని, త్వరలో నిర్ణయం తీసుకోబడుతుందని ఇటీవల స్థానిక రైల్వే అధికారులు చె

మద్రాసు మార్కెట్ :

నూనెధర తగ్గవచ్చు

మద్రాసు, సెప్టెంబరు 28 : వేరుశనగనూనె ధర సోమవారం పన్నుసహా క్వింటాల్‌కు రు. 2300గా ఉంది. బుధవారం ధర రు. 2325-2350 లకు చేరింది. గురువారం రు. 2350లు వద్ద నిలకడగా ఉంది. శుక్రవారం ధరలు రు. 2300లకు తగ్గాయి. ధరల సంగతి యిలా ఉన్నా చేనపాలాలు మందకొడిగా ఉన్నాయి. తగినంతగా పామోలిన్ లభ్యమవుతున్నది.

1977 పన్నులు, కొకత్తైలాల ఉత్పత్తిని ప్రభుత్వం నవరించినట్లు తెలుస్తున్నది. దీనివల్ల టోకు వ్యాపారుల వద్ద నిలువ ఉంచుకోవడానికి అనుమతించే మొత్తం తగ్గుతుంది. ఈ నవరణ వెంటనే అమలులోకి వస్తుంది.

అందువల్ల "ఎగుమతగల నగరాలలోని టోకువ్యాపారులు తమవద్ద వనస్పతి మహా కొకత్తైలాలు 500 క్వింటాళ్ళను మించి నిలువఉంచుకొనరాదు. అందువల్ల టోకు వ్యాపారులు తమవద్దగల అదనపు వరకును విక్రయించడానికి యివ్వగిస్తారు.

పరిణామంగా నూనెధరలు తగ్గవచ్చు. శనివారం మధ్యాహ్నంకు వేరుశనగ నూనెధర క్వింటాల్‌కు పన్ను సహా రు 2300గా ఉంది.

వేరుశనక్కాయ సోమవారం మార్కెట్‌కు 100 టన్నులు వచ్చింది.

వన్నిలోర్ అందోళన పరిణామంగా రోడ్డు రవాణాకు అటంకం ఏర్పడడంవల్ల శనక్కాయ పప్పులు బాగా దెబ్బతింటే. దీని పరిణామంగా సరకు రాక పెరగలేదు.

శుక్రవారం 120టన్నుల వరకు వచ్చింది.

వారం ప్రారంభం రోజున ధర రు. 820గా ఉంది. బుధవారం ధర రు. 830కి పెరిగింది. గురువారం రు. 850కి చేరింది. శనివారం అదేస్థాయిలో ఉంది.

సోమవారం ఆముదం ధర క్వింటాల్‌కు రు. 1680గా ఉంది. పన్నులదనం. గురువారం రు. 1700లకు పెరిగింది. శుక్రవారం హెచ్చు తగ్గులులేవు. శనివారం ధరలు 1700గా ఉంది.

కొబ్బరినూనె ధర సోమవారం రు. 595గా ఉంది. శుక్రవారం వరకు అదేస్థాయిలో ఉంది. శనివారం ధర రు. 595గా ఉంది.

నువ్వులనూనెసోమవారంక్వింటాల్‌కు రు. 2000/2100 గా ఉంది. పన్నులు అదనం సంగళవారం రు. 2000/2050 గా ఉంది. శుక్రవారం వరకు మార్పులేదు. శనివారం ధర రు. 2000/2050గా ఉంది.

మద్రాసు మార్కెట్

మద్రాసు, సెప్టెంబరు 28 : గత వారం మార్కెట్ ధరలు యీ విధంగా ఉన్నాయి :—

బియ్యం, నెల్లూరు (క్వింటాల్)	రూ. 410-420
ఆంధ్రమసూరి(కొత్తవి)	రూ.450-455
స్వర్ణ (కొత్తవి)	365-370
తెల్లమసూరి(కొత్తవి)	రూ.485
ఐ. ఆర్. 20	రు. 375
నూకలు	రూ. 270-295
చిల్లర(కె. జి.)	రూ. 5-00_5-75
ఉప్పుడు బియ్యం (క్వింటాల్)	
స్వర్ణ	రూ. 350-355
హంస	రూ. 360-370
ఐ.ఆర్. 20	రూ. 360-363
నూకలు	రూ. 270-290
చిల్లర కె. జి.	రూ. 4-00-5-50
ముతక ధాన్యాలు:	
జొన్న క్వింటాల్	రూ. 190
జొన్న క్విం	రూ. 195-200
రాగి క్విం	రూ. 280
శనగలు	రూ. 460-490
శనగపప్పు	రూ. 565-575
చిల్లరధర కిలో	రూ. 6.00-6.50
బఠాని	రూ. 470-520
కందులు క్విం.	రూ. 800-810
కందిపప్పు	రూ. 950-1150
చిల్లరధర కె.జి.	రూ. 11.00-13.00
మినుము	రూ. 480-500
మినపప్పు	రూ. 660-680
చిల్లరధర కిలో	రూ. 7.25-7-50
పెసలు	రూ. 600-610
పెసరపప్పు క్విం	రూ. 660-730
చిల్లర కేజి.	రూ. 6.80-7.60
మిరప (రాంనాడ్)	క్విం 800-1000
కొత్తవి	రూ. 1300-1400
పారి (కొత్తవి)	రూ. 1400-1550
గుంటూరు (కొత్తవి)	1400-1500
చిల్లరధర(కె.జి.)	రూ.15.00-16.00
ధనియాలు :	
గుంటకల్లు	రూ. 1800
డింక్స్	రూ. 1600-1700
రాజస్థాన్ గ్రీన్	1750-1800
రాజస్థాన్ దాదామి	రూ. 1600
చిల్లరధర కె.జి.	రు. 18-00-22-00
వెల్లుల్లి క్విం (పెద్దవి)	రు. 20-00
మధ్యరకం	రూ. 1800-2000
చిల్లరధర కిలో	రూ. 20.00-24.00
చింతపండు క్విం.	
1985మొదటిరకం	రూ. 600-650
రెండవ రకం	500-525
1987 స్పెషల్	950-1000
మొదటి రకం	900-950
రెండవ రకం	రూ. 875-900
చిల్లరధర కె. జి.	రూ. 8.00-12.00
బెల్లం క్విం.	
(ప్రత్యేక శ్రేష్టం)	రూ. 600-650
మొదటి రకం	రూ. 480-500
రెండవ రకం	రూ. 430-450
నాసిరకం	రు. 375-400
చిల్లరధర కె.జి.	రూ. 5.50-6-00
గోధుమ రంగు పంచదార క్విం.	
మొదటి రకం	రూ. 440-450
రెండవ రకం	రూ. 420-430
నాసిరకం	రు. 375-400
కుంపట్లు క్విం	
కొత్తవి(మొదటిరకం)	రూ.900-950
చిల్లరధర కిలో	రూ. 12.00
పసుపు	
వేలం	రూ. 1425-1450
ఈరోడ్	రూ. 1350
చిల్లరధర కె.జి.	రూ. 16,00-18.00

సంతవురిటి గ్రామం సమస్యలు

పొందూరు, సెప్టెంబరు 28 : జి. సిగడాం మండలంలో సంతవురిటిగ్రామంలోని దిగువవీధి, రామమందిరంవీధి ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాల దిగువభాగంలో తుప్పుపట్టి కూలిపోవడానికి సిద్ధంగా వున్నాయి.

ఈ విషయమై గ్రామ పంచాయతీవాడు విద్యుత్ శాఖాధికారులకు తీర్మానపు ప్రతులను పంపినా ప్రయోజనం లేకపోయిందని మండల యువజన కాంగ్రెస్(ఐ) సంయుక్త కార్యదర్శి శ్రీ వెంపల గోపాలరావు తెలిపారు.

ఈ గ్రామంలోని మినీ రక్షిత మంచినీటి పథకం గత మూడేళ్ళనుంచి మూలపడింది. చౌకధరకం మోటారును ఏర్పాటు చేసినందున ఈ దుస్థితి ఎదురైందని ఆయన ఆరోపించాడు.

ఇకనైనా అధికారులు చర్యలు చేపట్టాలని శ్రీ గోపాలరావు కోరాడు.

గ్రామంలోని ప్రజా టెలిఫోను కూడా గత నెలరోజులుగా పనిచేయడం లేదని ఆయన తెలిపాడు. (క)

పొందూరులో రక్తపోటు చికిత్సా శిబిరం

పొందూరు, సెప్టెంబరు 28 : స్థానిక లియో, లయన్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటైన రక్తపోటు వైద్యచికిత్స శిబిరాన్ని లయన్స్ అధ్యక్షులు శ్రీ మేదరమెట్ల రామచంద్రరావు ప్రారంభించారు.

ఈ శిబిరంలో 84మంది వైద్య పరీక్షలను నిర్వహించాడు. ఉచితంగా మందులను అందజేశారు.

స్థానిక ప్రభుత్వ దవాఖానా వైద్యులు డా॥ బి.యల్.యన్. ప్రసాద్, డా॥ సి. హెచ్. పేర్రాజు చికిత్సలను జరిపారు.

లియో అధ్యక్షులు శ్రీ గుంటుకు వెంకటరావు శిబిరానికి సారథ్యం వహించారు. లయన్స్ ప్రతినిధులు శ్రీయుతులు బి.జె. నాయుడు, పి. నరసింహదాసు, ఎ. నాగేశ్వరరావు, లియో ప్రతినిధులు శ్రీయుతులు జి. జవహర్ గుప్తా, జి. శాంతారామ్, పి. నానాజీ, యమ్. వెంకటరావు ప్రభృతులు సహకరించారు. (క)



మోహినీ అవతారం

29న శ్రీవారికి మోహినీ అవతారం

తిరుమల, సెప్టెంబరు 28 : శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారోజు (29న) ఉదయం 9 నుండి 11 వరకూ మోహినీ అవతారం. సాయంకాలం 6 నుండి 6-30 వరకూ ఊంజల్‌సేవ. రాత్రి 9 నుండి ఒంటిగంట వరకూ గరుడ వాహనం. ఉదయం 6 నుండి సాయంకాలం 4 వరకూ, సాయంకాలం 6 నుండి రాత్రి 1 వరకూ సర్వదర్శనం. తెల్లవారుజామున 3 గంటలకు సుప్రభాతంతో కార్యక్రమాలు ప్రారంభమయి రాత్రి 1-30కి ఏకాంత సేవతో ముగుస్తాయి.

రాష్ట్రస్థాయి క్రీడలకై వినతి

సూర్యాపేట, సెప్టెంబరు 28 : : సూర్యాపేటలో రాష్ట్రస్థాయి క్రీడలు జరపాలని సూర్యాపేట నియోజకవర్గ శాసన సభ్యుడు శ్రీ దైదా సుందరయ్యను సుమారు రెండువందల మంది యువకులు కోరారు. సూర్యాపేట జాతీయ రహదారిపై ఉండి అన్ని వసతులు, రవాణా సౌకర్యం కలిగి. క్రీడాకారులు వచ్చి వెళ్ళేందుకు అన్నివిధాల అనుకూలంగా ఉందని. సూర్యాపేటలోరాష్ట్రస్థాయి క్రీడల పోటీలు నిర్వహించాలని యువకులు కోరారు.

పీడు వెళ్ళిన తర్వాత శాసన సభ్యుడు శ్రీ సుందరయ్య పత్రికలవారితో మాట్లాడుతూ, తాను సూర్యాపేట రాష్ట్రస్థాయి క్రీడల పోటీలు నిర్వహణకు కృషిచేస్తానన్నట్లు ఇందుకు అన్ని పార్టీల వారితో ఒక కమిటీవేసి వారి సలహా ప్రకారం క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. (కం)

కళాకారుల రాష్ట్రసదస్సు

ఆదోని, సెప్టెంబరు 27: కళాకారుల రాష్ట్ర అక్టోబరు నెల 3వ వారంలో సింహావలంలో జరుగుతుందని సమాచార పౌరసంబంధశాఖ ఉపమంత్రి శ్రీ దాడి వీరభద్రరావు తెలియచేశారు. వారి పనస్యలు, అభిప్రాయాలు,అవసరాంకు అనుగుణంగా వివిధ సంక్షేమ కార్యక్రమాలను రూపొందించడంజరుగుతుందన్నారు. సదస్సు సింహావలంలో నిర్వహిస్తే కళాకారులకు రానుపోను ఖర్చులు భరించడం సాధ్యంకాదని, సదస్సు హైదరాబాదు లేదా విజయవాడలో జరగాలని, అందరికి అనుకూలమే గాక, రాష్ట్ర కళాకారుల సంక్షేమ కేంద్రమును, ఇతర కళాకారులను సంప్రదించి కళాకారుల శ్రేయస్సుకు పాటుబడాలని మంత్రికి అభిలాంధ్ర కళాకారుల సాంస్కృతిక సంక్షేమకేంద్రం అధ్యక్షులు శ్రీ జి. నిహెచ్. వెంకటరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. (కం)

మెదక్ జిల్లా రైతులకు మంత్రి హామీ

సిద్దిపేట, సెప్టెంబరు 28: ప్రస్తుత సంవత్సరంలో రికార్డు అయినంత అతి తక్కువ వర్షపాతం ఈ శరాద్ధ ఆరంభం నుండి ఇప్పటివరకు ఏసంవత్సరంలోనూ నమోదు కాలేదని, తీవ్రమైన అనావృష్టి కారణంగా రాష్ట్రంలోని పక్షానిమిది జిల్లాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించామని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు అన్నాడు.

సిద్దిపేట శాసనసభ్యుడు శ్రీ కె.చంద్రశేఖరరావు ప్రసంగిస్తూ జిల్లా పరిధిలోగల నీటి వనరులు హైదరాబాద్, నిజాంబాదు, కరీంనగర్ మొదలైన నరరూపు జిల్లాలకే ఉపయోగపడే విధంగా, నిజాం కాలంనాటి నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం తీసిన అన్యాయం జరుగుతోందని అనేదన వ్యక్తం చేశారు. డివిజన్‌లో కేవలం బావులపైననే వ్యవసాయం ఆధారపడి ఉన్నందున ఇరవై అడుగుల ఎంట్రిగర్ పంపునెట్లు ఉన్నాయని ఆయన వివరించారు, కేవలం భూగర్భ జలాధారంపైనే ఆధారపడిఉన్న ఇక్కడి వ్యవసాయం అనావృష్టి ఇలాగే కొనసాగితే మరి, చింత మొదలైన వృక్షాలు కూడా ఎండిపోయే దుస్థితి వాటిల్లగలదని ఆయన భయాందోళనను వ్యక్తం చేశాడు. పండలాది పశువులను రక్షణలకు తరలిస్తున్నారని, మెదక్‌జిల్లాలో సిద్దిపేట డివిజన్ కరువు ప్రాంతంగా ప్రకటించి రక్షణ సహాయక చర్యలు చేపట్టి, దిక్కుతోచని పైతాంగాన్ని ఆదుకోవాలని శ్రీ చంద్రశేఖరరావు మంత్రిని అభ్యర్థించాడు. వరుసగా గత నాలుగు సంవత్సరాలుగా వర్షాలు కురువకపోడం, జూన్, జులై వర్షాలు పడగానే పైతన్నలు ధైర్యం తాలొట్టిన పైరం తాకట్టు పెట్టి విత్తనాలు వేసి ప్రారంభించిన సేద్యం వర్షాలు పడకపోడం నిష్ఫలమైందని, పైతాంగం దిక్కులేదని స్థితిలో కొట్టుమిట్టాడు దున్నారని దమ్మాట శాసనసభ్యుడు శ్రీ డి. రామచంద్రారెడ్డి వివరించాడు. సిద్దిపేట పార్లమెంటు సభ్యుడు. డాక్టర్ కె. విజయరామారావు ప్రసంగిస్తూ కేంద్రం నుండి రావలసిన నిధుల కోసం కాయకష్టంతో కృషి చేయగలరని హామీ ఇచ్చాడు.

మెదక్ జిల్లా ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు, చిన్నకోడూరు మండలాధ్యక్షులు శ్రీ కూర జయపాల్‌రెడ్డి తొలుత స్వాగతం చెప్పి మండలంలో తీవ్రమైన దుర్భిక్షస్థితి వాటిల్లిందని వివరించాడు. దీని మూలంగా ప్రజానీకానికి మంచినీటి కటకట ఏర్పడే ప్రమాదముందని ఆయన అన్నాడు. రక్షణ సహాయక చర్యలు చేపట్టి ఆదుకోవాలని మంత్రిని అభ్యర్థించాడు.

తరువాత సిద్దిపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వివిధ జిల్లాస్థాయి అధికారులు, అనధికారులతో కరువుపై సమీక్షసమావేశంలో మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు ప్రసంగిస్తూ జిల్లా కలెక్టరు శ్రీ షఫీకుడ్ జామన్ చేస్తున్న సేవలను కొనియాడాడు. యువకుడు ఉత్సాహవంతుడైన కలెక్టర్ నేతృత్వంలో జిల్లా సర్వతో ముఖంగా అభివృద్ధిచెందగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశాడు. వివిధ అభివృద్ధి పథకాలను సకాలంలో అమలుచేసి ప్రజల ఆదరాభిమానాలను చూరగొనేలా వ్యవహరించాలని అధికారులకు మంత్రి హితవు చెప్పాడు. (కం)

ఎండిన పొలాలకు నీళ్ళకై ట్రాఫిక్ బంద్

కోదాడ, సెప్టెంబర్ 28 : అఖిల పక్షానికి చెందిన వివిధ రాజకీయ పార్టీలు 22వ తేదీన పోలీసు స్టేషన్ ముందు బైఠాయించి ఎండుతున్న పొలాలకు నీళ్ళు అందివ్వాలని గుమూడు రెండు గంటలు ట్రాఫిక్ బంద్ జరిపారు.

కాలువ క్రింద నాట్లు వేసిన రైతుల పొలాలకు నీరు అందడం లేదు. కాలువ చివర గ్రామాలలో రైతులు వేసుకున్న ఆరుతడి పైర్లు మిర్చి, ప్రత్తి పైర్లు ఎండి పోతున్నవని రైతులు తరవున కోదాడ మండలాధ్యక్షుడు శ్రీ చింతా చంద్రారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.

ప్రస్తుతం కాలువలో యిచ్చే నీరు పూర్తి స్థాయిల్లో యివ్వడంలేదు. లెవల్ తక్కువగా యివ్వడం మూలంగా తూడులకు నీరు ఎక్కడం లేదు. అసు కట్టలు వేస్తే నీరు క్రిందికి పోయే పరిస్థితిలేదు. పరిణామంగా కింది రైతులకు నీరు అందక నిరాశ నిస్పృహంతో గురికావలసి వస్తోందని చిలుకూరు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ దొడ్డా నారాయణరావు పేర్కొన్నాడు.

ప్రస్తుతం కొంత మెరుగైన మార్పును రైతులు కోరుకున్నారని, మార్పు రానట్లయితే తీవ్రమైన ఆందోళనకు పూనుకోవలసివస్తుందని, అందువల్ల రక్షణమే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశం జరిపి పరిస్థితిని సమీక్షించాలని మేళ్ళచెర్వు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ ఎంగళ వెంకటేశ్వరరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. (క)

పాపులర్ షూమార్టు

25వ వార్షికోత్సవ సందర్భంగా మమ్ము ఆదరిస్తున్న కొనుగోలుదార్లకు 25 టెలివిజన్ల బహుమతులు. జతకొని ఉచిత కూపను తీసుకొనండి.లాటరీలో టీ.వీ పొందండి.

కీడారంగం:

రతన్ ట్రాఫీ మళ్లీ రైల్వేలకే

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 : 41వ సీనియర్ జాతీయ మహిళల హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆదివారంనాడు ఎయిర్ ఇండియాను 3-0లో చిత్తు చేసి దుర్దమ్యమైన భారత రైల్వేజట్టు వరుసగా 8వ సారిగా లేడీరతన్ టాటాట్రాఫీని గెల్చుకుంది.

సగం సమయానికి విజేతలు 1-0లో ఉన్నారు.

అంతకు ముందు సెమీఫైనల్స్‌లో పంజాబుజట్టు బొంబాయి జట్టును 7 2లో ఓడించి హార్డ్‌వేర్ కప్‌ను గెల్చుకుంది.

ఇక మాచ్ అంతటా రైల్వేజట్టు ఆధిక్యతలో ఉంది.

ఎయిర్ఇండియాజట్టు రైల్వేలకు చెందినవదయామణిరాయ్, పుష్పశ్రీవాస్తవ, మరీదా, కులదీప్‌కౌర్‌లతో కూడిన డిఫెన్సును చేదించలేకపోయింది. రైల్వేలు పదేపదే ఎయిరిండియాను దెబ్బతీశాయి.

మాచ్ మొదట నిముషంలోనే పెనాల్టీ కార్నర్ లభించింది గాని, పుష్ప శ్రీవాస్తవ గురితప్పింది.

5వ నిముషంలో రెట్టివింగర్ అల్మాగురియా, పార్వతీ మధుయాదవ్ ఎయిరిండియా డిఫెన్సును గిజగిజలాడించారు గాని గోల్‌కీపర్ క్రిస్టల్‌హూప్ అడుకున్నాడు. 16వ నిముషంలో పుష్ప శ్రీవాస్తవ రెండవ పెనాల్టీకార్నర్ దెబ్బ గురితప్పడంతో ఎయిరిండియా గోల్ డ్రాగోల్‌ను రక్షించుకుంది.

5-8 నిముషాల మధ్య రైల్వేలకు మరి 3 పెనాల్టీ కార్నర్ అవకాశాలు వచ్చాయి. అల్మాగురియా జంటని వశం చేసుకుంది. గోల్‌కీపర్ క్రిస్టల్‌లూప్ ఎదుర్కొన జాలింది గాని విఫలమైంది (1-0)

రైల్వేలు ఎయిరిండియా డిఫెన్సుకు ఉపిరాడనివ్వలేదు. సరోమిపూర్తి రాడ్జిం దర్‌కార్ స్టిక్‌సంలోకివచ్చి దుడినుండి సావిత్రి పూర్తికి అందంగా జంతి నందించిందిగాని సావిత్రి జంటని అవకలకి అందివ్వడంలో విఫలమయింది.

విరాంతిని ముందు రైల్వేలకు మరి రెండు పెనాల్టీకార్నర్ అవకాశాలు వచ్చాయి. అయితే పుష్ప గట్టిగా కొట్టలేకపోయింది. రెండవసారి దయామణిరాయ్ కొట్టినదెబ్బను గోల్‌కీపర్ అడుపు చేసింది.

ఎయిరిండియాకు చెందిన జమునా బెలియప్ప. సైడ్‌లైన్ "మెర్లో" పియానో ఆల్ బుకారిస్ ఎలాగోలాగైతే రైల్వే డిఫెన్సును అధిగమించాడు. దీనితోవారికి మొదటి పెనాల్టీ కార్నర్ అవకాశం వచ్చింది గాని కాప్టెన్ సుమంజిత్ ఐజ్వా దెబ్బగురికి దాలాదూరంగాపోయింది.

రైల్వేలు ఎదురు దెబ్బతీస్తూ ఎయిరిండియా మీద విరుచుకుపడ్డారు. హాపీహూప్, మధుయాదవ్, అల్మాగురియా, సావిత్రిపూర్తి, సలూమిపూర్తి ఎదిరి పక్షం మీద విజృంభించారు.

పదేపదే దాడిచేయడంతో మరిబదు పెనాల్టీ కార్నర్‌లు లభించాయిగాని అవి అన్ని గురి తప్పడమో, దాటి బంతి పోవడమో జరిగి నిరర్థకమైనాయి.

29వ నిముషంలో మధుయాదవ్ అల్మాగురియాకు బంతి అందించింది. అమె లెఫ్ట్ ప్లాంక్‌కు పడగొట్టి, డిఫెండర్లను తప్పించుకొని, చెప్పి కొట్టబోతుండగా, ఒక డిఫెండరు అడ్డుపడింది. అంపైర్ మంగర్ పెనాల్టీస్ట్రోక్‌ను అనుగ్రహించాడు. అల్మాగురియా గురి తప్పకుండా దెబ్బతీసింది (2-0)

ఎయిరిండియా ఎదురుదాడికి ప్రయత్నించి, 4 రెండు పెనాల్టీ కార్నర్‌లు సంపాదించిందిగాని సొమ్ము చేసుకోలేకపోయింది.

అతరి విజిల్‌కు ముందు మధుయాదవ్ సావిత్రి పూర్తికి క్రాస్ అందించింది. అమె దానిని రంజన శ్రీవాస్తవకు అందించింది. రంజన గోలు కొట్టింది (3-0)

ఎయిరిండియా నిషేధం కూడ రన్నర్స్ అప్‌గా నిలిచింది.

టి. సి. సి. బి. పై సాల్వే ఆగ్రహం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: రిలయన్స్ కప్ భారత-పాక్ సంయుక్త మేనేజ్‌మెంటు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పి. సాల్వే ఆదివారంనాడు క్రోధంతో టెస్టు కంట్రీ క్రికెట్‌బోర్డు (టి సి సి బి) ఛాంపియన్ షిప్‌ను భగ్నం చేస్తోందని తీవ్రంగా విమర్శించాడు.

నవంబరు 7-10 తేదీలలో సెంట్రల్ డబుల్‌వికెట్ టోర్నమెంటును ఏర్పాటు చేయడంద్వారా టి. సి.సి. బి. రిలయన్స్ కప్ ఫైనల్ తేదీలో దెబ్బతీస్తున్నట్లయింది అన్నారాయన.

ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కొనాలో నాకు తెల్సు నేను అంతర్జాతీయ క్రికెట్ కాన్ఫెరెన్సు ప్రసంగంలో కమిటీ అధ్యక్షుడ్ని కూడా అయిన శ్రీ సాల్వే హెచ్చరిక చేశాడు.

ప్రసంగ క్రికెట్ టోర్నమెంటు ఇంగ్లాండునుండి ఆసియాకు తరలించిన వర్గాలను ఆడుతున విమర్శిస్తూ "క్రికెట్ కేవలం బ్రిటన్ సొత్తా?" అని ప్రశ్నించాడు.

రిలయన్స్‌కప్‌ఛాంపియన్‌షిప్‌లో ఉన్న క్రీడాకారులతో సంప్రదించేందుకుగాను సెంట్రల్ అధికారులకు వసతి కల్గించవలసిందని కోరుతూ టి.సి.సి.బి. కార్యవర్గం తమకు పంపిన టెలెక్స్‌గురించి శ్రీ సాల్వే ప్రస్తావిస్తూ-ఒక సిగరెట్ కంపెనీ సాయపడేందుకు మేము ప్రతిష్టాకరమైన ఛాంపియన్‌షిప్‌ను దెబ్బతీసుతుంటామని టి.సి.సి.బి అధికార్లు భావిస్తున్నారా?అని ప్రశ్నించాడు. విద్రోహం ఏదైనా జరిగితే అందుకు సంబంధించిన వాడు మూల్యం చెల్లించుకోవల్సివస్తుంది. అని శ్రీ సాల్వే హెచ్చరిక చేశాడు.

హైదరాబాద్ కర్నాటక పాయింట్ల పంపిణీ

హైదరాబాద్, సెప్టెంబరు 28 : సి. రామచంద్రరావు ట్రాఫీ బి గ్రూప్ పోటీలో ఆదివారం ఆరవరోజున 80 నిముషాల ఉద్రిక్త ఆందోళన తర్వాత హైదరాబాద్, కర్నాటక జట్ల ఆట ఇన్నింగ్స్ లేకుండా ముగిసింది, రెండు జట్లు 4 పాయింట్లు పంచుకున్నాయి.

ఇప్పుడు హైదరాబాద్-గోవాపై మూడో విజయం సాధించవలసి ఉంది. కర్నాటక కూడా గోవాలో ఆడవలసి ఉందిగాని, కర్నాటకకు అనుకూలత ఎక్కువగుంది. హైదరాబాద్-గోవా పై ముగినినతర్వాతనే కర్నాటక గోవాలో ఆడవలసి ఉంటుంది.

దక్షిణ మండలానికి 5పాయింట్లు

విజయనగరం, సెప్టెంబరు 28 : బి.సి.రామచంద్రరావు (25ఏళ్ళలోపు)ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సెకండ్‌లీగ్ మాచ్‌లో సెంట్రల్ జట్టుపై దక్షిణమండలం జట్టు మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత వల్ల దక్షిణమండలజట్టు 5పాయింట్లు పంపాదించింది.

సోమవారంనాడు ఉత్తరమండలంపై ఆడవలసి ఉన్న దక్షిణమండలం జట్టు (12.73 కాంటెంట్‌లో) ట్రాఫీని గెల్చుకుంటేందుకు సిద్ధంగా ఉంది. సెంట్రల్ మండలం జట్టు 8పాయింట్లలో (10.9 కాంటెంట్)తనవంతు పాత్రను ముగింపు చేసుకుంది.

పశ్చిమ గోదావరి గెలుపు

విజయవాడ,సెప్టెంబరు28: సెంట్రల్ జోన్ (17 ఏళ్ళలోపు) క్రికెట్‌మాచ్‌లో ఆదివారంనాడు పశ్చిమ గోదావరిజట్టు 53 పరుగులతో ఓడించింది.

కొత్తఛాంపియన్‌లు

హైదరాబాద్, సెప్టెంబరు 28 : ఆదివారం ఇక్కడ ముగిసిన 10వ సబ్ జూనియర్ (15 ఏళ్ళలోపు) జాతీయ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఉత్తర ప్రదేశ్ బాలురు, తమిళనాడు బాలికలు కొత్త ఛాంపియన్లుగా గెలుపొందారు.

తమిళనాడు బాలికలు ఆదివారంనాడు సైటిల్ హోల్డర్ అయిన కేరళ బాలికలను 14-16, 15-11,12-15 15-11, 15-8లో ఓడించారు.

ఉత్తరప్రదేశ్ బాలురు శనివారం ఆంధ్రను ఓడించి, మణిపూర్‌ను9-15, 15-7, 15-6, 15-11 లో చిత్తు చేశారు. ఉత్తరప్రదేశ్‌కు జాతీయ సైటిల్ రావడం ఇది మొదటిసారి.

ఫ్రిషర్‌పై సవ్రతిలోవా గెలుపు

కాన్క్లిమెంటే, సెప్టెంబరు 28 : 75000 డాలర్ల అవుడి బారెంట్ టెన్నిస్ టోర్నమెంటులో సింగిల్స్ మాచ్‌లో ఆదివారం జెక్ మార్టినావ్రతిలోవా సెకండ్ సీడెడ్ పాట్రిక్ఫ్రిషర్‌పై 6-4, 5-7, 6-4లో గెల్చింది.

ఆదివారం రెండు గంటలు జరిగిన ఆటలో గెల్చిన నవ్రతిలోవాకు 20000 డాలర్లు ఒక కొత్తకారు లభించాయి. అమెరికా ఓపెన్‌లో 1982 నుండి ఇంతవరకు ఫ్రిషర్ చేతిలోనాను ఓడిపోలేదని నవ్రతిలోవా అన్నది. ఫ్రిషర్‌కు 12500 డాలర్లు లభించాయి.

భారత రాజకీయాలు పట్టని వామపక్షాలు: జర్తలాని

బొరంగాబాద్, సెప్టెంబరు 28 : వామపక్షాలకు భారతీయ రాజకీయాలు పట్టవని, అందువల్లనే అవి, ప్రతిపక్షాలతో కలవడంలేదని, ప్రధానమంత్రి, ఆయన నాయకత్వంలోని కాంగ్రెసు ప్రభుత్వం బోఫోర్స్, ఫెయిర్ ఫాక్స్ వంటి అంతర్జాతీయ చిక్కుకున్నప్పటికీ, వామపక్షాలు నోరు మెదపడంలేదని ప్రముఖ న్యాయవేత్త రామ్‌జర్మలాని విమర్శించాడు.

బోఫోర్స్, ఫెయిర్ ఫాక్స్ అంతర్జాతీయ అధారంగా శ్రీ రాజీవ్‌ప్రభుత్వాన్ని తొలగించాలని, ప్రజలను ప్రతిపక్షాలు విశ్వాసంలోకి తీసుకుని, ఈ సమస్యల తీవ్రతను వారికి వివరించాలని ఆయన కోరారు.

డబ్బు చెల్లించమని చెప్పిన కంపెనీల పేర్లను బోఫోర్స్ అధికారులు చెల్లించాలని జర్మలాని గట్టిగా కోరారు.

ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఇటీవలసూరత్‌ఖుండ్‌లో జరిగిన ప్రతిపక్షాల సమావేశం అవినీతికరప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రారంభించనున్న తిరుగుబాటుకు నాంది కాగలదని ఆయన చెప్పాడు.

లక్ష్యం చేరడానికి ఇంకా ఎంతో కృషి జరుగవలసి వుందని ఆయన అన్నాడు.

వెంకటాద్రిరావు జన్మదినోత్సవం

అల్లగడ్డ, సెప్టెంబరు 28 : ప్రముఖ సాంఘిక సేవకులు, పాత్రికేయులు డా. కె. ఆర్. వెంకటాద్రిరావు 62వ జన్మదినోత్సవం శ్రీ శారద శిల్పనగరులోని శ్రీ వాణీ రామకృష్ణ శిల్పరామం దిరంలో మాజీ శాసనసభ్యులు శ్రీ గామాగో (ఎం. వి. సుబ్బారెడ్డి) గారి అధ్యక్షతనజరిగింది. శ్రీఎం. జనార్దనరెడ్డి స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా రాయలసీమ రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ యన్. సంజీవరెడ్డి విచ్చేశారు. సమావేశంలో శ్రీ యింట కృష్ణయ్య, శ్రీ ఎం.జనార్దనరెడ్డి, డా.డి.వి.డి. వసంతరాయలు, శిల్పి శ్రీ డి. రామకృష్ణమాచార్యులు. డా. కె. ఆర్. వెంకటాద్రిరావు సేవలను గూర్చి ప్రస్తుతించారు. డా॥కె. ఆర్. వెంకటాద్రిరావు వారి సతీమణి శ్రీమతి సరస్వతమ్మ దంపతులను, శిల్పి డి. రామకృష్ణాచార్యులు నూతన పట్టు వస్త్రములను సమర్పించి పూలమాలలను వేసి సన్మానించారు. డా. కె. ఆర్. వెంకటాద్రిరావు ప్రతి సంవత్సరం శిల్పులు ఎంతో అభిమానంతో జన్మదినోత్సవాన్ని జరుపుతూ, వారు చూపుతున్న అభిమానం ఎంతో ప్రశంసనీయమని శిల్పాచార్యులు నెల్ల అభివర్ణించారు.

శిల్పి శ్రీ డి. రామకృష్ణమాచారి వందన సమర్పణచేశారు.

This is not just another reference book



THE PATRIKA YEAR BOOK is of course full of Facts and Figures!

It gives plenty of them

Important and up-to-date information about the countries of the world.

* Populations
* Natural Resources
* Industrial Production
* Per Capita Income
* Life Expectancy
* Brief Histories
* Flags of the Nations

There are simple and clear maps.

All this information makes it a useful reference book.

But the PATRIKA YEAR BOOK OF FACTS AND FIGURES 1987 AND STUDENTS' GUIDE gives much more!

Candidates preparing for examinations – IAS Preliminary, Bank Services, Service Commissions etc., will find in it concise but informative essays on a variety of topics

Social Sciences
* Economics
* History
* Geography
* Political Science

Also on
* Computers
* Pollution
* Nobel Prizes
* Labour & Industrial Law
* Rural Development
* Sports and Games

Physical Sciences
* Chemistry
* Physics

Natural Sciences
* Botany
* Forestry
* Zoology

A